నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com
కర్నూలు | నంద్యాల
సోమవారం | 06 మే 2024 పేజీలు 16

## 1994..2004..2024..!


కోట్ల సూర్య ప్రకాష్‌రెడ్డి,కోట్ల సుజాతమ్మ దంపతులు

- డోన్‌లో సెంటిమెంటు పై చర్చ
- కోట్ల గెలుపు పై విశ్వాసం

**కర్నూలు, సూర్య ప్రతినిధి :** డోన్ శాసనసభా నియోజకవర్గంలో ప్రస్తుతం కోట్ల కుటుంబానికి సంబంధించిన చర్చ సాగుతోంది. ఆ కుటుంబం నుంచి మూడవ వ్యక్తి తాజా ఎన్నికల్లో మరో మారు డోన్ నుంచి పోటీ చేస్తున్నారు. దీంతో ప్రస్తుతం ఇది నియోజకవర్గ ప్రజల్లో ప్రధాన చర్చగా సాగుతోంది. ఈ స్థానం నుంచి మొదటి సారి 1994లో మాజీ ముఖ్యమంత్రి దివంగత కోట్ల విజయ భాస్కర రెడ్డి పోటీ చేశారు.ఆ ఎన్నికల్లో ఆయన తన సమీప, సిపిఐ నేత ప్రత్యర్థి సురవరం సుధాకర రెడ్డిపై 38వేల ఓట్ల ఆధిక్యతతో విజయం సాధించారు.

మిగతా 2లో

### శిథిలావస్థకు చేరిన
## సబ్-రిజిస్ట్రార్ కార్యాలయం



డోన్ సబ్ రిజిస్ట్రార్ కార్యాలయం

శిథిలావస్థకు చేరుకున్న డోన్ సబ్ రిజిస్ట్రార్ కార్యాలయం పైకప్పు

- ప్రమాదకరంగా మారిన రిజిస్ట్రేషన్ కార్యాలయం పై కప్పు
- పెంకులు ఊడి ప్రజల నెత్తిన పడుతున్న వైనం
- రక్షణ చర్యలు తీసుకోవడంలో సబ్-రిజిస్ట్రార్ నిర్లక్ష్యం
- ప్రమాదాలు జరిగితే బాధ్యులు ఎవరు..?

**వెల్దుర్తి, మేజర్‌న్యూస్‌:** డోన్ సబ్ రిజిస్ట్రర్ కార్యాలయం పైకప్పు పూర్తిగా శిథిలావస్థలకు చేరుకుంది.పైకప్పు పెంకుటు ఊడి రిజిస్ట్రేషన్ కోసం వచ్చిన ప్రజలపై పడుతున్నా ఎలాంటి రక్షణ చర్యలు చేపట్టడంలో సబ్ రిజిస్ట్రర్ పూర్తిగా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నట్లు ప్రజ లు తెలిపారు. ప్రతి రోజు వందల మంది వివి ధ రకాల పనుల కోసం డోన్ సబ్‌రిజిస్ట్రేషన్ కార్యాలయానికి వస్తూ పోతుంటారు. వారిపై కార్యాలయం పైకప్పు పెంకులు ఎప్పుడు పడుతాయో, ఎక్కడ తల మీద పడి ఆసు పత్రికి పోవాల్సి వస్తుందో అని బిక్కుబికుమం టూ రిజిస్ట్రేషన్ కోసం వచ్చిన మహిళలు, వయో వృద్ధులు ఆరోపిస్తున్నారు.ప్రతిరోజు లక్షలలో ఆదాయం వస్తున్న రిజిస్ట్రర్ మాత్రం కార్యాలయానికి వివిధ పనుల పై వచ్చిన వారికి కనీస సౌకర్యాలు కల్పించడంలో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నట్లు ప్రజలు పేర్కొంటున్నారు. కళ్ళెదుటే కనపడుతున్నా ఎవ్వరు పట్టించుకోకుండా ఉన్నారని, ఆదాయం మీద ఉన్న దృష్టి ప్రజలకు మెరుగైన సౌకర్యాలు కల్పించడంలో లేదని, ఇకనైనా జిల్లా రిజిస్ట్రర్ అధికారులు తక్షణమే డోన్ రిజిస్ట్రర్ కార్యాలయంను సందర్శించి చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

### ఏపీలో డబుల్ ఇంజన్
# ప్రభుత్వం రాబోతుంది


ఎన్డీఏ కూటమి అభ్యర్థులతో రాజ్‌నాథ్ సింగ్

- ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని అభివృద్ధి చేసే బాధ్యత ఎన్డీఏ కూటమి ప్రభుత్వానిదే
- భారత రక్షణశాఖ మంత్రి రాజ్‌నాథ్ సింగ్
- ఎన్డీఏ అభ్యర్థులను గెలిపించాలని పిలుపు
- రాష్ట్ర నిధులతో పాటు కేంద్ర నిధులతో ఆదోనిని మరింత అభివృద్ధి చేస్తా..
- ఆదోని ఎమ్మెల్యే బిజెపి అభ్యర్థి డాక్టర్ పార్థసారథి

**ఆదోని టౌన్, మేజర్ న్యూస్:** ఎన్డీఏ కూటమి లక్ష్యం భారతదేశం అభివృద్ధి చెందడం. అలాగే ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం కూడా అభివృద్ధి చెందాలి. ఆ దిశగా ఏపీలో డబుల్ ఇంజన్ ప్రభుత్వం రాబోతోందని కేంద్ర రక్షణశాఖ మంత్రి రాజ్‌నాథ్‌సింగ్ వ్యాఖ్యానించారు. ఆదివారం ఎన్నికల ప్రచారంలో భాగంగా ఎన్డీఏ కూటమి ఆదోని ఎమ్మెల్యే బిజెపి అభ్యర్థి డాక్టర్ పార్థసారథి, కర్నూలు ఎంపీ టిడిపి అభ్యర్థి నాగరాజుల తరపున రాజ్‌నాథ్ సింగ్ ఆదోనిలోపర్యటించారు. పట్టణంలోని స్థానిక భీమాస్ సర్కిల్ లో ఎన్డీఏ కూటమి నేతలు బహిరంగ సభను ఏర్పాటు చేశారు. ఈ సభలో రాజ్యసభ సభ్యుడు టిజి వెంకటేష్, ఎంపీ అభ్యర్థి నాగరాజు, ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ పార్థసారథి, టిడిపి రాష్ట్ర ఉపాధ్యక్షుడు మాజీ ఎమ్మెల్యే మీనాక్షినాయుడు, ఆదోని జనసేన పార్టీ ఇంచార్జ్ మల్లప్పలతో కలిసి రాజ్‌నాథ్ సింగ్‌పాల్గొన్నారు. ఈ సందర్భంగా రాజ్‌నాథ్ సింగ్‌మాట్లాడుతూ.. దేశవ్యాప్తంగా పార్లమెంట్, అసెంబ్లీలకు ఒకేసారి కలిపి ఎన్నికలు జరపాలన్నదే భారతీయ జనతా పార్టీ ఉద్దేశమన్నారు. దీనివల్ల ప్రభుత్వ ఖర్చులు, డబ్బు ఆదా అవుతుందని పేర్కొన్నారు. ఒకప్పుడు భారతదేశం బలహీనంగా ఉండేదన్నారు. ఇప్పుడు శత్రువులు కూడా భారత్ వైపు చూడాలంటే భయపడే పరిస్థితులు వచ్చాయని తెలిపారు.

మిగతా 2లో


ప్రజలకు కేంద్ర రక్షణశాఖ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ అభివాదం

### వైసీపీ పాలనలో
## ప్రజలపై ఖర్చుల భారం


2 లో
సమావేశంలో మాట్లాడుతున్న టీడీపీ ఎమ్మెల్యే అభ్యర్థి టీజీ.భరత్

- కర్నూలు టిడిపి అభ్యర్థి టి.జి భరత్
- అశోక్‌నగర్ వార్డులలో ఆత్మీయ సమావేశం
- సమావేశంలో పాల్గొన్న టి.జి భరత్, శాసన మండలి మాజీ చైర్మెన్ ఎం.ఏ షరీఫ్

### ఎన్నికలను
## బహిష్కరిస్తున్నాం

- ఆక్రమణకు గురైన పార్కు స్థలంలో పార్కులను నిర్మించాలి
- మా సమస్యలను తీర్చని పాలకులు మాకొద్దు


4 లో
ఎన్నికలను బహిష్కరిస్తున్నట్లు ఏర్పాటు చేసిన ఫ్లెక్సీతో ఆందోళన చేస్తున్న కాలనీ వాసులు

### నేటి నుండి పోస్టల్ బ్యాలెట్,హోం ఓటింగ్
## ప్రక్రియ ప్రారంభం


టెలీ కాన్ఫరెన్స్‌లో మాట్లాడుతున్న కలెక్టర్ జి.సృజన

**కర్నూలు, మేజర్‌న్యూస్‌ప్రతినిధి:** జిల్లాలోని అన్ని అసెంబ్లీ నియోజకవర్గాల రిటర్నింగ్ అధికారుల పరిధిలో సోమవారం నుంచి గురువారం వరకు పోస్టల్ బ్యాలెట్, హోం ఓటింగ్ ప్రక్రియ జరుగుతుందని, ఎటువంటి పొరపాట్లకు

మిగతా 2లో

సూర్య

సోమవారం | 06 మే 2024

# 1994.. 2004.. 2024..!

(మొదటి పేజి తరువాయి)

ఆ తరువాత 10 ఏళ్లకు 2004లో ఆయన కోడలు కోట్ల సుజాతమ్మ తొలి సారి పోటీ చేశారు. ఆమె ఈ ఎన్నికల్లో టిడిపికి చెందిన తన సమీప ప్రత్యర్థి కెయి ప్రభాకర్‌పై ఆమె 2609 ఓట్ల మెజారిటీతో తొలిసారి శాసనసభలో అడుగుపెట్టారు. ఆమె తన అయిదేళ్ల పదవీ కాలంలో నియోజకవర్గ ప్రజలతో మమేకమై ప్రత్యేక గుర్తింపు పొందారు. దివంగత కోట్ల విజయ భాస్కర రెడ్డి అనంతరం 10 సంవత్సరాలకు ఆయన కోడలు కోట్ల సుజాతమ్మ డోన్ బరిలో దిగగా ఆ తరువాత 20 ఏళ్ల తరువాత ఆమె భర్త కోట్ల జయ సూర్య ప్రకాశ్ రెడ్డి పోటీ చేస్తున్నారు. వరుసగా 94, 04, 24 ఎన్నికల్లో పోటీ చేస్తుండటంతో 4 సెంటిమెంటు చర్చ సాగుతోంది. సెంటిమెంటు ప్రకారం కోట్ల సూర్య కూడా విజయం సాధించడం ఖాయమని ప్రజల్లో విశ్వాసం కనిపిస్తోంది. కోట్ల విజయ భాస్కర రెడ్డి వేసిన బీజం కారణంగా 2004లో సుజాతమ్మ ఎన్నిక సులభతరమైందని ప్రజలంటున్నారు. ఆమె పదవీ కాలం అయిదేళ్లలో గ్రామ గ్రామాన ప్రజల్లో మమేకం కావడంతో ఇపుడు ఆ పరిచయాలు ఆమె భర్త విజయం కోసం ఉపయోగపడుతు న్నాయని డోన్ నియోజకవర్గ ప్రజలు భావిస్తున్నారు. ఆమె ప్రజల్లో కలిసిపోయి మాట్లాడుతున్న తీరు గ్రామీణులను ఆకట్టుకుంటోంది. మరో వైపు ఇచ్చిన మాటకు కట్టుబడి కోట్ల కుటుంబం హామీలను నెరవేరుస్తారన్న



మనువడు కోట్ల రఘుబాబుతో దివంగత విజయ భాస్కర్ రెడ్డి దంపతులు

విశ్వాసం కూడా ఈ ఎన్నికల్లో ప్రజల నుంచి సానుకూల స్పందన వచ్చేలా చేస్తోందని అంచనా వేస్తున్నారు. వ్యతిరేక పక్షం వారిని ఎక్కడా మాట తూలకుండా జాగ్రత్తగా మాట్లాడుతుండ డంతో ఆయన సభ్యత కూడా చర్చనీయాంశంగా మారింది. ప్రత్యర్థి రాజకీయం, అవినీతిపై మాత్రమే ఆయన విమర్శలు చేస్తుండటం ప్రజలను ఆకట్టుకుంటోంది. ఇదే సమయంలో ప్రత్యర్థి బుగ్గన రాజేంద్రనాథ్ వ్యక్తిగత విమర్శలు చేయడం ఆయన అసహనానికి కారణంగా ప్రజలు భావిస్తున్నారు. నాలుగు సెంటిమెంటు కోట్ల కుటుంబానికి కలిసి వస్తుందని ప్రజలు ధీమాతో ఉన్నారు.

# నేటి నుంచి పోస్టల్ బ్యాలెట్, హోం ఓటింగ్ ప్రక్రియ ప్రారంభం

(మొదటి పేజి తరువాయి)

తావివ్వకుండా పకడ్బందీగా సంబంధిత ప్రక్రియలను నిర్వహించాలని జిలా ఎన్నికల అధికారి/ జిల్లా కలెక్టర్ జి.సృజన అధికారులను ఆదేశించారు. ఆదివారం పోస్టల్ బ్యాలెట్ ఫెసిలిటేషన్ సెంటర్ నిర్వహణ, హోం ఓటింగ్ అంశాలపై రిటర్నింగ్ అధికారులతో కలెక్టర్ టెలీ కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పోస్టల్ బ్యాలెట్‌కు సంబంధించి షెడ్యూల్, వెన్యూ వివరాలను అభ్యర్థులకు ముందుగానే తెలియజేయాలన్నారు. ఫెసిలిటేషన్ సెంటర్లలో పోస్టల్ బ్యాలెట్‌కు సంబంధించిన ఓటర్లకు దిశా నిర్దేశం చేసేందుకు వీలుగా ఖచ్చితంగా హెల్ప్ డెస్క్‌ను ఏర్పాటు చేయాలన్నారు. ఓటర్లకు టోకెన్ సిస్టమ్ అమలు చేసి క్రమ పద్ధతిలో ఓటింగ్ జరిగేలా చూడాలన్నారు. పోలీసు సెక్యూరిటీ, మంచి మైక్ సిస్టమ్‌ను ఏర్పాటు చేసుకోవాలన్నారు. హోం ఓటింగ్‌కు సంబంధించి ఎవరి ఇంటికైతే వెళ్లి ఓటు వేయించుకుంటున్నారో సంబంధిత ఓ టర్లకు ముందురోజే సమాచారం ఇవ్వడంతో పాటు సంబంధిత సమాచారాన్ని రాసి బయట వారి ఇంటి గోడ మీద అతికించే విదంగా బీఎల్ఓలకు ఆదేశాలు జారీ చేయాలని ఆదేశించారు. అదే విధంగా ఓటింగ్ ప్రక్రియ ప్రారంభించే ముందు ట్రంక్ బాక్స్ ఖాళీగా ఉందనే విషయాన్ని వీడియోలో రికార్డు చేయించడంతోపాటు రాజకీయ పార్టీల ఏజెంట్లకు చూపించాల్సిన అవసరం ఉందని, అదే విదంగా వారి ముందే ట్రంక్ బాక్స్‌ను లాక్‌వేసి సీల్ వేయాల్సిన అవసరం ఉన్నారు. రిటర్నింగ్ అధికారులు నారపురెడ్డి మౌర్య, భార్గవతేజ, శివ్‌నారాయణ్‌శర్మ, నోడల్ అధికారులు పాల్గొన్నారు.

# బుగ్గనకు ఓటమి భయం పట్టుకుంది

**ముమ్మాటికి బుగ్గన ఆర్థిక నేరస్థుడే**

**టిడిపి రాష్ట్ర కార్యదర్శి వలసల రామకృష్ణ**

**డోన్ ,మేజర్ న్యూస్:** ఆర్థిక మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్ ఓటమి భయం పట్టుకుందని దీంతో ఇష్టానుసారంగా మాట్లాడుతున్నారని, ముమ్మాటికి బుగ్గన ఆర్థిక నేరస్తుడేనని టిడిపి రాష్ట్ర కార్యదర్శి పరిసరామకృష్ణ విమర్శించారు. పట్టణంలోని టిడిపి కార్యాలయంలో ఆదివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ మంచితనానికి మారుపేరుగా నిలిచే కోట్ల కుటుంబంపై మంత్రి బుగ్గన ఆరోపణలు చేయడం విడ్డూరంగా ఉందన్నారు. గురువింద తమన్నల్లు పెరగని సామెత లాగా బుగ్గన ఆరోపణలు ఉన్నాయని ఎద్దేవా చేశారు. డోన్ లో 60: 40 పేరుతో కోట్ల కేజీలు మద్యంవ్యాపారంచేశారని ఆరోపించడం సిగ్గుచేటుఅన్నారు. అక్రమ మద్యం, అక్రమ మైనింగ్ చేసే వ్యక్తులను, వ్యాపారస్తులను మీ వెంటే పెట్టుకుని కోట్ల కుటుంబాన్ని విమర్శించడం దొంగే దొంగా దొంగా అంట్లు ఉందని ఎద్దేవా చేశారు. సంఘ విద్రోహ శక్తులు, భూ కబ్జాదారులు, భూ దందాలు, మట్కా గంజాయి వ్యాపారం చేసే వ్యక్తులను కుడి ఎడమలుగా పెట్టుకొని కోట్లను విమర్శించడం మీ అవివేకానికి నిదర్శనమని మండిపడ్డారు. రోజు రోజుకు డోన్ లో తెలుగుదేశం పార్టీకి పెరుగుతున్న ప్రజాదరణ చూసి మంత్రికి మతి భ్రమిస్తోందని అన్నారు. నీ రాజరికని, పెత్తందారితనాన్ని ఓర్వలేక నిన్ను వదిలి వస్తున్నారని దీంతో మంత్రికి ఓటమి భయం పట్టుకుందని రామకృష్ణ విమర్శించారు. డోన్ ప్రాంతంలో కురువ, బోయ, ముస్లిం, బలిజ, ఆర్యవైశ్య కుటుంబాలతో పాటు వేలాదిగా గ్రామీణ ప్రాంతాల ప్రజలు తరలివచ్చి కోట్ల కుటుంబానికి అండగా నిలుస్తున్నారని, ఇది వారి మంచితనానికి నిదర్శనమని అన్నారు. నిరంతరం ప్రజా సేవ చేసే కోట్ల కుటుంబానికి అనునిత్యం జనంలో ఉండే అలవాటు ఉందని, వయసుతో సంబంధం లేకుండా జనంతో మమేకమై ఓటర్లను కలుసుకుంటున్నారని గుర్తు చేశారు. కొంత మంది కుర్రాళ్ళు పుట్టుకతో వృద్ధులు అన్న శ్రీశ్రీ వ్యాఖ్యలకు నీవే నిదర్శనం అని విమర్శించారు. ప్రజలకు సేవ చేయడానికి వయసుతో సంబంధమేమని ప్రశ్నించారు. ఆరిపోయే దీపానికి వెలుగెక్కువ అన్న చందంగా అధికార మదంతో బుగ్గన, మంచితనానికి



డోన్ టిడిపి కార్యాలయంలో మాట్లాడుతున్న రామకృష్ణ

మారుపేరైన కోట కుటుంబంపై వ్యక్తిగత విమర్శలకు దిగుతున్నారని మండిపడ్డారు. ఆర్థిక మంత్రిగా రాష్ట్రాన్ని దివాలా తీయించి అప్పుల అప్పారావు గా పేరొంది డోన్ పరువు తీశారని విచారం వ్యక్తం చేశారు. డోన్ లో జరిగిన చంద్రబాబు సభకు 30 వేల మంది స్వచ్ఛందంగా తరలి రావడంతో మంత్రికి మతిభ్రమించడం గాక ఓటమి భయం పట్టుకుందని ఆరోపించారు. స్టేడియాలు, స్విమ్మింగ్ ఫుల్, పార్కులు, గెస్ట్ హౌస్ లు కట్టినంత మాత్రాన అభివృద్ధి జరిగినట్లు కాదని, కనీస సౌకర్యాలు తాగునీరు సాగునీరు అందించాల్సిన అవసరం ఉందని గుర్తు చేశారు. డోన్ నియోజకవర్గం తాగునీటి సమస్యతో తల్లడిల్లి పోతుందని, ఎక్కడ చూసినా ఖాళీ బిందెలతో జనం నీటి కోసం ఇబ్బందులు పడే దృశ్యాలే కనపడుతున్నాయని ఇదేనా మీరు చేసిన అభివృద్ధి అని మంత్రిని ప్రశ్నించారు. రాష్ట్రాన్ని దివాళ తీయించడమే గాక 12 లక్షల కోట్ల రూపాయల ప్రజాధనానికి లెక్కలు చెప్పని మీరు ముమ్మాటికి ఆర్థిక నేరస్తులేనని, జైలుకు పోక తప్పదని రామకృష్ణ హెచ్చరించారు. సమావేశంలో భూమా నాగన్న, ఎమ్మార్పీఎస్ నాయకులు గంధం శ్రీనివాసులు, టిడిపి మండల అధ్యక్షులు శ్రీనివాసులు, బిజెపి నాయకులు మహారాజ్, నాయకులు దేవర బండ నారాయణ, యాపదిన్నె రంగన్న, మిద్దె పల్లె గోవిందు తో పాటు జనసేన నాయకులు పాల్గొన్నారు.

# ఏపీలో డబుల్ ఇంజన్ ప్రభుత్వం రాబోతుంది

(మొదటి పేజి తరువాయి)

ప్రస్తుతం ప్రపంచ దేశాలన్నీ భారత్ వైపు చూస్తున్నాయని, నరేంద్ర మోడీ నేతృత్వంలో భారతదేశం శరవేగంగా అభివృద్ధి చెందుతుందని స్పష్టం చేశారు. గతంలో ఎంతో ఉన్నతంగా ఉన్న ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని వైసిపి ప్రభుత్వం నిర్వాకం వల్ల ఇప్పుడు పేద రాష్ట్రంగా అయ్యిందని విమర్శించారు. రాష్ట్రంలో విచ్చలవిడిగా ఇసుక, మద్యం మాఫియాతో రెచ్చిపోతున్నారని తెలిపారు. గడిచిన ఐదేళ్ల కాలంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని తాము ఎప్పుడూ నిర్లక్ష్యం చేయలేదని వివరించారు. కేంద్ర ప్రభుత్వం రాష్ట్రానికి వేల కోట్ల రూపాయల నిధులను కేటాయించినా, దాన్ని వైసిపి ప్రభుత్వం సద్వినియోగం చేసుకోలేదని తెలిపారు. ప్రధాని మోదీ ఆవాస్ యోజన కింద పేదలకు 5 కోట్ల పక్కా ఇళ్లు ఇస్తున్నాం. అలాగే జల్‌జీవన్‌మిషన్ ద్వారా కోటి కుటుంబాలకు ఉచితంగా కుళాయి కనెక్షన్లు ఇచ్చాం. అందులో భాగంగానే ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి కూడా 21లక్షల ఇళ్లు ఇచ్చామన్నారు. నరేంద్ర మోడీ ప్రభుత్వం ఇంటింటికి మంచినీళ్లు ఇవ్వాలని రాష్ట్రానికి నిధులను కేటాయిస్తే దాన్ని కూడా వైసిపి ప్రభుత్వం నీరుగార్చిందని విమర్శించారు. ఆదోని ప్రాంతంలో రైతుల సాగునీటి కష్టాలు, ప్రజల త్రాగునీటి కష్టాల గురించి తనకు తెలుసు అన్నారు. ఆదోని బిజెపి అభ్యర్థి డాక్టర్ పార్థసారథిని తానే బిజెపి పార్టీలోకి తెచ్చానని వెల్లడించారు. పార్థసారథిని ఎమ్మెల్యేగా గెలిపిస్తే కేంద్ర మంత్రిగా తాను ఆదోని అభివృద్ధికి సహకరిస్తానని రాజ్‌నాథ్ సింగ్ హామీ ఇచ్చారు. కర్నూలు ఎంపీగా నాగరాజును, ఆదోని ఎమ్మెల్యేగా పార్థసారథిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ఓటర్లకు విజ్ఞప్తి చేశారు. ఏపీలో వైసిపి విధ్వంస పాలన కొనసాగిస్తుందని మండిపడ్డారు. ఈ అసమర్థ ప్రభుత్వాన్ని పారద్రోలాలంటే టిడిపి, జనసేన, బిజెపి పార్టీల అభ్యర్థులకు ఓటు వేసి గెలిపించాలని ప్రజలకు రాజ్‌నాథ్ సింగ్ పిలుపునిచ్చారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని అభివృద్ధి చేసే బాధ్యత ఎన్డీఏ కూటమి ప్రభుత్వానిదే స్పష్టం చేశారు. ఆదోని బిజెపి అభ్యర్థి పార్థసారథి మాట్లాడుతూ ఆదోనిలో ప్రజలకు సాగునీరు, త్రాగునీరు లేదు.. పేదలకు ఉండడానికి ఇళ్లు కూడా లేవన్నారు. మూడుసార్లు ఎమ్మెల్యేగా గెలిచినప్పటికీ ఆదోనికి స్థానిక ఎమ్మెల్యే ఏమీ చేయలేదని విమర్శించారు. ఆదోని అభివృద్ధి జరగాలంటే ఇక్కడ ఎమ్మెల్యేగా తాను గెలిచి తీరాలన్నారు.రాష్ట్ర నిధులతో పాటు కేంద్ర నిధులతో ఆదోనిని మరింత అభివృద్ధి చేస్తానని డాక్టర్ పార్థసారథి హామీ ఇచ్చారు. కేంద్ర రక్షణశాఖ మంత్రి పర్యటన సందర్భంగా ఆదోనిలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీసులు గట్టి బందోబస్తును ఏర్పాటు చేశారు.

# వైసీపీ పాలనలో ప్రజలపై ఖర్చుల భారం..

**కర్నూలు మేజర్ న్యూస్ ప్రతినిధి :** వైసీపీ ఐదేళ్ల పాలనలో ప్రజలపై ఖర్చుల భారం పెరిగిపోయిందని కర్నూలు నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ అభ్యర్థి టి.జి భరత్ అన్నారు. నగరంలోని అశోక్ నగర్లో 44, 45, 46 వార్డుల ఆత్మీయ సమావేశంలో శాసనమండలి మాజీ ఛైర్మన్ ఎం.ఏ షరీఫ్‌తో పాటు టి.జి భరత్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 45 ఏళ్లుగా తనకు కర్నూలు ప్రజలతో అనుబంధం ఉందన్నారు. ఇక్కడి సమస్యలను దగ్గర నుండి చూశానని, ఎమ్మెల్యేగా గెలిచి వీటిని పరిష్కరించి, నగరాన్ని అభివృద్ధి చేయాలన్న తపన తనకుందన్నారు. 45 రోజులుగా కర్నూలులో ఉంటున్న తన ప్రత్యర్థి వైసీపీ నాయకుడికి ఇక్కడి ఇబ్బందులు ఎలా తెలుస్తాయన్నారు. ఒక్క పరిశ్రమ వస్తే కర్నూలు రూపురేఖలు మారిపోతాయన్నారు. కంపెనీలు ఇక్కడకు తీసుకొచ్చే సత్తా తనకుందని ధీమా వ్యక్తం చేశారు. ప్రజలు ఎమ్మెల్యేగా తనకు ఒక్క అవకాశం ఇవ్వాలని టి.జి భరత్ కోరారు. అనంతరం ఎం.ఏ షరీఫ్ మాట్లాడుతూ సమావేశానికి హాజరైన ప్రజలను చూస్తుంటే టి.జి భరత్ భారీ మెజారిటీతో గెలుస్తారని స్పష్టంగా కనిపిస్తోందన్నారు. ముస్లింల రిజర్వేషన్లపై వైసీపీ రాజకీయాలు నమ్మొద్దన్నారు. వాజ్‌పేయి హయాంతో పాటు మోడీ హయాంలో సైతం టిడిపి ఎన్డీయేలో భాగస్వామిగా ఉందన్నారు. ముస్లింలను ఎప్పుడూ తెలుగుదేశం పార్టీ ఇబ్బంది పెట్టలేదన్నారు. 4 శాతం రిజర్వేషన్లు రాష్ట్రానికి సంబంధించిన అంశమన్నారు. టిడిపి దీనికి కట్టుబడి ఉందన్నారు. తెలుగుదేశం పార్టీ సంక్షేమ పథకాలు బ్రహ్మాండంగా ఉన్నాయన్నారు. ప్రజలందరూ తెలుగుదేశం పార్టీని గెలిపిస్తే మంచి భవిష్యత్తు ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో జనసేన ఇంచార్జి అర్షద్, టిడిపి 44, 45, 46 వార్డుల ఇంచార్జీలు, మాజీ కార్పొరేటర్లు, ముఖ్య నాయకులు, బూత్ ఇంచార్జీలు, తదితరులు పాల్గొన్నారు.

# పట్టణంలో వైకాపా తరపున ప్రచారం

**ప్రచారంలో పాల్గొన్న ఎస్వి జగన్, గంగుల సుదర్శన్ రెడ్డి**

**ఆళ్లగడ్డ ,మేజర్ న్యూస్ :** ఆళ్లగడ్డ పట్టణంలోని సిఎస్ఐ చర్చి, కొత్త మసీదు వీధిలలో వైసిపి సీనియర్ నాయకులు గంగుల సుదర్శన్ రెడ్డి, నంద్యాల విజయ డైరీ ఛైర్మన్ ఎస్ వి జగన్మోహన్ రెడ్డిలు కలిసి ఆదివారంఇంటింటి ప్రచారం నిర్వహించారు. వైకాపాతోనే ప్రతి ఇంటికి సంక్షేమ పథకాలు అందాయన్నారు. మరల ప్రతి ఇంటికి పెద్ద ఎత్తున సంక్షేమం అభివృద్ధి జరగాలంటే మే 13న జరిగే సార్వత్రిక ఎన్నికల్లో ఫ్యాన్ గుర్తుపై రెండు ఓట్లు వేసి వైకాపా ఎమ్మెల్యే అభ్యర్థి గంగుల నాని, ఎంపీ అభ్యర్థి పోచా బ్రహ్మానందరెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ఓటర్లను కోరారు.కౌన్సిలర్ గొట్లూరు సుధాకర్ రెడ్డి, కూలూరు నరసింహారెడ్డి, సిద్ధం రెడ్డి భాస్కర్ రెడ్డి, ప్రతాపరెడ్డి, రామచం ద్ర రెడ్డి, సింగం వెంకటేశ్వర రెడ్డి, రామ్మోహన్ రెడ్డి, వార్డ్ ఇంచార్జ్ షేక్ నజీర్ భాష తదితరులు పాల్గొన్నారు.



Format C-1

**Declaration about criminal cases**

(As per the judgment dated 25th September, 2018, of Hon'ble Supreme Court in WP (Civil) No. 536 of 2011 (Public Interest Foundation &Ors. Vs. Union of India &Anr.)

Name and address of candidate: Brijendra Reddy Gangula
S/o Prabhakar Reddy Gangula
His postal address H. No.7-4-62/1, Balaji Nagar, Allagadda Town and Mandal, Nandyal District, Andhra Pradesh, Pin Code-518543.

Name of political party:
**YUVAJANA SRAMIKA RYTHU CONGRESS PARTY**
(Independent candidates should write "Independent" here)

Name of Election A.P. Assembly Elections -2024

"Name of Constituency: **134-Allagadda Assembly Constituency.**

I,. Brijendra Reddy Gangula. (name of candidate), a candidate for the Above mentioned election, declare for public information the following details about my criminalantecedents:

**(A) Pending criminal cases**

| SI. NO. | Name of court | Case NO. And date | Status of Case (e) | Section (s) of Acts concerned and brief description offences (s) of |
|---|---|---|---|---|
| 1 | JFCM Court Allagadda | FIR No 75/2019 of Allagadda Rural PS | FIR No 76/2019 of Allagadda Rural PS | FIR No 79/2019 of Allagadda Rural PS |
| 2 | JFCM Court Allagadda PRC of Special Mobile Court Kurnool | FIR No 75/2019 of Allagadda Rural PS, JFCM Court Allagadda PRC 4/2014 on the file of Special Mobile Court Kurnool. | Crime NO 76/2019 JFCM Court Allagadda | Crime No 79/2019 of Judicial First class magis-trate court, Allagadda |
| 3 | JFCM Court Allagadda | Sec 147,148, 84,326, 332, 353, 307,188 R/w 149 IPC | Sec 147, 148, 323, 307 R/w 149 IPC | Sec 147, 148, 323, 307 R/w 149 IPC |
| | Not applicable | Not applicable | Not applicable | Not applicable |
| | Not applicable | Not applicable | Not applicable | Not applicable |

**(B) Details about cases of conviction for criminal offences**

| SI. NO. | Name of court & date (s) of order (s) | Description of Offence (s) & punishment imposed | Maximum Punishment Imposed |
|---|---|---|---|
| | Not applicable | Not applicable | Not applicable |
| | Not applicable | Not applicable | Not applicable |
| | Not applicable | Not applicable | Not applicable |

**Brijendra Reddy Gangula**
**Contesting Candidate YSRCP**
**134-Allagadda Assembly Constituency**

Format C-2

**Declaration about criminal antecedents of candidates set up by the party**

(Asper the judgment dated 25th September, 2018 of Hon'ble Supreme Court in WP (Civil) No. 536 of2011 (Public Interest

Name of Political Party:
**YUVAJANA SRAMIKA RYTHU CONGRESS PARTY**
* Name of Election: **A.P. Assembly Election**-2024
Name of State/UT: **Andhra Pradesh**

| SI. No. | Name of Constituency | Name of candidate | (A) Pending Criminal Cases | | (B) Details about cases of conviction for criminal offences | | |
|---|---|---|---|---|---|---|---|
| 1 | ALLAGADDA | BRIJENDRA REDDY GANGULA | 3 | NA | Not appli cable | Not appli cable | Not appli cable |
| | Not appli cable | Not appli cable | Not appli cable | | | | |
| | Not appli cable | Not appli cable | Not appli cable | Not appli cable | Not appli cable | Not appli cable | Not appli cable |
| | Not appli cable | Not appli cable | Not appli cable | Not appli cable | Not appli cable | Not appli cable | Not appli cable |

**Brijendra Reddy Gangula**
**Contesting Candidate YSRCP**
**134-Allagadda Assembly Constituency**

## ఆత్మరక్షణ క్రీడాకారులను ప్రోత్సహిస్తా: డాక్టర్ సి.వాసురెడ్డి

**కర్నూలు స్పోర్ట్స్, మేజర్‌న్యూస్:** ఆత్మరక్షణ క్రీడ అయిన తైక్వాండోను నేర్చుకునే క్రీడాకారులను ప్రోత్సహిస్తానని వీఆర్ హాస్పిటల్స్ మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ సి.వాసురెడ్డి అన్నారు. నగరంలోని పాతబస్టాండు సమీపంలో కొండారెడ్డి బురుజు పార్కులో ఏర్పాటు చేసిన తైక్వాండో శిక్షణ సాధన శిబిరంలో తైక్వాండో సాధన చేస్తున్న విద్యార్థులకు ఆదివారం తైక్వాండో బ్యాగులు, పౌష్టికాహారం అందజేశారు. ఈ సందర్భంగా డాక్టర్ సి.వాసురెడ్డి మాట్లాడుతూ తైక్వాండో క్రీడ ఒలింపిక్స్‌లో ఉందన్నారు. ఈ క్రీడ సాధన చేయడం వల్ల స్పోర్ట్స్ కోటాలో 2శాతం ఉద్యోగవకాశాలు ఉంటాయన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా తైక్వాండో సంఘం సంయుక్త కార్యదర్శి వెంకటేశ్వర్లు, కోచ్ రోహిత్, వెంకటేష్ పాల్గొన్నారు.

### పెద్దకడుబూరు మండలానికి

## 16 వీల్‌చైర్లు మంజూరు

**పెద్దకడుబూరు మేజర్ న్యూస్ :** ఈనెల 13వతేదిన ఎన్నికల పోలింగ్ జరుగనున్నందు వల్ల దివ్యాంగులు తమయొక్క ఓటును అయా పోలింగ్ కేంద్రాలు వద్దకు తరలించేందుకు పెద్దకడుబూరు మండలానికి 16వీల్ చేర్స్.. మంజూరు చేసిందని ఎంపిడిఓ జనార్దన్ విలేకరులకు తెలిపారు. అలాగే ఈ వీల్‌చైర్లు ప్రతి గ్రామ పంచాయతీ సర్పంచ్‌లు కలసి ఓకొక్క పంచాయతీ సర్పంచి రూ4.400లు చెల్లించాలన్నారు. అందులో బసలదోడ్డి. చిన్నతుంభళం. దోడ్డిమేకల. గవిగట్టు.హెచ్ మురువణీ. హనుమాపురం. జాలవాడీ. కంభళదిన్నే. కల్లుకుంట. కంభళదహల్. మేకడోనా. ముచ్చిగేరి. నాగలాపురం.నౌలకల్. పెద్దకడుబూరు. పీకలబెట్టా. తారాపురం వంటి గ్రామ పంచాయతీలకు వీల్ చైర్లు మంజూరు అయ్యాయని ఆయన అన్నారు. అయితే బసలదోడ్డి. చిన్నతుంభళం. దోడ్డిమేకల.కంభళదహల్. నౌలకల్. తారాపురం గ్రామాలకు చెందిన సర్పంచులు మాత్రమే రూ.26. 400 మాత్రం చెల్లించడం జరిగిందని మిగతా సర్పంచ్ లు కూడా త్వరలోనేఅమౌంట్‌చెల్లించాలని అయా గ్రామాల సర్పంచులను కోరారు.

### ఎన్నికలు ప్రశాంతంగా జరిగేలా

## సహకరించండి

**చాగలమర్రి ,మేజర్ న్యూస్ :** ఈనెల 13న జరిగే సార్వత్రిక ఎన్నికలు ప్రశాంతంగా జరిగేందుకు సహకరించాలని ఎస్సై రమణయ్య కోరారు. ఆదివారం కేంద్ర పోలీస్ బలగాలు (రాపిడ్ యాక్షన్ ఫోర్స్) బలగాలతో కవాతు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్సై రమణయ్య ప్రచార రథంతో ఎన్నికల నియమావళిని ప్రజలకు వినిపిస్తూ పట్టణంలోని పలు వీధుల గుండా కవాతు నిర్వహించారు.అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రజలు ఎలాంటి ప్రలోభాలకు లొంగకుండా తమ ఓటు హక్కును నిర్భయంగా ప్రశాంతంగా వినియోగించుకోవాలన్నారు. ఎవరైనా భయభ్రాంతులకు గురిచేస్తే పోలీస్ యాక్షన్ ఉంటుందన్నారు. ఎన్నికల నియమావళిని రాజకీయ నాయకులు ఆయా పార్టీల కార్యకర్తలు తప్పనిసరిగా పాటించాలన్నారు. ప్రచారంలో పాల్గొన్న అభ్యర్థులు తప్పనిసరిగా సమయపాలన పాటించాలని సూచించారు. ఎన్నికల్లో మధ్యము డబ్బుల పంపిణీ ఇతర ప్రలోభాలకు ప్రజలను గురి చేయరాదన్నారు.

Format C-1

## Declaration about Criminal Cases

(As per the judgement dated 25th September, 2018 of Hon'ble Supreme Court in WP (Civil) No. 536 of 2011 (Public Interest Foundation & Ors. Vs. Union of India & Anr.)

Name and address of the candidate: **Dara Shekhar**
D/No.1-140, Allur Village, Uyyalawada Mandal, Nandyala District, Andhra Pradesh-518134.

Name of Political Party: **Jaibhim Rao Bharat Party**
(Independent Candidates should write "Independent "here)

Name of Election: **General Elections to Assembly 2024**

Name of Constituency: **Allagadda Assembly Constituency**

I Dara Shekhar (name of candidate), a candidate for the above mentioned election, declare for public information the following details about my criminal antecedents:

**(A) Pending Criminal Cases**

| SI. NO. | Name of Court | Case No & dated | Status of case(s) | Section(s) of Acts concerned and brief description of offence(s) |
|---|---|---|---|---|
| 1. | Junior Civil Judge Court Koilakunta. | C.C.150/2023, 23/02/2023. | pending | Sec 324, 506 IPC, Voluntarily causing hurt by dangerous weapons. |

**(B) Details about cases of convention for criminal offences**

| SI. NO. | Name of Court & date(s) of order(s) | Description of offence(s) & punished imposed | Maximum Punishment Imposed |
|---|---|---|---|
| 1. | NIL | NIL | NIL |

**Sd/- Dara Sekhar**
Contesting Jaibhim Rao Bharat Party
134 Allagadda Assembly Constituency

FORMAT C-1

**Declaration about Criminal Cases**

As per judgment dated 25 September 2018 of Hon'ble Supreme Court of India WP(civil).No.536 of 2011 (Public interest Foundation & Ors. Vs.Union of India and Anr.

Name of the Address of Candidate: **BARAGODLA HUSSAIN BASHA**
S/o.B.Hussain Peera, H.No.4-3/H, SC Colony, Kotakandukuru Village, Allagadda Mandal, Nandyal District Andhra Pradesh, Pin code: 518543.

Political Party : **INDIAN NATIONAL CONGRESS**

Name of the Election : **GENERAL ELECTION TO LEGISLATIVE ASSEMBLY, ANDHRA PRADESH**

Name of the Constituency : **134 ALLAGADDA ASSEMBLY CONSTITUENCY**

I, Baragodia Hussain Basha a candidate for the above mentioned election declare for Public information the following details about my criminal and antecedent.

| SI. NO. | Case NO. And dated | Status of the Case (s) | Section of the concerned and brief description of offence(s). |
|---|---|---|---|
| 1. | SHO of Allagadda Rural P.S. Date of occurrence 01-11-2014 no.158/2014. FIR | Judicial First Class Magistrate Court Allagadda Case transferred Vth Addi District and Sessions Judge Court Tirupati. Summons pending. | u/s 379 IPC and Sec 29(1) (2) (b) of AP Forest Act 1967 and Rule 3 of A.P.Forest Product and Transits Rule 1970 sec 3 of PDPP Act 1984. |
| 2. | 3) SHO of Rudravaram P.S. Date of occurrence 26-01-2022 FIR in No.17/2022 SC.No.133/2023. | Trial Pending in Asst Sessions Judge Court Allagadda. | u/s 147, 148, 324, 307, r/w 149 IPC. |
| 3. | SHO of Nandyal Taluka P.S. Date of occurrence 12-09-2015 FIR No.233/2015 in C.C.No.992/2015. | Case transfer to Red Sandal Vth Addl District and Sessions Judge Court Tirupati. Trial pending. | u/s 379 IPC Rule 3 of A.P.Red Sandal possession Rule 1989 and Rule 3 of A.P.Sandal wood and Red Sandal Transist rule 1976 and 20(1) © II, III of A.P.Forest Act 1967 and A.P.Forest Act Rule 29 II (B)-1967 |

**Sd/- BARAGODLA HUSSAIN BASHA**
**134, ALLAGADDA CONSTITUENCY**

సూర్య



# కళారాధన ఉచిత లలిత కళల, క్రీడల శిక్షణా శిబిరం ప్రారంభం



జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభిస్తున్న కళారాధన అధ్యక్షులు డాక్టర్ మధుసూదనరావు

**నంద్యాల టౌన్ మేజర్ న్యూస్:** కళారాధన సాంస్కృతిక సంస్థ నంద్యాల ఆధ్వర్యంలో గత 22 సంవత్సరాలుగా నిర్వహిస్తున్న ఉచిత లలిత కళల,క్రీడల వేసవి శిక్షణ శిబిరాన్ని స్థానిక కేఎన్ఎం పురపాలక పాఠశాల ఆవరణలో ఆదివారం జ్యోతి ప్రజ్వలన చేసి లాంఛనంగా ప్రారంభించారు.కళారాధన అధ్యక్షులు డాక్టర్ మధుసూదనరావు అధ్యక్షతన జరిగిన ఈ ప్రారంభోత్సవ కార్యక్రమంలో శిక్షణ శిబిరం లో శిక్షణ ఇస్తున్న కోచ్‌లు పాల్గొన్నారు.కళారాధన అధ్యక్షులు డాక్టర్ మధుసూదన్ రావు మాట్లాడుతూ ఈ సంవత్సరం ఏప్రిల్ 28 వ తేదీ నుండి మే 25 వ తేదీ వరకు "కళా సాధన- 2024" వేసవి శిబిరం నిర్వహించడం జరుగుతున్నదని, ఈరోజు లాంఛనంగా ప్రారంభించామన్నారు. వేసవి సెలవులను బాలలు, యువత సద్వినియోగం చేసుకోవాల్సిందిగా కోరారు. కళలు, క్రీడలు బాలల మానసిక, వ్యక్తిత్వ వికాసానికి దోహదం చేస్తాయని తద్వారా చదువులో కూడా రాణించడానికి అవకాశాలు మెరుగవుతాయని అన్నారు.పిల్లలకు కళలు ,క్రీడల ద్వారా మానసిక,వ్యక్తిత్వ వికాసం కలుగుతుందని,తల్లిదండ్రులు ప్రోత్సహించాలని కోరారు . ఈ శిక్షణ శిబిరంలో శాస్త్రీయ నృత్యం,ఆధునిక నృత్యం, శాస్త్రీయ సంగీతం, లలిత సంగీతం ,వాద్యసంగీతంలో గిటార్ ,కీబోర్డ్ ,మిమిక్రీ, వెంట్రిలాక్విజం, చిత్రలేఖనం, చక్కటి చేతివ్రాత ,హస్తకళలు, ఫ్యాబ్రిక్ పెయింటింగ్, పద్య పఠనం, సంస్కృత శ్లోకాలు, చదరంగం,కబడ్డీ, కరాటే, టైక్వాండో, వ్యక్తిత్వ వికాసం వంటి శిక్షణ అంశాలలో 25 మంది కోచ్ లతో శిక్షణా శిబిరాలు నిర్వహిస్తున్నామన్నారు.మే 25 వ తేదీ టౌన్ హాల్ లో జరిగే ముగింపు ఉత్సవంలో శిక్షణ పొందిన బాలబాలికల చేత ప్రదర్శనలు ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. శిబిరంలో పాల్గొన్న అందరికీ ప్రశంసా పత్రం అందజేస్తామన్నారు.శిబిరంలో శిక్షణ పొందడానికి, మగింపు ఉత్సవంలో ప్రదర్శనలు ఇవ్వడానికి ఎటువంటి రుసుము చెల్లించాల్సిన అవసరంలేదని తెలిపారు.ఈసమావేశంలో యువజన విభాగం అధ్యక్షుడు,శిక్షణ శిబిరంసమన్వయకర్త రంగనాథ్, కోచ్‌లు కళ్యాణి, లలితా సరస్వతి, సుహాసిని, రజాక్, వెంకటేష్ బాబు, శివకుమార్, సుదర్శనం, బాలకృష్ణ,నాగేంద్ర, రామ సుబ్బయ్య,పుల్లయ్య, రాజేంద్ర,రత్నాకర్, గణేష్,సతీష్ ,మధు, సీతారాం, రాజా, ఆది, రాజ్ కుమార్, తరుణ్, సత్యనారాయణ,మజీద్, ప్రియ చందన , శిక్షణ పొందుతున్న 350 మంది బాలబాలికలు, యువత,పిల్లల తల్లితండ్రులు పాల్గొన్నారు.

# అడవుల సంరక్షణ అందరి బాధ్యత..

-వన్య ప్రాణులను కాపాడుకుందాం - అడవులకు నిప్పు పెట్టడం నివారిద్దాం



బెల్లం ఊట ధ్వంసం చేస్తున్న అటవి అధికారులు

**చాగలమర్రి,మేజర్ న్యూస్ :** అడవులను సంరక్షించుకోవడం అందరిబాధ్యతఅని డి.వనిపెంట సెక్షన్ ఆఫీసర్ శ్రీనివాసులు నాయుడు అన్నారు. ఆదివారం ఆయనమాట్లాడుతూ రుద్రవరం రేంజి నాగార్జునసాగర్ టైగర్ రిజర్వ్ ఫారెస్ట్ పరిధిలోఉన్నందున వన్య ప్రాణుల సంరక్షణకు ప్రత్యేక చర్యలు ప్రభుత్వం చేపట్టిందన్నారు.ఎవరైనా నిప్పు పెట్టిన, వన్య ప్రాణులను వేటాడిన,వృక్షాలను నరికిన అటువంటి వారిపై అటవీ సంరక్షణ యాక్ట్ ప్రకారం కేసు నమోదు చేయడం జరుగుతుందన్నారు.చెట్లను నరకడం వల్ల వృక్ష సంపద తగ్గిపోయి వాతావరణ సమతుల్యత లేక అధిక ఉష్ణోగ్రతలు నమోదు అవుతు న్నాయి అన్నారు. దీనికంతటికీ కారణము చెట్టు లేకపోవడమే అన్నారు. ప్రతి ఒక్కరూ చెట్లను నాటి విరివిగా పెంచాలన్నారు. అడవుల్లో సంచరించేవారు నిప్పు పెట్టడం, జంతు వులకుహాని చేయడం లాంటివి చేస్తే కఠిన చర్యలు ఉంటాయన్నారు. ఆయన వెంట బీట్ ఆఫీసర్ సుభాష్, ప్రొటక్షన్ వాచర్లు హనుమంతు, రాముడు,నరసింహఉన్నారు. **బెల్లం ఊట ధ్వంసం :** మండలంలోని డి.వనిపెంట చెంచుగూడెం సమీపంలోని నల్లమల అటవీ ప్రాంతంలో సుమారు 300లీటర్ల బెల్లం ఊట ధ్వంసం చేసినట్లు ఫారెస్టర్ శ్రీనివాసు లునాయుడు ఆదివారం తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రుద్రవరం రేం జర్ శ్రీపతినాయుడు ఆదేశాల మేరకు డి.వనిపెంట బీటులో అటవి సంరక్షణలో భాగంగా నల్లమల అటవీ ప్రాంతంలో పర్యటిస్తుండగా సారా బట్టీలు కనిపించాయన్నారు.దీంతో నాటా సారా తయారికి రెండు డ్రమ్ముల్లో ఉన్న సారా బెల్లం ఊటను రేంజర్ ఆదేశాలు మేరకు ధ్వంసం చేసామన్నారు.


**FORMAT C-1**

(For Candidate to publish in news papers, TV)

**Declaration about Criminal Cases**

(As per the judgment dated 25th September, 2018 of Hon'ble Supreme court in WP (Civil) No.536/2011 (public interest foundation and Ors Vs. Union of India & Anr.)

Name and Address of the Candidate: **YALLAREDDY GARI BALANAGI REDDY**
S/o Late Y. Bheema Reddy,
H.No.2/179, Kachapuram village,
Mantralayam Mandal, Kurnool District.

Name of the Political Party: Yuvajana Sramika Rythu Congress Party

Name of the Election: 2024 General Elections

Name of the Constituency: 145 Mantralayam Assembly

| Sl. No | Pending criminal Cases | | | Details about the cases of conviction for criminal offences | | |
|---|---|---|---|---|---|---|
| | Name of the court | Case No. and status of the case | Section(s) of Acts con-cerned and brief descrip-tion of offence(s) | Name of the court & Date(s) of order(s) | Description of offences and punish-ment imposed | |
| 1 | IIAddl.Judicial First Class Magistrate court, Adoni | CC 22/18Case is posted for trail | U/Sec.177(b)1 (a),186,188,34 1 IPC, Sec. 127 & 134 of epresentation of People Act, 1951,U/Sec.8(b) of A.P. Prohibition Act and Sec. 53 of A.P.R.T.Act and Sec. 177 of MV Act. | Nil | Nil | |

**YALLAREDDY GARI BALANAGI REDDY,**
Mantralayam, Constituency.


# వైకాపా అభ్యర్థులను భారీ మెజార్టీతో గెలిపించాలి

తాలూకా వైకాపా నాయకులు భూమా కిషోర్ రెడ్డి.



ప్రచారం నిర్వహిస్తున్న దృశ్యం

**ఆళ్లగడ్డ మేజర్ న్యూస్ :** వైకాపాఅభ్య ర్థులను భారీ మెజారిటీతో గెలిపిం చాలని తాలూకా వైసిపి నాయకులు భూమాకిషోర్‌రెడ్డి ఓటర్లను కోరారు. ఆదివారం మున్సిపాలిటీ పరిధిలోని దేవరాయపురం చింతకుంట్ల గ్రామాలలో అందరినీ ఆప్యాయంగా పలకరిస్తూ ఇంటింటి ప్రచార నిర్వహించి ఫ్యాన్ గుర్తుకు రెండు ఓట్లు వేసి ఎంపీ అభ్యర్థి, ఎమ్మెల్యే అభ్యర్థులను భారీ మెజార్టీతో గెలిపి ంచాలని ఓటర్లను అభ్యర్థించారు. అనంతరం విలేకరులతో మాట్లా డుతూ రాష్ట్రం వైకాపా ప్రభుత్వంలో ఎంతో అభివృద్ధి చెందిందని ఇంకా అభివృద్ధి కావాలంటే వైకాపా ను గెలిపిం చుకోవాల్సిన అవసరం ఉందన్నారు. సంక్షేమం, అభివృద్ధి ముఖ్యమంత్రి వైఎస్ జగన్ తోనే సాధ్యమన్నారు. ఈ ప్రచార కార్యక్రమంలో వైకాపా నాయకులు శివ నాగిరెడ్డి, రంగేశ్వర్ రెడ్డి, అధిక సంఖ్యలో నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## సెంట్రింగ్ పనికి వెళ్లి తిరిగి వస్తూ..

# ట్రాక్టర్ ను ఢీకొని వ్యక్తి మృతి

మరొకరికి తీవ్ర గాయాలు..

**ఆలూరు,మేజర్ న్యూస్ :** ఆలూరు మండలం మొలగవల్లి గ్రామానికి చెందిన కురువ నారాయణ,గొల్ల మహాదేవలు కర్నూల్‌లో సెంట్రింగ్ పని చేసుకొని తిరిగి సొంత గ్రామానికి వస్తుండగా ఆస్పరి మండలం జోహారాపురం గ్రామం సమీపంలో పొలం నుండి రోడ్డుపైకి వస్తున్న ట్రాక్టర్ ను ఢీ కొనడంతో కురువ నారాయణ అక్కడికక్కడే మృతి చెందగా గొల్ల మహాదేవ తీవ్ర గాయాలు అయ్యాయి. మొలగవల్లి గ్రామానికి చెందిన నారాయణ,మహాదేవ లు మిత్రులు ఇద్దరు గత కొన్నేళ్లుగా సెంట్రింగ్ పని జీవనం సాగిస్తున్నారు.అయితే కొత్త బజాజ్ పల్సర్ బైక్ కొన్న మహాదేవ ఆదివారం సెలవు కావడంతో ఊరికి రావాలని వచ్చారు.ఊరికి 10 కిలోమీటర్ల దూరంలో పొలం నుండి గరుసు తో వస్తున్న ట్రాక్టర్ వేగంగా రోడ్డు పైకి రావడంతో బైక్ ను అదుపుచేయలేక ట్రాక్టర్ ను ఢీ కొనడంతో బైక్ పై ప్రయాణిస్తున్న కురువ కొట్టాల నారాయణ అక్కడికక్కడే మృతి చెందగా మహాదేవ తీవ్ర గాయాల బారిన పడ్డాడు.అతనిని మెరుగైన చికిత్స కోసం ఆసుపత్రికి తరలించారు.ఆలూరు పోలీసులు కేసు నమోదు చేసుకొని విచారణ చేస్తామన్నారు. మృతి చెందిన నారాయణకు భార్య, ఇద్దరు కూతుర్లు,కొడుకు కుమారుడు మానషిక వికలాంగుడు.వారి కుటుంబాన్ని ఆదుకోవాలని గ్రామస్థులు కోరారు.



ప్రమాదానికి కారణమైన ట్రాక్టర్

మృతి చెందిన కురువ నారాయణ (ఫైల్ ఫోటో)

ప్రమాదం జరిగిన దృశ్యం

# ఎన్నికలను బహిష్కరిస్తున్నాం

**కర్నూలు స్పోర్ట్స్, మేజర్‌న్యూస్:** నాల్గవ తరగతి ఉద్యోగస్తుల కాలనీ వాసులమైన మేము ఆక్రమణకు 7.5ఎకరాల పార్కుల స్థలాలను తిరిగి పార్కుగా నిర్మించకపోతే13న జరిగే ఎన్నికలను బహిష్కరిస్తున్నామని కాలనీవాసులు కృష్ణారెడ్డి, లెనిన్, నాగరాజు, బాలసుబ్రమణ్యం తెలిపారు. ఆదివారం 4వతరగతి ఉద్యోగస్తుల కాలనీ ప్రధాన ద్వారం వద్ద నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 10వేలకు పైగా జనాభా ఉన్న మా కాలనీలో ఒక్క మంచినీటి ఓవర్ హెడ్ ట్యాంక్ కూడా లేదన్నారు. ట్యాంక్‌ను నిర్మించడంలో నాయకులు విఫలమయ్యారన్నారు. కాలనీ సమస్యలను పరిష్కరించలేని నాయకులు మాకు అవసరం లేదన్నారు. ఇప్పటికైనా పాలకులకు, అధికారులు స్పందించి ఆక్రమణకు గురైన 7.5ఎకరాల(మూడు పార్కు) స్థలాల్లో యధావిధిగా పార్కులు ఏర్పాటు చేయాలన్నారు. లేని పక్షంలో ఎలాంటి రాజకీయ పార్టీ నాయకులను ప్రచారానికిఅనుమతించమనిహెచ్చరించారు.అనేక సార్లు అటు అధికారులకు, ఇటు ప్రజాప్రతినిధులకు సమస్యల పై వినతులు అందించినప్పటికీ ఫలితం లేకపోవడంతో తాము ఈ నిర్ణయం తీసుకుంటున్నట్లు తెలిపారు.

**Format C-1**
(for candidate to publish in Newspapers, TV)
**Declaration about criminal cases**

(As per the judgement dated 25th September, 2018 of Hon'ble Supreme Court in WP(Civil) No. 536 of 2011 (Public Interest Foundation & Ors. Vs. Union of India & Anr.)

Name and address of candidate : **KOTLA JAYA SURYA PRAKASH REDDY, H.No.3-29/1, Laddagiri Village, Kodumur Mandal, Kurnool District, A.P. Present Address:- Plot No.53, MK's Home Town, Venkatanayunipalle Road, Dhone, Nandyal District**

Name of Political Party : **TELUGU DESAM PARTY**

(Independent candidates should write "Independent" here

Name of Election : **GENERAL ELECTION TO ANDHRA PRADESH LEGISLATIVE ASSEMBLY**

*Name of Constituency : **141-DHONE ASSEMBLY CONSTITUENCY**

**I KOTLA JAYA SURYA PRAKASH REDDY** (name of candidate), a candidate for the above mentioned election, declare for public information the following details about my criminal antecedents:

(A) Pending Criminal Cases

| Sl. No. | Name of Court | Case No. and dated | Status of case(s) | Section(s) of Acts concerned and brief description of offence(s) |
|---|---|---|---|---|
| 1. | Case not numbered in Court | Cr.No.114/2024 of Dhone Town P.S., dt.11.04.2024 | FIR Registered on 11.4.2024 | Sec.171-E & 188 r/w 34 IPC. Allegation of violation of MCC Rules, election code and distributed butter milk, water packets |

(B) Details about cases of conviction for criminal offences

| Sl.No. | Name of Court & date(s) of order(s) | Description of offence(s) & punishment imposed | Maximum Punishment Imposed |
|---|---|---|---|
| 1 | | | |

I HAVE NOT BEEN CONVICTED FOR CRIMINAL CASES. HENCE NOT APPLICABLE

*In the case of election to Council of States or election to Legislative Council by MLAS, mention the election concerned in place of name of constituency.

KOTLA.JAYA SUYRA PRAKASH REDDY
Contesting Candidate TDP
141-DHONE ASSEMBLY CONSTITUENCY


# రైతు రుణమాఫీ చేయాలంటే కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యం

**కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి ఆరకట్ల నవీన్ కిషోర్..**
**మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం కల్పించిన కాంగ్రెస్ ..**



ప్రచారంలో పాల్గొన్న నవీన్ కిషోర్



దివ్యాంగుడికి కాంగ్రెస్ మేనిఫెస్టో చూపుతున్న నవీన్ కిషోర్

**ఆలూరు,మేజర్ న్యూస్ :** రైతులకురుణమాఫీ జరగాలంటే కాంగ్రెస్ పార్టీ తోనే సాధ్యమని ఆలూరు కాంగ్రెస్ పార్టీ వైసీపీ ఎమ్మెల్యే అభ్యర్థి ఆరకట్ల నవీన్ కిషోర్ అన్నారు.ఆదివారం ఆలూరు నియోజకవర్గంలో పలు గ్రామాల్లో విస్తృత ప్రచారం నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఏపీకి ప్రత్యేక హెూదా రావాలన్న విభజన హామీలు అమలు కావాలన్న దేశంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావాలని రాహుల్ గాంధీ నాయకత్వంలో దేశం అభివృద్ధి చెందుతుందని అన్నారు. మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం వంటి ఎన్నో పథకాలు అమలు చేయాలంటే కాంగ్రెస్ అధికారంలోకి రావాలని ఇప్పటికే తెలంగాణ,కర్ణాటక రాష్ట్రాల్లో కాంగ్రెస్ పార్టీ చెప్పిన హామీలు అమలు చేస్తుందని అన్నారు.కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

# విద్యార్థి అదృశ్యం



విద్యార్థి చిన్నరాజు( ఫైల్ఫోటో)

**కర్నూల్ క్రైమ్ మేజర్ న్యూస్ :** నగరంలోని గాయత్రి కాలేజీలో ఇంటర్మీడియట్ ఫస్ట్ ఇయర్ చదువుతున్న విద్యార్థి చిన్నరాజు అదృశ్యమైనట్లు నాలుగో పట్టణ పోలీసులు తెలిపారు. వివరాలు ఇలా ఉన్నాయి. నగరంలోని వెంకటేశ్వర నగర్లో నివాసం ఉంటున్న ఆ హారున్ కుమారుడైన చిన్నరాజు(17) సంవత్సరాలు. గాయత్రి ఏ స్టేట్లోఉన్న గాయత్రి కాలేజీలో ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరం చదువుతున్నాడు. గత నెల 27వ తారీఖున ఇంటి నుంచి కాలేజీకి వెళ్తున్నానని చెప్పి తిరిగి ఇంటికి రాలేదని అప్పటినుంచి బంధువుల ఇండ్లలో తెలిసిన వాళ్ళ ఇళ్లలో వెతికిన దొరకకపోవడంతో ఆదివారం నాలుగో పట్టణ పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారని ఎస్సై మోహన్ కిషోర్ కుమార్ రెడ్డి తెలిపారు. రాజు చామన చాయ,కలిగి ఉంటాడని ఎవరికైనా తారాశ పడితే కర్నూలు నాలుగో పట్టణ పోలీస్ స్టేషన్ నందు మిస్సింగ్ కేసు నమోదు అయింది. ఇతను ఆచూకీ తెలిసిన యెడల కర్నూలు నాలుగో పట్టణ సీఐ 9121101062 మరియు ఎస్.ఐ 919668119కి తెలుపగలరు.

# ప్రజా సంక్షేమం ఉమ్మడి ప్రభుత్వంతోనే



రోడ్ షోలో పాల్గొన్న ఇరిగెల, భూమా అఖిలప్రియ

**ఆళ్లగడ్డ, మేజర్ న్యూస్ :** ప్రజా సంక్షేమం అభివృద్ధి కావాలంటే ఉమ్మడి ప్రభుత్వం అధికారంలోకి రావాలని ఆళ్లగడ్డ టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి భూమా అఖిలప్రియ, తాలూకా జనసేన నాయకులు ఇరిగెల రాంపుల్లారెడ్డిలు అన్నారు. ఆదివారం ఆళ్లగడ్డ నియోజకవర్గం లోని ఉయ్యాలవాడ మండలం పెద్దమ్మనూరు, సర్వాయి పల్లె, కాకరవాడ తదితర గ్రామాలలో ప్రజా గళం రోడ్ షో నిర్వహించారు. ఈ రోడ్ షోకు ప్రజల నుండి విశేష స్పందన లభించింది. ఈ సందర్భంగా తెదేపా అభ్యర్థి భూమా అఖిలప్రియ మాట్లాడుతూ ప్రజా సంక్షేమం కావాలంటే ఉమ్మడి ప్రభుత్వాన్ని గెలిపించాలన్నారు. మే 13న జరిగే ఎన్నికల్లో వైకాపా పాలనకు చరమగీతం పాడాలన్నారు. తాలూకా జనసేన నాయకులు ఇరిగెల రాంపుల్లారెడ్డి మాట్లాడుతూ నవరత్నాల పేరుతో సంక్షేమం అంటూ మనకు పది రూపాయలు ఇచ్చి ?100 దోచుకుంటున్నారన్నారు. ప్రజలు ఆలోచించాలని మంచికి పట్టం కట్టాలని మే 13న జరిగే ఎన్నికల్లో ఆళ్లగడ్డ తెదేపా అభ్యర్థి భూమా అఖిలప్రియ ను, నంద్యాల పార్లమెంటు టిడిపి అభ్యర్థి బైరెడ్డి శబరిలకు సైకిల్ గుర్తు పై రెండు ఓట్లు వేసి గెలిపించాలన్నారు. ఈ ప్రజా గళం కార్యక్రమంలో లింగందిన్నె సర్పంచ్ ఇరిగెల విశ్వనాథరెడ్డి, ఇరిగెల సోదరులు రామచంద్రా రెడ్డి, టిడిపి జనసేన నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# ప్రజల కష్టాలు తీరాలంటే బాబు రావాలి

**- ధన బలంతో ఎమ్మిగనూరు ప్రజలను కొనాలని చూస్తున్నారు.. జాగ్రత్తగా ఉండాలి ..**
**- చేనేతలకు అండ తెలుగుదేశం.. - కూటమి పథకాలతో ప్రజలకు లబ్ధి**
**- ప్రచారంలో టీడీపీ అభ్యర్థి బీవీ, జనసేన ఇంఛార్జీ రేఖాగౌడ్**

**ఎమ్మిగనూరుటౌన్,మేజర్న్యూస్ :**గత ఐదేళ్లుగా ఎదుర్కొంటున్న ప్రజల కష్టాలు తీరాలంటే చంద్రబాబునాయుడు ముఖ్యమంత్రి కావాలనిటీడీపీఅభ్యర్థిబీవీ.జయనాగేశ్వరరెడ్డి అన్నారు.ఆదివారం పట్టణం లోని వివర్స్ కాలనీలో ఏరియాలో జనసేన ఇంచార్జి రేఖాగౌడ్, బీజేపీ, టీడీపీ నాయకులతో కలిసి బీవీ ఇంటింటికి వెళ్లి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. టీడీపీ అధికారంలోకి రాగానే అభివృద్ధి, సంక్షేమ మే ధ్యేయంగా పాలన సాగుతుందని తెలిపారు. చంద్రబాబు ప్రకటించిన సూపర్ సిక్స్ పథకాలు అందరికీ చెరువు అవుతా యన్నారు. ఎమ్మిగనూరు పట్టణాన్ని మరింత అభివృద్ధి చేసే భాధ్యత తనదేన్నారు. ఈ రోజు ఎమ్మిగనూరులో వైసీపీ ధన బలంతో ఎమ్మిగనూరు ప్రజలను కొనాలని చూస్తున్నారని అది ఎవరితరం కాదన్నారు. వారితో జాగ్రత్తగా ఉండాలని.. సైకిల్ గుర్తుకు ఓటు వేసి అత్యంత మెజారిటీతో ఆశీర్వదించాలని కోరారు. ఎమ్మిగనూరులో చేనేత కార్మికులు వేల సంఖ్యలో ఉంటే వైసీపీ కేవలం దాదాపు 1300కి మాత్రమే నేతన్న నేస్తం ఇచ్చిందని, ఎన్నికలు వచ్చేసరికి వేల సంఖ్యలో చేనేతలు ఉన్నారని గొప్పలు చెప్పి కేవలం వారిని ఓటు బ్యాంకు గానే ఉపయోగించుకుంటున్నారని తెలిపారు. వైసీపీ షరతలు పెట్టి పెన్షన్లను తొలగించడం జరిగిందన్నారు. టీడీపీ మేనిఫెస్టోలో చేనేతలకు పవర్ లూమ్ 500 యూనిట్లు, 200 ఉచితంగా విద్యుత్ తో పాటు నేతన్న నేస్తం మెరుగ్గా అందిచడంతో పాటు 50 ఏళ్లకే 4 వేలు పెన్షన్ ఇస్తామన్నారు. అలాగే ఎమ్మిగనూరు చేనేత కార్మికులకు షెడ్లతోపాటు, టెక్స్ టైల్ పార్కును ఏర్పాటు చేస్తామని బీవీ హామీ ఇచ్చారు. ఎమ్మిగనూరు పట్టణంలో వైసీపీ ఐదేళ్లలో ఒక రోడ్డు కూడా సక్రమంగా వేయలేదని విమర్శించా రు. టీడీపీ వేసిన రోడ్లు పైన వైసీపీ నాయకులునడుస్తున్నా రన్నారు. సీఎం జగన్ నవరత్నాల ప్లస్ అంటూ మరోసారి ప్రజలకు మోసం చేయడానికి వస్తున్నారని, టీడీపీ మేనిఫెస్టోతో వైసీపీ మేనిఫెస్టో అవుట్ అయిందని విమర్శిం చారు. ఎమ్మిగనూరులో వైసీపీని సాగనంపెందుకు ప్రజలంతా సిద్ధంగా ఉన్నారన్నారు. ఈ కార్యక్రమంలో టీడీపీ, జనసేన, బీజేపీ నాయకులు, కౌన్సిలర్, వార్డు ఇంచార్జిలు తదితరులు పాల్గొన్నారు.



ప్రచారంలో టీడీపీ అభ్యర్థి బీవీ, జనసేన ఇంచార్జ్ రేఖాగౌడ్

సూర్య

సోమవారం | 06 మే 2024

# పోస్టల్ బ్యాలెట్లు సద్వినియోగం చేసుకోండి

## దరఖాస్తు చేసుకున్న అందరికి పోస్టల్ బ్యాలెట్ – కలెక్టర్ కె.శ్రీనివాసులు

**నంద్యాల అర్బన్, మేజర్‌న్యూస్ :** ఈ నెల 6,7,8వ తేదీల్లో జిల్లాలోని అన్ని నియోజకవర్గాల్లో ఎన్నికల విధులు నిర్వహించే సిబ్బందికి ఎక్కడైతే ట్రైనింగ్ నిర్వహిస్తున్నారో అక్కడే ఓటు హక్కు వినియోగించుకునేలా ఫెసిలిటేషన్ సెంటర్ ఏర్పాటు చేసినట్లు నంద్యాల జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి డా.కె.శ్రీనివాసులు ఒక ప్రకటనలో తెలిపారు. ఎన్నికల పోలింగ్ విధుల్లో పాల్గొంటున్న ప్రిసైడింగ్ అధికారులు, సహాయ ప్రిసైడింగ్ అధికారులు, తదితర అధికారులు, సిబ్బందికి ధరఖాస్తు చేసుకున్న వారందరికి పోస్టల్ బ్యాలెట్ల సౌకర్యం కల్పించడం జరిగిందన్నారు. జిల్లాలో మొత్తం 17,939 మంది పోస్టల్ బ్యాలెట్ల ఓటర్లు ఉన్నారని అన్నారు. వీరిలో వివిధ శాఖలకు సంబంధించిన ఉద్యోగులు ఉన్నారని తెలిపారు. హోం ఓటింగ్‌కు సంబంధించి 85 సంవత్సరాలు పైబడిన వయో వృద్ధులు, విభిన్న ప్రతిభావంతులు ధరఖాస్తు చేసుకున్న వారు సంబంధిత వ్యక్తులు శనివారం నిర్వహించిన హోం ఓటింగ్ ప్రక్రియలో పాల్గొన్న విషయం రాజకీయ పార్టీలు గమనించాలని అన్నారు. ఇతర విభాగాలకు చెందిన సిబ్బంది ఎక్కడ పని చేస్తున్నారో ఫారం–12డి ఇచ్చిన రిటర్నింగ్ అధికారి ప్రాంతంలోనే పోస్టల్ బ్యాలెట్ సదుపాయాన్ని వినియోగించుకోవాలని అన్నారు. ఇతర ప్రాంతాల్లో ఉన్న సిబ్బందికి డ్యూటీ ఆర్డర్ ఉండి ఫారం–12డి ఇవ్వకపోతే ఈ నెల 8వ తేదీన ఆయా ప్రాంతాలకు వెళ్లి పోస్టల్ బ్యాలెట్ వేసుకునే సౌకర్యం కల్పించామని అన్నారు. ఎన్నికల విధుల ఆర్డర్ ఉండి ఇంకా ఫారం–12డి తీసుకోని ఉద్యోగులు సంబంధిత రిటర్నింగ్ అధికారి కార్యాలయంలో ఫారం–12డి తీసుకొని పోస్టల్ బ్యాలెట్ ఉపయోగించుకోవచ్చని తెలిపారు. పోస్టల్ బ్యాలెట్ కోసం ఏర్పాటు చేసిన ప్రత్యేక ఆళ్లగడ్డ నియోజకవర్గం కేంద్రంలో వైపిపిఎం హైస్కూల్, జూనియర్ కళాశాల, నంద్యాల నియోజకవర్గంలో గిరినాధ్ సెంటర్‌లోని ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాల, బనగానపల్లె నియోజకవర్గంలో ప్రభుత్వ జూనియర్ కళాశాల, నందికొట్కూరు నియోజకవర్గంలో జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాల, డోన్ నియోజకవర్గంలో జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాల, శ్రీశైలం నియోజకవర్గంలో ప్రభుత్వ బాలుర ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన ఫెసిలిటేషన్ పోస్టల్ బ్యాలెట్ వినియోగించుకోవాలని అన్నారు. పాణ్యం, గడివేముల మండలాలకు సంబంధించి అక్కడ ఎన్నికలు విధులు నిర్వహిస్తున్న సిబ్బంది మొదట ఎక్కడ శిక్షణ పొందారో ఆ ప్రాంతాల్లోని రిటర్నింగ్ అధికారి కార్యాలయంలో పోస్టల్ బ్యాలెట్ సదుపాయాన్ని వినియోగించుకోవాలని అన్నారు.

# గ్రామాల అభివృద్ధి టీడీపీతోనే సాధ్యం



ఎన్నికల ప్రచారం నిర్వహిస్తున్న టీడీపీ ఇంచార్జీ

**ఆస్పరి, మేజర్‌న్యూస్ :** రాష్ట్రంలో గ్రామాల అభివృద్ధి చెందాలంటే తెలుగుదేశం పార్టీ అధికారంలో ఉన్నప్పుడే అభివృద్ధి చెందుతాయని టీడీపీ ఇంచార్జీ అమరేష్ గౌడ్, మాజీ ఎంపిపి కృష్ణ యాదవ్‌లు పేర్కొన్నారు. ఆదివారం ఆస్పరి మండల పరిధిలోని హరిగేరి, శంకరబండ, చిరుమాన్ దొడ్డి, చిగిళి గ్రామాల్లో తెలుగుదేశం పార్టీ అభ్యర్థి వీరభద్ర గౌడ్ ఆదేశాల మేరకు ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, ఆలూరు నియోజకవర్గం ఎమ్మెల్యే అభ్యర్థిగా వీరభద్రగౌడ్ ఎన్నికైతే ఆలూరు ప్రాంతం అభివృద్ధి పరుగులు తీస్తుందన్నారు. గ్రామాల్లో వీరభద్రగౌడ్‌ను కర్నూలు పార్లమెంట్ అభ్యర్థిగా పంచలింగాల నాగరాజుకు సైకిల్ గుర్తుకు ఓటేసి గెలిపించాలని ఓటర్లను కోరారు. ఈ కార్యక్రమంలో బిజెపి మండల కన్వీనర్ వెంకట్రాముడు, జనసేన నాయకులు అరవింద్, టీడీపీ నాయకులు సుదర్శన్, మహానంది, శేషాద్రి, గోవిందు, శేషిరెడ్డి, ముత్యాలరెడ్డి, చిగిళి రామచంద్రరెడ్డి, రామదాసు, ఎంపిటీసీ రహీంతుల్లా, లక్ష్మన్న, తదితరులు పాల్గొన్నారు.

# ప్రకృతి వ్యవసాయంతో నేలను కాపాడుకుందాం

## – ప్రకృతి వ్యవసాయ జిల్లా ప్రాజెక్టు మేనేజర్ చంద్రశేఖర్

**కర్నూలు నగరం, మేజర్‌న్యూస్:** ప్రకృతి వ్యవసాయ పద్ధతులు పాటించి నేలను కలుషితం కాకుండా భవిష్యత్తు తరాలకు స్థిరమైన, సుస్థిరమైన సజీవ వనరుగా నేతలను భవిష్యత్తు తరాలకు అందించడం మన బాధ్యత అని ప్రకృతి వ్యవసాయ జిల్లా ప్రాజెక్టు మేనేజర్ చంద్రశేఖర్ అన్నారు. ఆదివారం నగరంలోని ఏడీఏ కార్యాలయంలో వ్యవసాయ డిప్లొమా కోర్సు చేస్తున్న అభ్యర్థులకు రిటైర్డ్ జేడీఏ జయచంద్ర ఆధ్వర్యంలో శిక్షణ ఇచ్చారు. ప్రకృతి వ్యవసాయం చేయడం వల్ల కలిగే ప్రయోజనాలను వివరించారు. ప్రకృతి వ్యవసాయ పద్ధతులు పాటించడం ద్వారా భూమిలోని సూక్ష్మజీవుల వైవిధ్యం పెరుగుతుందన్నారు. రైతులు తప్పక ప్రకృతి వ్యవసాయం చేయాలన్నారు. అనంతరం వివిధ కాషాయాల తయారీపై అవగాహన కల్పించారు.



మాట్లాడుతున్న చంద్రశేఖర్

జగన్‌ని నమ్మి ఓటు వేస్తే..

# మీ ఆస్తులన్నీ తాకట్టులోకే : కోట్ల సుజాతమ్మ

## నల్లమేకలపల్లెలో కోట్ల సుజాతమ్మకు జన నీరాజనం



ఎన్నికల ప్రచారంలో పాల్గొన్న కోట్ల సుజాతమ్మ

**ప్యాపిలి, మేజర్‌న్యూస్‌:** జగన్‌ను నమ్మి మరోసారి ఓటు వేస్తే మీ ఆస్తులన్నీ తాకట్టులోకి వెళ్ళిపోతాయని, ఇప్పటికే పాలన చేతకాక రాష్ట్రాన్ని తాకట్టు పెట్టేశాడని మాజీ ఎమ్మెల్యే కోట్ల సుజాతమ్మ అన్నారు. ఆదివారం మండల పరిధిలోని ప్యాపిలి, నల్లమేకలపల్లె గ్రామాల్లో రాష్ట్ర కార్యదర్శి వై.నాగేశ్వరరావుయాదవ్, మార్కెట్‌యార్డు చైర్మన్ రాజా నారాయణమూర్తి, మాజీ ఎంపిపి తొప్పెల శ్రీనివాసులు, గడ్డం అంకిరెడ్డి, గొల్ల రామ్మోహన్‌యాదవ్, నడిగడ్డ నాగేంద్ర, చల్లా వీరాంజినేయులుల ఆధ్వర్యంలో కోట్ల సుజాతమ్మ బాబుష్యూరిటీ.... భవిష్యత్తుకు గ్యారంటీ కార్యక్రమాన్ని నిర్వహించారు. అదేవిధంగా నల్లమేకలపల్లె మాజీ సర్పంచ్ తమ్మినేటి నరసింహులు, రాజశేఖర్, బట్టసత్యంల ఆధ్వర్యంలో కోట్ల సుజాతమ్మకు ఘన స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో సీనియర్ టిడిపి నాయకులు లక్కసాగరం లక్ష్మిరెడ్డి, కోట్లశ్రీనాథ్‌రెడ్డి, ఎద్దులదొడ్డి ప్రభాకర్‌రెడ్డి, చంద్రపల్లి ఆచారి, టిడిపి మండల అధ్యక్షుడు గండికోట రామసుబ్బయ్య, ఎర్రగుంట్లపల్లె బత్తుల రమేష్‌రెడ్డి, ఖాజాపీరా, మెట్టుపల్లి సుదర్శన్, గుడిపాడు వెంకటరెడ్డి, గండికోట పెద్ద రామాంజినేయులు,కొంగనపల్లి మధు, చల్లా అనుదీప్, తొప్పెల శివ, ఆర్.కృష్ణమోహన్, సప్తశైల సతీష్, ప్రిన్సిపాల్ మధు, నల్లమేకలపల్లె రాజశేఖర్, పోతుదొడ్డి పుల్లారెడ్డి, జక్కసానికుంట్ల జయరాముడు, మహేష్‌యాదవ్, ఆదిరెడ్డి,, బీజేపి కేసి.మద్దిలేటి, బోయిన్‌చెరువుపల్లి కృష్ణయ్య, తొప్పెల వెంకటేష్, చిన్నపూదిళ్ళ రమేష్‌గౌడ్, పుల్లాసి శివ, రాజా రవి, ఆర్.మల్లికార్జున, బ్యాంక్ శీను, సీబిల్లి రంగన్న, బర్మా శ్రీధర్, పూజారి శివకిషోర్, కుక్కల వెంకటేష్, జింకల గోపాల్, ఎస్‌కె.వలి, కుమార్‌గౌడ్, పెద్దపూదిళ్ళ సంజీవరెడ్డి, సందీప్, పుల్లయ్య, జనసేన చంద్ర, సునీల్ కార్యకర్తలు పాల్గొన్నారు.

# వైసీపీ ఎమ్మెల్యే అభ్యర్థిని గెలిపించండి



ఎన్నికల ప్రచారం నిర్వహిస్తున్న మాజీ ఎంపిపి

**పత్తికొండ టౌన్, మేజర్ న్యూస్ :** 2024 సార్వత్రిక ఎన్నికల్లో వైసీపీ ఎమ్మెల్యే అభ్యర్థి శ్రీదేవిని గెలిపించాలని మాజీ ఎంపిపి నాగరత్నమ్మ పేర్కొన్నారు. ఆదివారం మండల పరిధిలోని రామచంద్రపురం గ్రామంలో మాజీ సర్పంచు సోమశేఖర్ ఆధ్వర్యంలో ఇంటింటికెళ్ళి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, వైసీపీ పాలనలో ఎమ్మెల్యే నియోజకవర్గంలో అభివృద్ధి చేశారన్నారు. మరోసారి ఎమ్మెల్యే అభ్యర్థిగా శ్రీదేవిని, ఎంపి అభ్యర్థి బి.వై రామయ్యలకు ఫ్యాన్ గుర్తులకు ఓటేసి గెలిపించాలని ప్రజలను కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి నారాయణదాస్, పత్తికొండ సర్పంచు కొమ్ము దీపిక, శ్రీరంగడు, దామోదాచారాచారి, శ్రీకాంత్‌రెడ్డి, చంద్రన్న, తదితరులు పాల్గొన్నారు.



వైకాపాలో చేరిన రిటైర్డ్ విఆర్ఓ రమణారెడ్డి

# వైకాపాలో చేరిన రిటైర్డ్ విఆర్ఓ రమణారెడ్డి

**వెల్దుర్తిరూరల్, మేజర్‌న్యూస్‌ :** సార్వత్రిక ఎన్నికల ప్రచారంలో భాగంగా ఆదివారం మండల పరిధిలోని గోవర్ధనగిరి గ్రామానికి వచ్చిన పత్తికొండ నియోజకవర్గ వైకాపా యువనేత కంగాటి రామ్మోహన్‌రెడ్డి సమక్షంలో గ్రామానికి చెందిన రిటైర్డ్ విఆర్ఓ రమణారెడ్డితోపాటు గోపిరెడ్డి, శ్రీనాథ్‌రెడ్డిలు వైకాపాలో చేరారు. అనంతరం వారు మాట్లాడుతూ ఎమ్మెల్యే కంగాటి శ్రీదేవమ్మ గెలుపుకు అన్ని విధాలుగా కృషి చేస్తామన్నారు.

సంక్షేమం కావాలంటే

# టీడీపీకి ఓటు వెయ్యండి : కాతా రమేష్‌రెడ్డి



ఇంటింటికి తిరుగుతూ పథకాలూటీడీపీ మ్యానిఫెస్టోను వివరిస్తున్న రామచంద్రారెడ్డి



టీడీపీ పార్టీలోకి ఆహ్వానిస్తున్న మాండ్ర శివానందరెడ్డి

**మిద్దూరు, మేజర్‌న్యూస్ :** మండలంలోని బీసీ కాలనీ, పింజరిపేటలలో ఇంటింటికి తిరుగుతూ అభివృద్ధి జరగాలంటే టీడీపీతోనే సాధ్యమని కాతా రామచంద్రారెడ్డి అన్నారు. రాష్ట్రంలో ధర్మానికి, అధార్మానికి మధ్య జరిగే యుద్ధంలో టీడీపీని గెలిపించుకుంటే మన ఆస్థులకు రక్షణ ఉంటుందని జగన్ 2023లో ల్యాండ్ టైట్లింగ్ యాక్టును అమలు చేసి ఎన్నికల ముందు విడుదల చేశారు. వైసీపీ వస్తే ఆస్థులకు రక్షణ ఉండదు. టీడీపీ అధికారంలోకి వచ్చిన వెంటనే ల్యామడ్ టైట్లింగ్ ఆక్టును రద్దు చేస్తారని హామీ ఇచ్చారు. రాష్ట్రంలో సంక్షేమ రాజ్యం కావాలంటే టీడీపి మ్యానిఫెస్టోలో సూపర్‌సిక్స్ పథకాలను ఇంటింటికి వివరిస్తూ టీడీపీకి ఓటు వెయ్యాలని బ్యాలెట్ నమూనాను చూపిస్తూ ప్రజలకు అవగాహన తీసుకొచ్చారు. తెలుగుదేశం పార్టీ అభ్యర్థి అయిన గిత్తా జయసూర్యకు సైకిల్ గుర్తుపై ఓటు వేసి గెలిపించుకొని యువతకు ఉద్యోగాలు కావాలంటే తెలుగుదేశం పార్టీ దిక్కు అని జగన్ ప్రభుత్వం రెండు లక్షల ఉద్యోగాలు ఇప్పిస్తామని నిరుద్యోగులను మోసం చేశారని చదువుకునే యువత తెలుగుదేశం పార్టీకి బాసటగా నిలవాలని ఆయన కోరారు. అలాగే టీడీపీని గెలిపించుకుంటే అలగనూరు రిజర్వాయరును పూర్తి చేస్తామని మిద్దూరు మండలం లిఫ్ట ఇరిగేషన్ తీసుకొచ్చి మిద్దూరు మండలాన్ని సస్యశామలం చేస్తామని హామి ఇచ్చారు. ఇంటింటికి తిరుగుతూ ఎంపీ అభ్యర్థి బైరెడ్డి శబరికి ఒక ఓటు, ఎమ్మెల్యే అభ్యర్థి గిత్తా జయసూర్యకు ఒక ఓటు సైకిల్ గుర్తుపై ఓటు వేసి గెలిపించుకోవాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో కాతా మోహన్‌రెడ్డి, కాతా విష్ణువర్ధన్ రెడ్డి, బన్నూరు శ్రీనివాస్‌రెడ్డి, యరబం హరిసర్వోత్తమ రెడ్డి, గోపాల్ యాదవ్, యువజన విభాగం మండల నాయకుడు యరబం ప్రమోద్‌రెడ్డి, గట్టు రవి, పుల్లన్న, కిష్టమ్మగారి రవి, మద్దిలేటి, బీసన్న, మధు, శ్రీను, నాగప్ప పోగులమద్దిలేటి, తదితర బీసి యువకులు పాల్గోన్నారు.

**– టీడీపీలో చేరిక**

మండలంలోని రోళ్ళపాడు గ్రామంలో వైసీపీ సీనియర్ నాయకుడు డాక్టర్ పేరెడ్డి ప్రభాకర్‌రెడ్డి వైసీపీని వీడి మాండ్ర శివానందరెడ్డి సమక్షంలో టీడీపీ మండల కన్వీనర్ కాతా రమేష్‌రెడ్డి రోళ్ళపాడు మాజీ సర్పంచ్ రామ స్వామిరెడ్డి వాళ్ళ సమక్షంలో పేరెడ్డి ప్రభాకర్‌రెడ్డి టీడీపీలో చేరారు. ఆయనకు పసుపు కండువా వేసి పార్టీ లోకి మాండ్ర ఆహ్వానించారు. పార్టీలో సముచిత స్థానం కల్పిస్తామని టీడీపీ అభ్యర్థి అయిన గిత్తా జయసూర్య గెలుపుకు కృషి చేస్తానని పేరెడ్డి ప్రభాకరరెడ్డి హామీ ఇచ్చారు. మండల కన్వీనర్ కాతా రమేష్‌రెడ్డి, నాగలూటి టీడీపీ సీనియర్ నాయకుడు సంపంగి రవీంద్రబాబు తదితర కార్యకర్తలు, నాయకులు పాల్గొన్నారు.

## కొత్తూరు సుబ్బరాయున్ని సందర్శించిన జడ్జి



**పాణ్యం, మేజర్ న్యూస్:** ప్రముఖ శైవ క్షేత్రం పాణ్యం మండలం, కొత్తూరు గ్రామంలో వెలసిన శ్రీ సుబ్రహ్మణ్యేశ్వర స్వామి దేవస్థానమును నంద్యాల జిల్లా సీనియర్ సివిల్ జడ్జి రాధా రాణి ఆదివారం సందర్శించారు. ఈ సందర్భంగా ఆలయ ఈవో ఎం. రామక్రిష్ణ, అర్చకులు నారాయణ స్వామి, సురేష్ శర్మ, ఆలయ సిబ్బంది, ఆలయ మర్యాదలతో స్వాగతం పలికి శ్రీ స్వామి వారికి అభిషేకములు, అర్చనలు, విశేష పూజలు, నిర్వహించారు. అనంతరం ఆశీర్వాద మండపము నందు శాలువాలు, పూలమాలలు, శేష వస్త్రములతో ఘనంగా సన్మానించి ప్రసాదము వితరణ చేశారు.

### అన్ని వర్గాల సంక్షేమం

## చంద్రబాబుతోనే సాధ్యం : కోట్ల చిత్రమ్మ



**బేతంచెర్ల మేజర్ న్యూస్ :** అన్ని వర్గాల సంక్షేమం, రాష్ట్ర అభివృద్ధి మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు తోనే సాధ్యమని డోన్ టిడిపి అభ్యర్థి కోట్ల జయసూర్య ప్రకాష్ రెడ్డి కుమార్తె కోట్ల చిత్రమ్మ అన్నారు. ఆదివారం మండల పరిధిలోని గోరుమానుకొండ తండా గ్రామంలో బాబు స్యూరిటీ భవిష్యత్ గ్యారెంటీ కార్యక్రమం నిర్వహించారు. కోట్ల చిత్రమ్మ రాకకు గ్రామ నాయకులు ఎస్టీ సెల్ రాష్ట్ర కార్యదర్శి రవీంద్ర నాయక్ ఆధ్వర్యంలో ప్రజలు పూల మాలలతో ఘన స్వాగతం పలికారు. అనంతరం ఇంటింటికి వెళ్లి ప్రచారంలో తెలుగుదేశం పార్టీ ప్రవేశపెట్టిన సూపర్ సిక్స్ పథకాలు మహా శక్తి పథకం నెలకు రూ.15 వేలు ,రైతులకు ఏడాదికి రూ. 20 వేలు,తల్లికి వందనం15 వేలు,దీప పథకం కింద ఏడాదికి 3 సిలిండర్లు,బీసీల రక్షణ చట్టం,నిరుద్యోగ భృతి 3 వేలు,మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం,ఇంటింటికి మంచినీరు కలిపిస్తామని అన్ని వర్గాల ప్రజలకు ఉపయోగపడతాయని అన్నారు.వచ్చే ఎన్నికల్లో కేంద్ర మాజీమంత్రి వర్యులు డోన్ టిడిపి అభ్యర్థి కోట్ల జయసూర్య ప్రకాష్ రెడ్డిని, ఎంపీ అభ్యర్థి బైరెడ్డి శభరిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ,మీ అమూల్యమైన ఓటును సైకిల్ గుర్తుపై వేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ ఉన్నాం ఎల్లనాగయ్య, బుగ్గన మాధవి రెడ్డి, తిరుమలేష్ చౌదరి, ఉన్నాం సుధాకర్,గ్రామ నాయకులు విజయ్ నాయక్, గౌతమ్ నాయక్, పట్టాభి నాయక్, లోకేష్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## ఎస్సీ, ఎస్టీ సబ్‌ప్లాన్ నిధులను మింగేసిన సైకో వైఎస్ జగన్

### ఫ్యాన్ గుర్తు వద్దు.. సైకిల్ గుర్తే ముద్దు...

### ఎమ్మార్పీఎస్ నాయకులు నాగేష్



**కోడుమూరు, మేజర్‌న్యూస్:** పాదయాత్ర సందర్భంగా వైఎస్ జగన్ ఒక్కసారి అవకాశాన్ని ఇవ్వండని అడిగితే ఓట్లు వేసి గెలిపిస్తే అధికారం దక్కించుకున్న ఐదేళ్ల కాలంలో వైయస్ జగన్ యస్సి,యస్టిలను విస్మరించారని ఎమ్మార్పీఎస్ నాయకులు విమర్శించారు. ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మందకృష్ణ మాదిగ రాష్ట్రంలో చంద్రబాబు నాయుడు కు మద్దతునిస్తుండడంతో ఎమ్మార్పీఎస్ నాయకులు కోడుమూరు నియోజకవర్గంలో అభ్యర్థి బొగ్గుల దస్తగిరి కి మద్దతుగా ఆదివారం ప్రచారం నిర్వహించారు. మండలంలోని చిల్లబండ, ఎర్రదొడ్డి, గోరంట్ల, అనుగొండ గ్రామాలలో ఇంటింటి ప్రచారం నిర్వహిస్తూ యస్సి,యస్టిల కలిసి ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంఆర్పిఎస్ నాయకులు నాగేష్ మాట్లాడుతూ వైయస్ జగన్ ముఖ్యమంత్రి అయ్యాక ఐదేళ్ల పరిపాలనలో ఎస్సీ ఎస్టీ సప్లై నిధులను దారి మళ్ళించారని, దాని కారణంగా రాష్ట్రంలో ఎస్సీ ఎస్టీలు మరో 35 ఏళ్లు వెనకబడ్డారని విమర్శించారు. వైసీపీ ప్రభుత్వంలో ఎస్సీ ఎస్టీల అభివృద్ధి శూన్యమని అన్నారు. ఎస్సీ ఎస్టీలు అభివృద్ధి పరచాలంటే ఎస్సీ ఎస్టీ సప్లై నిధులను సక్రమంగా అమలు చేసే చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రి కావాలని వారు తెలిపారు. టిడిపి అబ్యర్థి బొగ్గుల దస్తగిరి మన సామాజిక వర్గానికి చెందిన వారిని, మన నియోజకవర్గానికి చెందిన లోకల్ వ్యక్తి , మనలో ఒకడుగా ఉంటూ, రైతు కుటుంబం నుంచి వచ్చిన బొగ్గుల దస్తగిరిని గెలిపించుకోవాల్సిన బాధ్యత మనందరి పైన ఉందని వారు తెలియజేశారు. వైసీపీ అభ్యర్థి మన సామాజిక వర్గానికి చెందిన వ్యక్తి కాదని, మన కర్నూలు జిల్లాకే కాదు, నియోజకవర్గానికి సంబంధించిన వ్యక్తి కాదని, ఏసీ రూముల్లో కూర్చునే కార్పొరేట్ నాయకుడని అటువంటి వారి మాటలు నమ్మి ఫ్యాన్ గుర్తుకు ఓట్లు వేస్తే మన చేత్తో మన గొంతు నొక్కేసుకున్నట్లేనని వారు చెప్పారు. ఎస్సీ ఎస్టీ ల బతుకులు బాగుపడాలంటే రాష్ట్రంలో చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రి చేసుకోవాలని, కోడుమూరులో బొగ్గుల దస్తగిరిని సైకిల్ గుర్తుపై ఓట్లు వేసి వేయించి గెలిపించుకోవాలని వారు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మత్తయ్య, వెంకటేష్, సిద్దన్న, రాజు పాల్గొన్నారు.

## జగనన్న చేసిన అభివృద్ధిని చూసి ఓటు వేయండి : కాటసాని



**పాణ్యం, మేజర్ న్యూస్ :** జగనన్న చేసిన అభివృద్ధిని చూసి ప్రజలు వైసీపీకి ఓట్లు వేయాలని పాణ్యం వైసీపీ ఎమ్మెల్యే అభ్యర్థి కాటసాని రాంభూపాల్ రెడ్డి అన్నారు. ఆదివారం పాణ్యం లో రోడ్ షో ప్రచారం నిర్వహించారు. వైసిపి ప్రభుత్వానికి అభివృద్ధి, సంక్షేమం రెండు కళ్ళు లాంటివి అన్నారు. పేదల కందే సంక్షేమ పథకాలు డైరెక్ట్ గా ప్రజలకే చేరుతున్నాయి అన్నారు. జగనన్న ఇచ్చే సంక్షేమ పథకాలు ప్రతి ఇల్లు లబ్ధి పొందిందన్నారు. టిడిపి ప్రభుత్వం ఇచ్చే అమలు కాని హామీలను ప్రజలు నమ్మొద్దు అన్నారు. వైసిపి ప్రభుత్వంలో ప్రతి గ్రామంలో సచివాలయాలు, రైతు భరోసా కేంద్రాలు, హెల్త్ క్లినిక్ సెంటర్లు ఏర్పాటు చేయడం వల్ల గ్రామాలు అభివృద్ధి చెందాయి అన్నారు. కాబట్టి ప్రజలు వైసిపి ప్రభుత్వం చేసిన మంచి పనులు దృష్టిలో ఉంచుకొని జరగబోయే ఎన్నికలలో పాణ్యం ఎమ్మెల్యే అభ్యర్థి కాటసాని రాంభూపాల్ రెడ్డి, నంద్యాల ఎంపీ అభ్యర్థి పోచ బ్రహ్మానందం రెడ్డి లకు ఫ్యాన్ గుర్తుకు రెండు ఓట్లు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ పల్లవి, ఉప సర్పంచ్ పాలం చంద్రశేఖర్ రెడ్డి, ఎంపీపీ హుస్సేన్ బి, జడ్పిటిసి సరళమ్మ, మాజీ జెడ్పిటిసి సూర్యనారాయణ రెడ్డి, మాజీ ఎంపీపీ వెంకటేశ్వర్లు, మండల వైసీపీ నాయకులు పీవీ బద్రీనాథ్ రావు, కరుణాకర్ రెడ్డి, నారాయణస్వామి,బాబు, రాజా, బాబి, తదితరులు పాల్గొన్నారు.

# పేదల పక్షాన నిలిచింది జగనన్న

– మరోసారి పేదల ప్రభుత్వాన్ని గెలిపించండి

– నాగిని రవిసింగారెడ్డి



ఎన్నికల ప్రచారం నిర్వహిస్తున్న ధరణిరెడ్డి చిత్రంలో నాగినిరెడ్డి

**నంద్యాల అర్బన్, మేజర్‌న్యూస్ :** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర పేదల పక్షాన నిలిచింది జగనన్న మాత్రమేనని నంద్యాల వైసీపీ ఎమ్మెల్యే అభ్యర్థి శిల్పా రవిచంద్రకిషోర్‌రెడ్డి సతీమణి నాగిని రవిసింగారెడ్డి అన్నారు. మరోసారి పేదల ప్రభుత్వాన్ని గెలిపించాలని కోరారు. ఆదివారం నంద్యాల మున్సిపాలిటీ పరిధిలోని 22వ వార్డు క్రాంతి నగర్‌లో కౌన్సిలర్ చంద్రశేఖర్‌రెడ్డి ఆధ్వర్యంలో నాగిని రవిసింగారెడ్డి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. వార్డులో ఆమెకు అడుగడుగునా ప్రజలు ఘన స్వాగతం పలికారు. వైసీపీ ప్రభుత్వంలో చేపట్టిన సంక్షేమాభివృద్ధి, నంద్యాలలో శిల్పా రవి చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాల కరపత్రాలను ప్రజలకు అందించారు. ఆమె మాట్లాడుతూ పేదల జీవితాలలో వెలుగులు నింపేందుకు పేదల పక్షాన నిలిచిన జగన్‌ను మరోసారి గెలిపించాలన్నారు. సంక్షేమ పథకాల కొనసాగింపు జరగాలంటే వైసీపీకి పట్టం కట్టాలన్నారు. టీడీపీ నాయకులు సూపర్ సిక్స్ పథకాలు కాపీ కొట్టారని ప్రజలు ఇది గమనించాలని కోరారు. సాధ్యం కాని వాటిని చేస్తామని నమ్మించడానికి ప్రయత్నిస్తున్నారని, వారి మోసపు మాటలను నమ్మవద్దని అన్నారు. ఈ కార్యక్రమంలో చంద్రశేఖర్, రామసుబ్బారెడ్డి, అడ్వకేట్ మాధవరెడ్డి, కీర్తి, శంకర్‌రెడ్డి, రవీంద్రనాథ్, తదితర వైసీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

### పేదల సంక్షేమానికి పెద్ద పీఠ : ఎమ్మెల్యే శిల్పా రవి

వైసీపీ ప్రభుత్వం పేదల సంక్షేమానికి పెద్ద పీఠ వేసిందని నంద్యాల ఎమ్మెల్యే శిల్పా రవిచంద్రకిషోర్‌రెడ్డి అన్నారు. ఆదివారం మాజీ ఏపీపీఎస్సీ సభ్యులు, మున్సిపల్ మాజీ చైర్మెన్ డా.సౌమాన్ ఆధ్వర్యంలో 1వ వార్డు పివి నగర్‌కు చెందిన మాజీ కౌన్సిలర్ కుమారుడు, 2019 ఎన్నికల్లో స్వతంత్ర అభ్యర్థిగా పోటీ చేసిన రవికుమార్ తన కుటుంబ సభ్యులు, మిత్ర బృందంతో పెద్ద ఎత్తున ఎమ్మెల్యే శిల్పా రవిచంద్రకిషోర్‌రెడ్డి సమక్ష్యంలో వైసీపీలో చేరారు. వీరందరికి వైసీపీ కండువా కప్పి పార్టీలోకి



మాట్లాడుతున్న ఎమ్మెల్యే

ఆహ్వానించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ మరోసారి జగనన్న ముఖ్యమంత్రి అయితే పేద బ్రతుకులు మరింత అభివృద్ధి చెందుతాయన్నారు. వైసీపీ హయాంలో హరిజనవాడ, పివి నగర్‌ను ఎంతో అభివృద్ధి చేశామన్నారు. ఇళ్ల స్థలాలు కేటాయించి ఇళ్లు కట్టుకునేందుకు ప్రభుత్వం, ఆర్డిటి సంస్థ నుంచి మరికొంత నిధులు కేటాయించి సహకరించామన్నారు. ఎన్నికలకు కేవలం వారం రోజులు మాత్రమే ఉందని, ప్రతిఒక్కరు వైసీపీ గెలుపు కోసం కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ పెద్దమాతంగి కన్నమ్మ, పెద్దమాతంగి శ్రీనివాసులు, మహేష్, రామసుబ్బయ్య,



పార్టీలో చేరిన దృశ్యం

రవిబాబు, బ్రహ్మయ్య, నరేష్, తదితరులు పాల్గొన్నారు.

### వైసీపీకి అండగా నిలుస్తున్న ప్రజలు : ఎమ్మెల్యే రవి

నంద్యాలలో వైసీపీకి ప్రజలు అండగగా నిలుస్తున్నారని ఎమ్మెల్యే శిల్పా రవి అన్నారు. 37వ వార్డు నందమూరినగర్‌కు చెందిన 200 మంది టీడీపీని వీడి వైసీపీలో చేరారు. వైసీపీ నాయకులు జయప్రకాశ్‌రెడ్డి, ఫారూక్ ఆధ్వర్యంలో పార్టీ కండువా కప్పి ఆహ్వానించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ పార్టీలో చేరిన వారికి గుర్తింపు నిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో జావీద్, ఇమ్రాన్, మస్తాన్, ఇలియాస్, చాంద్, నవాజ్, సర్దార్, నబీరసూల్, ఫారూక్ తదితరులు పాల్గొన్నారు.



ఎమ్మెల్యే శిల్పా, డా. సౌమాన్‌లను సన్మానిస్తున్న దృశ్యం

### అవినీతికి తావు లేకుండా పథకాలు అందిస్తాం : ఎమ్మెల్యే రవి

నంద్యాలలో అవినీతికి తావు లేకుండా ప్రభుత్వ పథకాలను అందిస్తామని శిల్పా రవి అన్నారు. ఆదివారం సాయంత్రం 21వ వార్డుకు నూనెపల్లె, హరిజనవాడకు చెందిన 30కుటుంబాలు టీడీపీని వీడి వైసీపీలో చేరారు. మాజీ కౌన్సిలర్ అనిల్ అమృతరాజ్, శ్రీనుల ఆధ్వర్యంలో పార్టీలో చేరిన వారికి కండువా కప్పి ఆహ్వానించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ జగనన్న అభివృద్ధి సంక్షేమాన్ని చూసి పార్టీలోకి స్వచ్ఛందంగా వచ్చి చేరుతున్నారన్నారు. ఈ కార్యక్రమంలో విజయబాబు, శ్రీనివాసులు, విశ్వనాథ్, యూసుఫ్, దీపక్, తిరుమలయ్య తదితరులు పాల్గొన్నారు.



అవకాశం ఇవ్వండి..

# ఎమ్మిగనూరును సంపూర్ణాభివృద్ధి చేస్తా

★ జగనన్న ఆశయ సాధనలో నా పయనం ఉంటుంది
★ పేదలను ఆదుకోవడమే ప్రధాన లక్ష్యం
★ శివారు కాలనీల రూపురేఖలు మార్చేస్తా
★ ఎమ్మిగనూరు, నందవరం రోడ్డు షోలో బుట్టా రేణుక, బివై



**ఎమ్మిగనూరు ప్రతినిధి, మేజర్‌న్యూస్ :** ఒక్క అవకాశం అందించండి.. అభివృద్ధి అంటే ఎమ్మిగనూరు ప్రజలకు చేసి చూపుతా.. నా ముందున్న లక్ష్యం చేనేతపురి ప్రజల సంకల్పం లో బాగంగా యువతకు ఉద్యోగ అవకాశాలు అందేలా చిన్నతరహా పరిశ్రమలు తీసుకురావడానికి కృషి చేస్తా.. పేదల కుటుంబాలను ఆదుకుంటా..శివారు కాలనీలను రూపురేఖలు మార్చేస్తా.. అంటూ బుట్టా రేణుక ఎమ్మిగనూరు , నందవరం ప్రజలకు హామీల వర్షం కురిపించారు. ఆదివారం ఎమ్మిగనూరు పట్టణంతో పాటు మండల కేంద్రం నందవరంలో రోడ్డుషో నిర్వహించారు. ఓవ శాంతి కూడలి నుండి ప్రదాన రహదారుల మీదుగా జరిగిన ఎన్నికల రోడ్డుషోకు ప్రజలు బ్రహ్మరథం పట్టారు.అనంతరం సోమప్ప కూడలిలో జరిగిన సభను ఉద్దేశించి మాట్లాడుతూ జగనన్న ఆశయసాదనలో తన పయణం కొనసాగుతుందన్నారు. పేద కుటుంబాలకు తాను వెన్నంటి ఉంటాన న్నారు. పట్టణంతో పాటు ప్రతి పల్లెలో తాగునీటి కస్టాలు తీర్చడం జరుగుతుందన్నారు. ఇక్కడ మన ఎమ్మెల్యే ఎర్రకోట సహకారంతో మీ ముందుకు వచ్చి జగనన్న ఆశీర్వాదంతో ఎమ్మెల్యే అభ్యర్థిగా నిలిచారు.. ఇక మీ అందరి ఆశీస్సులు తనపై ఉంచాలని కోరారు.. ముఖ్యమంత్రిగా చంద్రబాబు 14 చెయ్యని సంక్షేమం జగనన్నతో సాద్యం అయ్యిందన్నారు. మన ముందున్న ఎన్నికల్లో గెలవాలని అమలుకు నోచుకోని హామీలతో మీముందుకు వస్తున్న కూటమి నేతల మాటలు నమ్మకండి ..చెప్పింది చేసే మన జగనన్న కోసం రెండు ఓట్లు ఫ్యాన్‌కు బటన్ నొక్కండి ఈ నెల 13వ తేదిన అధికారంలోకి వచ్చిన వెంటనే నవరత్నాలు -02 తో మరోమారు సంక్షేమం అందుతుందన్నారు.

ఇక్కడ సాగునీటి ప్రాజక్టులు వచ్చాయన్నా, పూర్తి అయ్యాయి అన్నా అది మన రాజన్న ప్రభుత్వంలోనే కాని ఏనాడు కూడా చంద్రబాబు రైతుల గురించి ఆలోచించిన పాపాన పోలేదన్నారు. రైతు భాందవునిగా ఇక్కడి అన్నదాతలను ఆదుకున్నది మాత్రం చెన్నకేశవరెడ్డికే దక్కుతుందన్నారు. అదేబాటలో రైతాంగాన్ని సాగునీటి ప్రాజెక్టులతో ఆదుకుంటా అన్నారు.

**జగనన్నను మరోమారు ముఖ్యమంత్రి చేసుకుందాం : ఎర్రకోట**

రాష్ట్రంలో మరోమారు సంక్షేమం, అభివృద్ధి అనేది రెండు కళ్ల సిద్దాంతో పాలన అందాలంటే మరోమారు మనం జగనన్నను ముఖ్యమంత్రి చేసుకోవడం మన ముందున్న ప్రదాన కర్తవ్యం అని ఎర్రకోట జగన్మోహన్‌రెడ్డి



పిలుపునిచ్చారు. ఎమ్మిగనూరు, నందవరం రోడ్డుషోలో అయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మన ముందున్న ఎన్నికల్లో ఎర్రకోట చెన్నకేశవరెడ్డి సహకారంతో మన అభ్యర్థిగా ఎమ్మిగనూరు నుండి బుట్టారేణుక మ్మను జగనన్నకు గెలిపించి కానుకగా పంపాలని తెలిపారు.

**జిత్తులమారి చంద్రబాబు మోసాలకు బలి కావద్దు : బిఆర్**

ఎన్నికల ముందు జిత్తుమారి నక్కలా ఓట్లు దండుకుని అధికారంలోకి వచ్చాక పేదలతో ఆడుకునే చంద్రబాబు మాటలు నమ్మకండి.. అయన చేసిన మోసాలు గమనించి జగనన్నకు మరోమారు అవకాశం ఇవ్వండి సంక్షేమం అదేవిదంగా నేరుగా దోపిడికి గురికాకుండా చేరడం జరుగుతుందన్నారు. చంద్రబాబు ప్రజలను దోచుకునే 14 ఏళ్లు ఏ ఒక్క హామీలను నెవేర్చలేక పోయ్యారన్నది గుర్తుంచుకుని తీర్పునివ్వండి అన్నారు. జగనన్న మీ మీద ఉన్న నమ్మకంతో పొత్తులతో కలిసి రాతేదన్నారు. మంచి చేసిఏఉంటేనే ఓటు అడగుతున్నా అన్నారు.. చంద్రబాబులా కూటమి కట్టి మోసాల పాలన చెయ్యలేనన్నరు ఇవ్వని గుర్తు పెట్టుకుని మన బుట్టా రేణుకమ్మను, బివై రామయ్యను గెలిపించాలన్నారు.

# సీఎం జగనన్నతోనే ప్రజా సంక్షేమ పాలన

**– ఎమ్మెల్యే శ్రీదేవమ్మ కోడలు రమ్యారెడ్డి**

**తుగ్గలి, మేజర్‌న్యూస్:** రాష్ట్రంలో పేదరిక నిర్మూలన లక్ష్యంగా ప్రజా సంక్షేమ పాలన సాగిస్తున్న సీఎం వైఎస్.జగన్‌మోహన్‌రెడ్డి ప్రభుత్వాన్ని మరోసారి ఆదరించాలని పత్తికొండ ఎమ్మెల్యే వైసీపీ అభ్యర్థి శ్రీదేవమ్మ కోడలు రమ్యారెడ్డి అన్నారు. ఆదివారం మండలంలోని బాటతాండ, సూరతాండ, ఉప్పర్లపల్లె గ్రామాల్లో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. స్థానిక నాయకులు జిట్టా నగేష్‌యాదవ్, సర్పంచ్ ప్రభాకర్‌రెడ్డి, సర్పంచ్ రామాంజనేయులు, భీమానాయక్, రామునాయక్ రమ్యారెడ్డికి ఘనస్వాగతం పలికారు. అనంతరం రమ్యారెడ్డి ఇంటింటికి వెళ్లి 13న జరిగే ఎన్నికల్లో ఫ్యాన్ గుర్తుకు ఓటర్లు ఓటు వేసి గెలిపించాలని కోరారు. చంద్రబాబు విడుదల చేసిన మేనిఫెస్టో వల్ల ప్రజలకు వచ్చే లాభం ఏమీ లేదన్నారు. గతంలో ఇచ్చిన ఎన్నికల మేనిఫెస్టోను అమలు చేయకుండా ఇప్పుడు కొత్త మేనిఫెస్టోను ప్రవేశపెట్టి ప్రజలను మోసం చేసేందుకు ప్రయత్నం చేస్తున్నారని ఆరోపించారు. వచ్చే ఎన్నికల్లో వైసీపీని ప్రజలు ఆదరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో వైసీపీ నాయకులు పెండేకల్లు భాస్కర్‌రెడ్డి, తుగ్గలి శ్రీనివాసరెడ్డి, తుగ్గలి మోహన్‌రెడ్డి, రాతన మోహన్‌రెడ్డి, తుగ్గలి చంద్రశేఖర్‌రెడ్డి, మాజీ సర్పంచ్ సునిత, రాంపురం గోవిందరాజులు, ఓబులేసు, సయ్యద్‌హుసేన్‌బాష, సర్పంచ్ సలహాదారులు బాబునాయక్, రామునాయక్, గిరిజన నాయకులు పాల్గొన్నారు.



ఎన్నికల ప్రచారం నిర్వహిస్తున్న రమ్యారెడ్డి

# తండ్రి కోసం తనయుడి ప్రచారం

**– ఇంటింటికి తిరిగి ప్రచారం చేస్తున్న కాటసాని శివనరసింహారెడ్డి**



5కెఎన్ఎల్7: ఎన్నికల ప్రచారం నిర్వహిస్తున్న కాటసాని శివనరసింహారెడ్డి

**కల్లూరు, మేజర్‌న్యూస్:** తండ్రి గెలుపు కోసం తనయుడు మండుటెండలను సైతం లెక్క చేయకుండా ప్రచారం నిర్వహిస్తున్నారు. పాణ్యం నియోజకవర్గ వైసీపీ ఎమ్మెల్యే అభ్యర్థి కాటసాని రాంభూపాల్‌రెడ్డి తనయుడు, వైసీపీ యువనేత కాటసాని శివనరసింహారెడ్డి కల్లూరు అర్బన్ పరిధిలోని ప్రతి వార్డులో తిరుగుతూ ఎన్నికల ప్రచారం నిర్వహిస్తున్నారు. ఆదివారం కల్లూరు అర్బన్ పరిధిలోని 28వవార్డు తిరుమలగిరిలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఇంటింటికి వెళ్లి ఫ్యాన్ గుర్తుకు ఓటు వేసి, వేయించాలని ప్రజలను కోరారు. వార్డులో ఆయనకు ప్రజల నుంచి ఘనస్వాగతం లభించింది. సీఎంగా వై.ఎస్.జగన్‌ను, ఎమ్మెల్యే కాటసాని రాంభూపాల్‌రెడ్డిని మరోసారి గెలిపించుకుందామన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు ప్రజాప్రతినిధులు, వైసీపీ నాయకులు, కార్యకర్తుల పాల్గొన్నారు.



కాటసాని శివనరసింహారెడ్డికి ఘనస్వాగతం పలుకుతున్న దృశ్యం

# ఫరూక్‌నగర్‌ను మరింత అభివృద్ధి చేస్తాం : ఫిరోజ్

**నంద్యాల అర్బన్, మేజర్‌న్యూస్ :** నంద్యాలలోని ఫరూక్‌నగర్‌ను మరింత అభివృద్ధికి కృషి చేస్తామని టీడీపీ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్ఎండి ఫిరోజ్ అన్నారు. నంద్యాల 7వ వార్డు ఫరూక్ నగర్ టీడీపీ ఇన్‌చార్జ్ సైలాబ్ ఆధ్వర్యంలో వార్డుకు చెందిన వైసీపీ నాయకులు కరీముల్లా, లతీఫ్, మహమ్మద్‌లతో పాటు దాదాపు 50 వైసీపీ కుటుంబాలు టీడీపీలో చేరారు. చంద్రబాబు నాయుడు మేనిఫెస్టోలో తెలిపిన పథకాలకు ఆకర్షితులై నంద్యాల జిల్లా టీడీపీ ప్రధాన కార్యదర్శి ఎన్ఎండి ఫిరోజ్ సమక్ష్యంలో టీడీపీ చేరారు. ఫిరోజ్ మాట్లాడుతూ ఫరూక్ నగర్‌కు చెందిన కరీముల్లా తన మిత్ర బృందంతో టీడీపీలో చేరడం సంతోషంగా ఉందన్నారు. టీడీపీ హయాంలో ఫరూక్ నగర్‌ను అన్ని విధాలుగా అభివృద్ధి చేశామని అన్నారు. వైసీపీ పాలనలో నంద్యాలలో ఒక్క అభివృద్ధి జరుగలేదని అన్నారు. ఈ కార్యక్రమంలో నంద్యాల పట్టణ టీడీపీ అధ్యక్షులు ఖలీల్, తదితరులు పాల్గొన్నారు.



ఫిరోజ్‌ను సన్మానిస్తున్న కరీముల్లా

# మోడీ నిరంకుశ పాలనకు చరమగీతం పాడుదాం

**– కర్నూలు పార్లమెంటు కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థి లక్కీటు పీజీ రాంపుల్లయ్యయాదవ్**

**కర్నూలు క్రైమ్, మేజర్‌న్యూస్:** ఈ ఎన్నికల్లో మోడీ నిరంకుశ పాలనకు చరమగీతం పాడుదామని, ప్రాంతీయ పార్టీతో అభివృద్ధి జరగదని, రాష్ట్రాభివృద్ధి కాంగ్రెస్‌తోనే సాధ్యమని కర్నూలు పార్లమెంటు కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థి లక్కీటు పీజీ రాంపుల్లయ్యయాదవ్ అన్నారు. ఆదివారం నగరంలోని 50, 51వవార్డుల్లో ఆయన కర్నూలు అసెంబ్లీ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి షేక్‌జిలానీబాషతో కలిసి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఇంటింటికి వెళ్లి హస్తం గుర్తుకు ఓటు వేసి వేయించాలని ఓటర్లను కోరారు. ప్రధాని మోడీ పదేళ్లలో చేసిన అభివృద్ధి ఏమీ లేదన్నారు. ప్రభుత్వ రంగ సంస్థలను ప్రైవేటు పరం చేయడం దారుణమన్నారు. అంబానీ, ఆదానీలకు దేశ సంపదను దోచిపెడుతున్నారని ఆరోపించారు. వచ్చే సార్వత్రిక ఎన్నికల్లో ప్రజలు బీజేపీని తరిమికొట్టాలన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు సత్యనారాయణగుప్త, వెంకటసుజాత, లోకనాథ్‌యాదవ్, ప్రదీప్‌యాదవ్, షేక్‌మాలిక్‌బాష పాల్గొన్నారు.



ఎన్నికల ప్రచారం నిర్వహిస్తున్న పీజీ రాంపుల్లయ్యయాదవ్

# నాయకులను తయారు చేసే కర్మాగారం టీడీపీ

**– మాజీ మంత్రి ఫరూక్**



మాట్లాడుతున్న ఫరూక్ చిత్రంలో శ్యామసుందర్‌లాల్

**నంద్యాల, మేజర్‌న్యూస్ బ్యూరో :** నాయకులను తయారు చేసే కర్మాగారం తెలుగుదేశం పార్టీ అని మాజీ మంత్రి ఫరూక్ అన్నారు. నంద్యాలలో వైసీపీ నేతల భూ కబ్జాలు, రెవెన్యూ అక్రమాలపై విచారణ జరిపిస్తానని వెల్లడించారు. నంద్యాలలో అభివృద్ధికి బాటలు వేస్తానన్నారు. ప్రజాగళంలో భాగంగా ఆయన మాజీ ఎమ్మెల్యే భూమా బ్రహ్మానందరెడ్డితో కలసి ఆదివారం 12వ వార్డు కౌన్సిలర్ ఖండే శ్యామ్‌సుందర్ లాల్ ఆధ్వర్యంలో ఎన్నికల ప్రచారంలో పాల్గొన్నారు. మారుతి టౌన్ షిప్, బాలాజీ కాంప్లెక్స్‌లో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో శాంతి భద్రతలు క్షీణించాయన్నారు. చంద్రబాబు అంటే అసాంఘిక శక్తులకు హడల్ అన్నారు. రాబోయే ఎన్నికల్లో ప్రజా ప్రభుత్వం అధికారంలోకి వస్తుందన్నారు. రాష్ట్రం గంజాయి హబ్‌గా మారిందన్నారు. నాసిరకం మందుల అమ్మకాలు పెరిగాయన్నారు. తెలంగాణాకు ఇద్దరు సీఎంలను టీడీపీ ఇచ్చిందని గుర్తు చేశారు. వైసీపీలో 30 శాతం టీడీపీ వారేనన్నారు. జీవో నెంబర్ 77లో పిజి, స్కూల్ రీయంబర్స్‌మెంట్ రద్దు చేసి ఇబ్బంది పెడుతున్నారని, పాత రీయంబర్స్‌మెంట్‌ను తెస్తామని ప్రకటించారు. నంద్యాలలో అభివృద్ధి చేసే బాధ్యతను తీసుకుంటానన్నారు. మంచి నీటి సమస్య, రోడ్డు సమస్య, కాల్వల సమస్యలను పరిష్కరిస్తానన్నారు. నంద్యాలను నందనవనంగా తీర్చిదిద్దుతామన్నారు. భూమా బ్రహ్మానందరెడ్డి మాట్లాడుతూ ప్రజా మేనిఫెస్టో ప్రజల్లోకి వెళ్లిపోయిందన్నారు. వైసీపీ ప్రభుత్వాన్ని కూల్చేందుకు ప్రజలు సిద్ధంగా ఉన్నారన్నారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎండి ఫాజిల్, ఆనంద్ గురూజీ, కొట్టాల శివనాగిరెడ్డి, జహీర్, డా. రవికృష్ణ, శ్యామసుందర్ గుప్తా, శ్రీనివాసులు, శేఖర్, నాగరాజు, రవికుమార్, మారుతి కుమార్, నరేష్ , అరవింద ప్రసాద్, బీజేపీ నాయకులు మేడా మురళీధర్, కశెట్టి చంద్రశేఖర్, చంద్రమౌళి, జయాకర్, జాకీర్, బాష, తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్రం బాగుండాలంటే.. బాబు రావాలి...

## కోట్ల జయసూర్యప్రకాశ్‌రెడ్డి

- కోట్లతో కలిసి ప్రచారంలో పాల్గొన్న కేఈ.ప్రభాకర్, ధర్మారం మన్నె సుబ్బారెడ్డిలు
- కోట్లకు బ్రహ్మరథం పట్టిన గ్రామాల ప్రజలు

**డోన్, మేజర్‌న్యూస్ :** రాష్ట్రం బాగుండాలంటే చంద్రబాబు ముఖ్యమంత్రి కావాలని, సూపర్ సిక్స్ పథకాలతోనే రాష్ట్రాభివృద్ధి సాధ్యమని కూటమి ఎమ్మెల్యే అభ్యర్థి కోట్ల జయసూర్యప్రకాశ్‌రెడ్డి అన్నారు. ఆదివారం మండల పరిధిలోని వలసల, గోసానిపల్లె, చింతలపేట, కొచ్చెర్వు గ్రామాలలో మాజీ మంత్రి కేఈ.ప్రభాకర్, టిడిపి రాష్ట్ర కార్యనిర్వహక కార్యదర్శి ధర్మారం మన్నె సుబ్బారెడ్డిలతో కలిసి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. గ్రామాలకు వచ్చిన నాయకులకు ఆయా గ్రామాల ప్రజలు బ్రహ్మరథం పట్టారు. ఈ సందర్భంగా కోట్ల జయసూర్య ప్రకాశ్‌రెడ్డి మాట్లాడుతూ గడిచిన ఐదు సంవత్సరాల కాలంలో పేద ప్రజలను దోపిడి చేసి, దాచుకొని విలాసవంతమైన భవనాలను నిర్మించుకున్నారన్నారు. మద్యం, ఇసుకలో వచ్చిన ఆదాయాన్ని ఎన్నికల్లో ఖర్చు పెట్టాలని చూస్తున్న జగన్‌ను ప్రజలు ఓటుతో బుద్ధిచెప్పి, టిడిపి పార్టీకి మద్దతు ఇవ్వాలని ప్రజలను కోరారు. డోన్ నియోజకవర్గంలో మంత్రి బుగ్గన అనుచరవర్గం చేస్తున్న అరాచకాలపై ప్రజలు ఓటుతో సమాధానం చెప్పాలన్నారు. గ్రామాలలో మంచినీటి సమస్య అధికంగా ఉందని, మంత్రి బుగ్గన అభివృద్ధి చేశారని చెబుతున్నారే కాని, ఎక్కడ చేశారో గ్రామాల వైపు చూస్తూ తెలుస్తుందన్నారు. డ్వాక్రా సంఘాల వడ్డీ మాఫీ చేస్తామని చెప్పి, వడ్డీ రుణమాఫీ చేయకుండా దోచుకున్నారని మహిళలకు తెలియజేశారు. టిడిపి అధికారంలోకి వచ్చిన వెంటనే మహిళల రుణాలపై వడ్డీని తిరిగి చెల్లిస్తామన్నారు. మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ప్రవేశపెట్టిన సూపర్ సిక్స్ పథకాలు ప్రతి పేద కుటుంబానికి అందించే బాధ్యత తీసుకుంటానని హామిచ్చారు. డోన్, బేతంచెర్లలో మైనింగ్ వ్యాపారులపై మంత్రి బుగ్గన కక్ష్యకట్టి వారిపై వేసిన పన్నుల భారాన్ని తగ్గించి వారిని ఆదుకుంటామని హామిచ్చారు. డోన్, ప్యాపిలి మండలాలను కరువు మండలాలుగా ప్రకటించి, రైతులను ఆదుకుంటామన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి వలసల రామకృష్ణ, టిడిపి మండల అధ్యక్షులు సలీంద్ర శ్రీనివాసులుయాదవ్, మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ టిఈ.కేశన్నగౌడ్, ఓబులాపురం శేషిరెడ్డి, కమలాపురం గ్రామ సర్పంచ్ రేగటి అర్జున్‌రెడ్డి, మల్కాపురం టిడిపి సీనియర్ నాయకులు పెద్ద తిమ్మయ్య, ఎమ్మార్పిఎస్ నాయకులు గుండాల ఈశ్వరయ్యమాదిగ, ఎస్సిసెల్ టిడిపి అధికార ప్రతినిధి గంధం శ్రీనివాసులు, ఉంగరానిగుండ్ల మాజీ సర్పంచ్ రాముడు, వలసల సుధాకర్, వలసల బాలుడు, ఎం.మద్దయ్య, సుధాకర్‌రెడ్డి, గోసానిపల్లె మాజీ సర్పంచ్ శ్రీరాములు, మల్లయ్య, కొచ్చెర్వు గోరంట్ల మల్లికార్జున, గోరంట్ల అశోక్, ఎల్ఐసి శ్రీరాములు, కొచ్చెర్వు రామాంజినేయులు, వినోద్, పాల కిట్టు, సుదర్శన్, చిక్కుడు శ్రీనివాసులు, మాధవకృష్ణ తదితరులు పాల్గొన్నారు.



ఎన్నికల ప్రచారంలో పాల్గొన్న కోట్ల, కేఈ, ధర్మారం మన్నె సుబ్బారెడ్డి



పార్టీలో చేరిన కార్యకర్తలతో మాజీ ఎమ్మెల్యే బీసీ

## వైసీపీని వీడి టీడీపీలో చేరిన కలుగొట్ల వాసులు

**బనగానపల్లెమేజర్,న్యూస్:** బనగానపల్లె తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో కోవెలకుంట్ల మండలం కలుగొట్ల గ్రామానికి చెందిన వైసీపీ నాయకులు ఆ పార్టీని వీడి టీడీపీలో చేరారు. గంగుల చంద్రశేఖర్ రెడ్డి, బాల సేఖర్, భూపాల్, బాలయ్య, బాల హుసేని, వెంకట సుబ్బయ్య, రమణయ్య, దొరస్వామి బంగారయ్య, చాకలి సుబ్బరామయ్య, వెంకట సుబ్బయ్య, తదితర 40 కుటుంబాలు వైసీపీని వీడి టీడీపీలో చేరారు. వారికి బనగానపల్లె మాజీ ఎమ్మెల్యే బీసీ జనార్థన్ రెడ్డి పార్టీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. రాబోయే ఎన్నికల్లో ముఖ్యమంత్రిగా చంద్రబాబునాయుడిని గెలపించుకోవాలని ఆయన సూచించారు.

## ల్యాండ్ టైటిలింగ్ యాక్టుతో పేదల పొలాలకు రక్షణ కరువు



సమావేశంలో మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్యే బీసీ

**బనగానపల్లెమేజర్,న్యూస్:** ల్యాండ్ టైటిలింగ్ యాక్టుతో పేదల పొలాలకు రక్షణ కరువైందని వాటిని లాక్కొనే ఉద్దేశమే ఈ యాక్టు అని బనగానపల్లె మాజీ ఎమ్మెల్యే బీసీ జనార్థన్ రెడ్డి అన్నారు. ప్రజాగళం కార్యక్రమంలో భాగంగా ఆదివారంనాడు ఎర్రగుడి, హుసేనాపురం , యనకండ్ల గ్రామాల్లో ఆయన పర్యటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అభివృద్ధి గురించి మాట్లాడే అర్హత వైసీపీ నాయకులకు లేదని ఎర్రగుడి గ్రామంలో టీడీపీ హయాంలో 1కోటి5లక్షలతో సీసీ రోడ్లు వేస్తే వైసీపీ కేవలం 10లక్షలతో సీసీ రోడ్డు వేశారని గ్రామాల్లో కనీసం వీధి దీపాలు కూడా లేవన్నారు. అంతేకాక స్థానిక సర్పంచ్‌ను అనేక ఇబ్బందులకు గురి చేశారని తెలిపారు. తాను సొంత నిధులతో వాటర్‌ప్లాంట్ నిర్మిస్తే దానిని కూడా నిరుపయోగంగా మిగిల్చారని ఆయన విమర్శించారు. నవరత్నాల పేరుతో నవ మోసాలు చేశారన్నారు. తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వస్తే దీపం పథకం కింద ప్రతి కుటుంబానికి ఏడాదికి 3 గ్యాస్ సిలిండర్లు, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం కల్పిస్తామని ప్రతి ఒక్కరూ తెలుగుదేశం పార్టీకి ఓటు వేసి గెలిపించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో ఎర్రగుడి గ్రామ సర్పంచ్ దోనపాటి వరలక్ష్మి, గ్రామ టీడీపీ నాయకులు దోనపాటి భాస్కర్ రెడ్డి, తదితర టీడీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## టీజీ భరత్ ఎమ్మెల్యే అవ్వబోతున్నారు

### శాసనమండలి మాజీ చైర్మెన్ ఎంఏ.షరీఫ్

**కర్నూలు, మేజర్‌న్యూస్‌ప్రతినిధి:** కర్నూలు నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ అభ్యర్థి టీజీ భరత్ రానున్న ఎన్నికల్లో గెలిచి ఎమ్మెల్యే అవ్వబోతున్నారని శాసనమండలి మాజీ చైర్మన్ ఎంఏ.షరీఫ్ అన్నారు. ఆదివారం నగరంలోని టీజీ భరత్ కార్యాలయంలో బండిమెట్ట ప్రాంతానికి చెందిన యువకులు వైసీపీని వీడి తెలుగుదేశం పార్టీలో చేరారు. శాసనమండలి మాజీ చైర్మన్ షరీఫ్, టీజీ భరత్‌లు యువకులకు కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. అనంతరం షరీఫ్ మాట్లాడతూ వైసీపీ చేసిన అభివృద్ధి ఏమీ లేదని, అందుకే 4శాతం రిజర్వేషన్లు తీసేస్తారని బీజేపీని అడ్డం పెట్టుకొని ఓట్లు కొల్లగొట్టలరని చూస్తోందని మండిపడ్డారు. 4శాతం రిజర్వేషన్ల గురించి ముస్లింలు ఆందోళన చెందాల్సిన అవసరమే లేదన్నారు. తాము రాష్ట్ర అభివృద్ధి కోసమే బీజేపీతో పొత్తు పెట్టుకున్నట్లు స్పష్టం చేశారు. ఏపీ రూ.10లక్షల కోట్ల అప్పుల్లో ఉందన్నారు. రాష్ట్రానికి ఆదాయం రావలాంటే చంద్రబాబు ముఖ్యమంత్రి అవ్వాల్సిన అవసరం ఉందన్నారు. ఆయన నాయకత్వంలోనే రాష్ట్రానికి పరిశ్రమలు, ఐటీ కంపెనీలు పెట్టేందుకు పెట్టుబడిదారులు ముందుకు వస్తారని తెలిపారు. ఏపీకి రాజధాని లేదని, చంద్రబాబు ఉంటే అమరావతి నిర్మాణం పూర్తయ్యేదని పేర్కొన్నారు. 125నుంచి 130సీట్లతో తాము గెలవబోతున్నట్లు షరీఫ్ చెప్పారు. కర్నూలులో ముస్లింలు ఎక్కువగా ఉన్నారని, టీడీపీలో చేరిన ప్రతి ఒక్కరూ వీధివీధికి వెళ్లి ప్రజలకు వాస్తవాలు చెప్పి చైతన్యం తీసుకరావాలన్నారు. టీజీ భరత్‌ను భారీ మెజార్టీతో గెలిపించాలని ఆయన కోరారు.

### గ్యారెంటీ లేనిది జగన్ ప్రభుత్వం..

## భవిష్యత్తుకు గ్యారెంటీ టీడీపీ ప్రభుత్వం

★ హెబ్బటం గ్రామం ప్రచారంలో తిక్కారెడ్డి, వీరభద్రగౌడ



తిక్కారెడ్డి,వీరభద్రగౌడలను ఘనంగా సత్కరించిన నాయకులు కార్యాకర్తలు

**హొళగుంద,మేజర్‌న్యూస్ :** ఐదేళ్ళ పాలించిన జగన్ ప్రభుత్వం రాష్ట్రంలో ఎక్కడ అభివృద్ధి చేయలేదని లక్షల కోట్ల అప్పులు చేసిందని గ్యారెంటీ లేనిది జగన్ ప్రభుత్వం అని.. ప్రతి ఒక్క పేదలకు సంక్షేమ పథకాలను అందించి రాష్ట్ర అన్నివిధాలుగా అభివృద్ధి చేసేది టీడీపీ నారాచంద్రబాబు ప్రభుత్వం అని టీడీపీ జిల్లా అధ్యక్షుడు తిక్కారెడ్డి,అభ్యర్థి వీరభద్రగౌడలు ప్రజలకు చెప్పారు.ఆదివారం మండల పరిధిలోని హెబ్బటం గ్రామంలో పర్యటించిన వారికి గ్రామ నాయకుడు వీరసేనరెడ్డి ఆధ్వర్యంలో డప్పులతో పెద్ద ఎత్తున భాణాలను పేల్చుతూ,బంతి పూలవర్షాలతో ఘన స్వాగతం పలికి బ్రహ్నరథం పట్టారు. గామ దేవత శ్రీ శక్తి సవారమ్మదేవిని పూజించారు.ఈ సందర్భంగా ప్రజలను ఉసద్దేశించి వారు ప్రశంగించారు.జగన్‌మోహన్‌రెడ్డి పాలనలో ఏమూలాన అభివృద్ధి జరగిందానని ప్రజలను ప్రశ్నించారు.ప్రజలకు త్రాగునీరు,రైతులకు సాగునీరు లేక అలాడుతున్నారని అన్నారు.భూ చట్టంతో జగన్ రైతులను నాశనం చేస్తునాడని విమర్శించారు. హొళగుంద, ధణాపురం రోడ్డు ఎంత అధ్వాన్నంగా ఉందో మీరే చూస్తున్నారని ఇదేనా వైసీపీ పాలన అంటూ ఎద్దేవా చేశారు.ఒక్క అవకాశం ఇచ్చి నన్ను ఎమ్మెల్యేగా గెలిపించండి అభివృద్ధి అంటే ఏలా ఉంటుందోనని మీకు చేసి చూపిస్తానంటు వీరభద్రగౌడ ప్రజలకు భరోసా ఇచ్చారు. వేదావతి ప్రాజేక్టును సాధించి ఈ ప్రాంత రైతులకు సాగునీటిని అందించడానికి కృషి చేస్తానాన్నరు.అనంతరం గ్రామంలో వీధుల వారిగా పర్యటించి ప్రచారం చేశారు.సైకిల్ గుర్తుకే ఓట్లు వేసి గెలిపిం చాలని ప్రార్థించారు. అనంతరం పెద్దగోనేహాల్, ఎండిహళ్లి, ఇంగళదహాల్, లింగంపల్లి,హొళగుందలో ప్రర్యటించి మమ్మరంగా ప్రచారం చేశారు. హెబ్బటం గ్రామంలో 20 కుటుంభాలు, పెద్దగోహాల్‌లో 150 కుటుంభాలు వైసీపీని వీడి టీడీపీలోకి చేరారు, వీరికి వీరభద్రగౌడ పార్టీ కండవాలను వేసి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యాక్రమంలో కన్వినర్ తిప్పయ్య, గ్రామ నాయకులు వీరసేనరెడ్డి, సిహెచ్,విష్ణువర్ధన్‌రెడ్డి, అయ్యాళప్ప, దేవిరెడ్డి, లక్ష్మిరెడ్డి, నరసప్ప, వన్నూరప్ప, డ్రైచర్ ఈరన్న ,పక్కిరప్ప, వెంకప్ప, గుబ్బల్లి లక్ష్మయ్య, విరుపాక్షి, శీను, ఈశ్వరప్ప, ఎల్లార్తి మల్లికార్జున, లక్ష్మికాంత్ గజ్జహళ్లి బోజ్జన్న, పంపాపతి, పూజారి రామలింగ, నబిరసూల్, వీరనాగప్ప, సుధాకర్, చంద్రన్న, గవిసిద్దప్ప, కార్యాకర్తలు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న అభ్యర్థి వీరభద్రగౌడ

### ఎన్ని జెండాలు ఏకమైనా జగనన్న జెండా ఒక్కటే..

## అజెండా ఒక్కటే : విరుపాక్షి



కమ్మరచేడులో ప్రచారంలో విరుపాక్షి,వైకుంఠం, ఏరూరు శేఖర్‌లు

**ఆలూరు, మేజర్‌న్యూస్ :** రాష్ట్రంలో ఎన్ని జెండాలు ఏకమైనా వైఎస్ జగనన్న జెండా,అజెండా ఒక్కటేనని ఆలూరు వైసీపీ ఎమ్మెల్యే అభ్యర్థి విరుపాక్షి అన్నారు.ఆది వారం ఆలూరు,ఆస్పరి మండలాల్లో వారు వైసీపీ నాయకులు వైకుంఠం మల్లికార్జున,సురేంద్ర రెడ్డి,శశికళ కృష్ణ మోహన్, జడ్పిటిసి ఏరూరు శేఖర్ విస్తృత ప్రచారం నిర్వహించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్రంలో జగనన్న ను దెబ్బతీయడానికి మూడు పార్టీల నేతలు ఒక్కటై య్యారని ఎన్ని జెండాలు కలిసినా జగనన్న గుండెను తాకాలంటే దమ్ము ఉండాలని అన్నారు. నాడు ఒకరిపై ఒకరు పోటీచేసిన ఇరు పార్టీల నాయకులు నేడు నన్ను ఓడించేందుకు ఏకమైయ్యారని అన్నారు. ఆస్పరి మండలంలో అన్నిగ్రామలకు రోడ్లు, తాగునీటి సౌకర్యం కల్పిస్తామని విద్య,వైద్యం వసతులను కల్పిస్తానని హామీ ఇచ్చారు.కార్యక్రమంలోవైసిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



కైరుప్పలలో ప్రచారం నిర్వహిస్తున్న విరుపాక్షి



ఎన్నికల ప్రచారం నిర్వహిస్తున్న దృశ్యం

### 34వ వార్డులో

## ఎన్నికల ప్రచారం

**కల్లూరు, మేజర్‌న్యూస్:** కల్లూరు అర్బన్ పరిధిలోని 34వవార్డు, 41వవార్డులలో ఆదివారం తెలుగుదేశం పార్టీ యువ నాయకుడు గౌరు జనార్ధన్‌రెడ్డి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. వచ్చే ఎన్నికల్లో పాణ్యం నియోజకవర్గ టీడీపీ ఎమ్మెల్యే అభ్యర్థి గౌరు చరితారెడ్డి, నంద్యాల పార్లమెంటు టీడీపీ ఎంపీ అభ్యర్థి బైరెడ్డి శబరిని భారీ మెజార్టీతో గెలిపించానలి ఆయన ప్రజలను కోరారు. ఈ కార్యక్రమంలో బీసీ సెల్ రాష్ట్ర కార్యదర్శి కాసాని మహేష్‌గౌడ్, తెలుగుయువత అధ్యక్షుడు జవ్వాజి గంగాధర్‌గౌడ్, ధనుంజయ, పీయూ మాదన్న, టీడీపీ, జనసేన కార్యకర్తలు పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదంలో తెలుగు పండితురాలు రచయిత్రి మృతి

- నివాళులు అర్పించిన బైరెడ్డి శబరి



రోడ్డు ప్రమాదంలో మృతిచెందిన భవాని లీలావతమ్మ (ఫైల్ ఫొటో)

**మహానంది, మేజర్‌న్యూస్:**

మహానంది మండలం తిమ్మాపురం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల లో సీనియర్ తెలుగు పండితురాలుగా పనిచేస్తున్న భవాని లీలావమ్మ (58) రోడ్డు ప్రమాదంలో మరణించారు. ఆదివారం తెలంగాణ రాష్ట్రంలోని జడ్చర్ల వద్ద లారీ ప్రమాదంలో ఈమె మృతి చెందినట్లు కుటుంబీకులు తెలిపారు. 2017 నుంచి జడ్‌పీటీసీ హైస్కూల్‌లో ఆమె విధులు నిర్వహిస్తున్నారు. ఈమె ఉపాధ్యాయురాలుగానే కాక ప్రముఖ రచయిత్రి గాను సాహిత్య ఉపన్యాసకురాలుగాను ప్రసిద్ధి గాంచిందని ఉపాధ్యాయులు పేర్కొన్నారు. పాఠశాలలో విద్యార్థులతో తెలుగు బోధనతో పాటు కవిత్వంపై కూడా విద్యార్థులకు నేర్పేవారని విద్యార్థి కళాకవనం అనే కవితను కూడా రాయించి ప్రచురించారన్నారు. ప్రముఖ ఆధ్యాత్మిక ప్రసంగీకుడు పద్మాకర రావు, రత్నాకర రావులతో ఘన సత్కారాలు అందుకున్నారన్నారు. జిల్లా స్థాయిలో ఉత్తమ ఉపాధ్యాయురాలుగా మూడు పర్యాయములు అవార్డులు అందుకున్నారన్నారు. ఈమె మృతిపట్ల మండలానికి చెందిన ప్రముఖులు నంద్యాల పార్లమెంట్ అభ్యర్థి బైరెడ్డి శబరిలు ఆమె మృతి తీరని లోటని ఆమెకు సంతాపం వ్యక్తం చేశారు.

## రోడ్డుకు అడ్డంగా నేలవాలిన భారీ వృక్షం

- రాకపోకలకు అంతరాయం



రోడ్డుకు అడ్డంగా నేలవాలిన భారీ వృక్షం

**మహానంది, మేజర్‌న్యూస్:**

మహానంది మండలం గోపవరం గ్రామ సమీపంలో నంద్యాల-గిద్దలూరు రహదారిపై భారీ వృక్షం నేల వాలింది. దీంతో రాకపోకలకు తీవ్ర అంతరాయం ఏర్పడింది. ఎండ వేడిమి అధికంగా ఉండడంతో ఈ భారీ వృక్షం సైతం నేలవాలినట్లు తెలుస్తోంది. ఆదివారం ఉదయం ఈ వృక్షం నేలవాలడంతో నంద్యాల-గిద్దలూరుకు వెళ్లే ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు.

## మహానంది క్షేత్రంలో నందీశ్వరునికి ఘనంగా అభిషేకం



మహానంది క్షేత్రంలో నందీశ్వరునికి అభిషేకం, పూజలు నిర్వహిస్తున్న దృశ్యాలు

**మహానంది, మేజర్‌న్యూస్:**

మహానంది పుణ్యక్షేత్రంలో వెలసిన మహానందీశ్వరుని వాహనమైన నందీశ్వరునికి అభిషేకాన్ని ఘనంగా నిర్వహించారు. ఆదివారం ప్రదోశకాల పూజలలో భాగంగా గణపతి పూజ, పుణ్యాహ వాచనం నిర్వహించి ప్రదోశ కాలంలో నందీశ్వరునికి వేద పండితులు రవిశంకర అవధాని, నాగేశ్వర శర్మల వేదమంత్రాలతో ప్రధాన అర్చకులు అర్జున శర్మ, అర్చకులు రాఘువ శర్మలతో పాటు భక్తులు అభిషేకాన్ని ఘనంగా నిర్వహించారు. అనంతరం స్వామివార్లకు పట్టు వస్త్రాలు సమర్పించి ప్రత్యేక అలంకారంతో భక్తులకు దర్శనం కల్పించారు.



మహానంది క్షేత్రంలో నందీశ్వరునికి అభిషేకం, పూజలు నిర్వహిస్తున్న దృశ్యాలు

## స్ట్రాంగ్ రూంలను పరిశీలించిన ఐఏఎస్ అధికారి పంకజ్ కుమార్

**డోన్‌రూరల్, మేజర్‌న్యూస్‌:**

మే13వ తేదిన జరగబోయే సార్వత్రిక ఎన్నికలలో భాగంగా పట్టణంలోని ప్రభుత్వ ఐటిఐ నందు ఏర్పాటు చేసిన ఈవిఎం, కంట్రోల్ యూనిట్స్, వివిప్యాట్స్ కమీషనింగ్ జరుగుతున్న ప్రక్రియను ఆదివారం ఐఏఎస్ అధికారి న్యూఢిల్లి క్యాడర్, జనరల్ అబ్జర్వర్ పంకజ్‌కుమార్ పరిశీలించారు. అనంతరం రిటర్నింగ్ అధికారి మహేశ్వరరెడ్డి ద్వారా స్ట్రాంగ్ రూంల గురించి వివరాలు అడిగి తెలుసుకున్నారు. వారి వెంట ఏఆర్ఓ మాధవకృష్ణారెడ్డి ఉన్నారు.



వివరాలను అడిగి తెలుసుకుంటున్న ఐఏఎస్ అధికారి పంకజ్‌కుమార్

## మందుబాబులకు ఇక్కట్లు

- రోడ్డుపై నిలిచి ఉన్న మందుబాబులు
- మధ్యాహనానికే మద్యం దుకాణాలు మూసివేత

**మిడ్తూరు, మేజర్‌న్యూస్ :**

మిడ్తూరు మండల కేంద్రంలో మందుబాబులకు ఇక్కట్లు తప్పవని పలువురు విమర్శిస్తున్నారు. మధ్యాహనానికే ప్రభుత్వ మద్యం దుకాణాలు మూతతో ఒకవైపు ఆన్‌లైన్ ట్రాన్స్‌ఆక్షన్ ఫోన్ పేద్వారా మద్యం అమ్ముతుండడంతో రోడ్లపై మందుబాబులు నిలిచియున్నారు. ఎన్నికల నోటిఫికేషన్ వచ్చిన తర్వాత కూడా యదేచ్ఛగా నాసిరకం బ్యాండ్లు మద్యాన్ని ప్రభుత్వం యదేచ్ఛగా ప్రభుత్వ దుకాణంలో సరఫరా చేస్తున్నారు. నాసిరకం మద్యానికి కూడా దుకాణాల వద్ద విచ్చలవిడిగా రోడ్లపై నిలుచుంటూ మందుబాబులు గొడవలకు దిగుతున్నారు. దీనిపై సెబ్ అధికారులు కాని, ఎక్సైజ్ అధికారులు కాని పట్టించుకోవడం లేదని మద్యం బాబులు విమర్శిస్తున్నారు.

ప్రభుత్వ మద్యం దుకాణాలలో అమ్మకాలు వైసీపీ నేతల కనుసన్నులలోనే నడుస్తున్నాయని పలువురు విమర్శిస్తున్నారు. పేరుకు ప్రభుత్వ మద్యం దుకాణాలు విక్రయాలు చేస్తు సూపించినప్పటికి దుకాణాలలో అమ్మే వారు దొడ్డి దారిలో అధికార పార్టి నాయకులకు వారే స్వయంగా రహస్య స్థావరాలకు చేరవేస్తున్నారని అన్నారు. మద్యం దుకాణాలలో పనిచేస్తున్న సిబ్బంది నియామకాలు అప్పట్లో వైసీపీ నాయకులే వారికి ఉద్యోగాలు ఇప్పించడంతో దీంతో ఉద్యోగాలు పొందిన సిబ్బంది విధేయత ప్రదర్శిస్తూ చేతి వాటం చూపిస్తున్నారు. ఈ విషయంపై పలువురు ఫిర్యాదు చేస్తున్న తెలిసీతెలియనట్లు అధికారులు కూడా మామూళ్లు తీసుకొని చూసి చూడనట్లు మిన్నంటుకున్నంటు ఉన్నారు. దీనిపై ఎలక్షన్ కమీషన్ వారు చర్య తీసుకోవాలని పలువురు ప్రజలు కోరుతున్నారు.



వైన్ షాపు వద్ద మందు కోసం గొడవ పడుతున్న దృశ్యం

## 6,7,8 తేదీలలో పోస్టల్ బ్యాలెట్‌ను సద్వినియోగం చేసుకోవాలి

**నంద్యాల కల్చరల్, మేజర్‌న్యూస్ :**

ఈనెల 6,7,8 తేదీలలో జిల్లాలోని అన్ని నియోజకవర్గాల్లో ఎన్నికల విధులు నిర్వహించే సిబ్బందికి ఎక్కడైతే శిక్షణ నిర్వహిస్తున్నారో అక్కడే ఓటు హక్కు వినియోగించుకొనేలా ఫెసిలిటేషన్ సెంటర్ ఏర్పాటు చేసినట్లు కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి డాక్టర్ శ్రీనివాసులు శనివారం రాత్రి ఒక ప్రకటనలో తెలిపారు. ఎన్నికల పోలింగ్ విధులలో పాల్గొంటున్న ప్రిసైడింగ్ అధికారులు, సహాయ ప్రిసైడింగ్ అధికారులు, ఓపీఓలు, మైక్రో అబ్జర్వర్లు తదితర దరఖాస్తు చేసుకున్న వారందరికీ పోస్టల్ బ్యాలెట్ సౌకర్యం కల్పించడం జరిగిందన్నారు. జిల్లాలో మొత్తం 17,939మంది పోస్టల్ బ్యాలెట్‌ల ఓటర్లు ఉన్నారన్నారు. ఇందులో ఆళ్ళగడ్డ నియోజకవర్గంలో 3,372, బనగానపల్లెలో 2,858, డోన్‌లో 1970, నందికొట్కూరులో 2,224, నంద్యాలలో 4800, శ్రీశైలంలో 2715మంది ఎన్నికల విధులు, అత్యవసర సేవలకు సంబంధించిన శాఖల ఉద్యోగులు ఉన్నారన్నారు. హోం ఓటింగ్ సంబంధించి 85 సంవత్సరాలు పైబడిన వయోవృద్దులు, విభిన్న ప్రతిభావంతులు ఎవరైతే దరఖాస్తు చేసుకున్నారో సంబంధిత వ్యక్తులు శనివారం నిర్వహించిన హోం ఓటింగ్ ప్రక్రియలో పాల్గొన్న విషయం రాజకీయ పార్టీలు గమనించాలన్నారు. ఎన్నికల విధులు నిర్వహించే సిబ్బందికి ఎక్కడైతే శిక్షణ నిర్వహిస్తున్నారో అక్కడే ఓటు హక్కు వినియోగించుకునేలా ఫెసిలిటేషన్ సెంటర్ ఏర్పాటు చేసినట్లు కలెక్టర్ తెలిపారు. ఇతర విభాగాలకు చెందిన సిబ్బంది ఎక్కడైతే పనిచేస్తూ ఫారం-12డి ఇచ్చిన రిటర్నింగ్ అధికారి ప్రాంతంలోనే పోస్టల్ బ్యాలెట్ సదుపాయాన్ని వినియోగించుకోవాలన్నారు. పోస్టల్ బ్యాలెట్ వినియోగం కోసం ఏర్పాటు చేసిన ప్రత్యేక ఫెసిలిటేషన్ సెంటర్లు ఇవే.

**ఆళ్ళగడ్డ అసెంబ్లీ నియోజకవర్గం** :వైపిపీఎం హైస్కూల్, జూనియర్ కళాశాల.

**నంద్యాల అసెంబ్లీ నియోజకవర్గం** :గిరినాథ్ సెంటర్‌లోని బాలికల ప్రభుత్వ జూనియర్ కళాశాల

**బనగానపల్లె అసెంబ్లీ నియోజకవర్గం** :ప్రభుత్వ జూనియర్ కళాశాల

నందికొట్కూరు అసెంబ్లీ నియోజకవర్గం :జడ్పీహెచ్‌ఎస్ బాలికల హైస్కూలు

**డోన్ అసెంబ్లీ నియోజకవర్గం** :జడ్పీహెచ్‌ఎస్ బాలుర హైస్కూలు

**శ్రీశైలం అసెంబ్లీ నియోజకవర్గం** :జడ్పీహెచ్‌ఎస్ బాలుర హైస్కూలు

పాణ్యం, గడివేముల మండలాలకు సంబంధించి అక్కడ ఎన్నికల విధులు నిర్వహిస్తున్న సిబ్బంది మొదట ఎక్కడ శిక్షణ పొందారో ఆయా ప్రాంతాల్లోని రిటర్నింగ్ అధికారి కార్యాలయంలో పోస్టల్ బ్యాలెట్ సదుపాయాన్ని వినియోగించుకోవాలని కలెక్టర్ ఒక ప్రకటనలో తెలిపారు.

## కోట్ల సుజాతమ్మ సమక్షంలో టీడీపీలోకి వలసలు

**డోన్, మేజర్‌న్యూస్‌:**

మండల పరిధిలోని మల్లెంపల్లె గ్రామానికి చెందిన ఎస్సీ కాలనీ ప్రజలు ఆదివారం గ్రామ టిడిపి నాయకులు జయన్నయాదవ్, ఎస్‌పి.సుంకన్నల ఆధ్వర్యంలో కోట్ల సుజాతమ్మ సమక్షంలో వైకాపాను వీడి టిడిపిలో చేరారు. అలాగే కాంగ్రెస్ పార్టీని వీడి మరికొందరు టిడిపి కండువాలు కప్పుకున్నారు. ఈ సందర్భంగా కోట్ల సుజాతమ్మ మాట్లాడుతూ కోట్ల జయసూర్యప్రకాశ్‌రెడ్డిని అధిక మెజార్టీతో గెలిపించేందుకు కృషి చేయాలని ఆమె కోరారు. ఈ కార్యక్రమంలో గ్రామ టిడిపి నాయకులు గుర్రం సుధాకర్, శీను, కార్యకర్తలు పాల్గొన్నారు.



కోట్ల సుజాతమ్మ సమక్షంలో టిడిపిలో చేరిన వైకాపా కార్యకర్తలు

# ఉద్యోగ - పింఛనర్ల ఓట్లన్నీ ఫరూక్, శబరీలకే



విలేఖరుల సమావేశంలో మాట్లాడుతున్న దృశ్యం

- ఓటనే ఆయుధంతో జగనన్న జగన్ ప్రభుత్వాన్ని అంతమొందిస్తాం
- ఏపీ రాష్ట్ర ఎన్‌జీఓ సంఘం మాజీ అధ్యక్షుడు పూర్ణ చంద్రరావు

పింఛనర్ల బకాయిలు చెల్లించి ఆదుకుంటాం–మాజీ మంత్రి ఫరూక్

**నంద్యాల, మేజర్‌న్యూస్ బ్యూరో :** నంద్యాల నియోజకవర్గంలో ఉద్యోగ, పింఛనర్ల ఓట్లన్నీ టిడిపి అభ్యర్థులు ఎన్‌ఎండి ఫరూక్, డా.శబరికి వేస్తారని, అఖిల భారత రాష్ట్ర పింఛనర్ల సంఘం మాజీ ప్రధాన కార్యద ర్శి, ఏపీ రాష్ట్ర ఎన్‌జీఓ సంఘం మాజీ అధ్యక్షుడు పూర్ణ చంద్రరావు అన్నారు. నంద్యాలలో ఆదివారం ఎస్‌ఎన్ ఫంక్షన్ హాలు నందు జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన ఏపీ సచివాలయ సంఘం మాజీ అధ్యక్షుడు గురువయ్య, విజయ్ చౌదరి, ఏపీ వైద్య ఆరోగ్యశాఖ ఎన్‌జీఓ సంఘం మాజీ అధ్యక్షుడు క్రిష్టఫర్, కర్నూలు జిల్లా మాజీ అధ్యక్షుడు సుబ్బరాయుడులతో కలిసి మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వం ఉద్యోగులను, పింఛనర్లను, సామాన్య ప్రజానికాన్ని నడ్డి విరిచిన జగన్ ప్రభుత్వాన్ని చిత్తుగా ఓడించాలన్నారు. ముందుగా మాజీ మంత్రి, నంద్యాల టీడీపీ ఎమ్మెల్యే అభ్యర్థి ఎన్‌ఎండీ ఫరూక్, నంద్యాల టీడీపీ ఎంపీ అభ్యర్థి బైరెడ్డి శబరి, మాజీ మంత్రి, టి.రామచంద్రయ్య, వెదుర్ల రామచంద్రరావు, రాజశేఖర్ గౌడ్‌ల సమక్షంలో కరపత్రాలను విడుదల చేసి పంపిణీ చేశారు. వైసీపీ ప్రభుత్వానికి వ్యతిరేకంగా ఓటువేసి టీడీపీ, జనసేన, బీజేపీలతో కూడిన కూటమిని బలపరచాలని నిర్ణయించారు. నంద్యాలలోని పార్లమెంట్, ఎమ్మెల్యే అభ్యర్థులను భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఎన్‌ఎండీ ఫరూక్ మాట్లాడుతూ పింఛనర్లంతా ఒక తాటికి రావడం సంతోషంగా ఉందన్నారు. పింఛనర్లకు రావాల్సిన బకాయిలను ఈ ప్రభుత్వం ఇవ్వకుండా నిలిపి వేసిందన్నారు. వారికి అందాల్సిన సౌకర్యాలు నిలిపివేయడం చాలా బాధాకరమన్నారు. టీడీపీ అధికారంలోకి వచ్చిన వెంటనే బకాయిలు చెల్లించి పింఛనర్లను అన్నివిధాలా ఆదుకుంటామన్నారు. పూర్ణ చంద్రరావు మాట్లాడుతూ ఉద్యోగులకు, పింఛనర్లను 1వతేదీన పింఛన్ రాక టెన్షన్ పడుతూ 10వతేది నుంచి 20వ తేది వరకు ఎదురు చూస్తున్నారన్నారు. ఉద్యోగులు, ఉపాధ్యాయులు, పింఛనర్లకు చెల్లించాల్సిన పీఆర్‌పీ, డీఏలు, జీపీఎఫ్, మెడికల్ బిల్లులు ఇవ్వకుండా రూ.30వేల కోట్లు బకాయిలు ఉన్నాయన్నారు. రూ.12.50ల క్షల కోట్లు ఎస్సీ, ఎస్టీ, బీసీలకు రూ.2.5కోట్లు ఇచ్చారని చెప్పిన జగన్‌మోహన్ రెడ్డి మిగిలిన రూ.10లక్షల కోట్లు ఎవరి జేబులోకి వెళ్లాయని సూటిగా ప్రశ్నించారు. ప్రతి పౌరుడుపై రూ.2లక్షలు అప్పుతెచ్చారన్నారు. పరిశ్రమలు రాక యువతకు ఉద్యోగ అవకాశాలు లేక ఇబ్బందులు పడ్డారన్నారు. రాష్ట్రంలో పరిశ్రమలు లేక ఉపాధి అవకాశాలు లేక భవన నిర్మాణ కార్మికులు వలసలు వెళ్లారన్నారు. సామాన్యులపై అధిక ధరలు పెంచి నడ్డి విరిచిందన్నారు. 175 అసెంబ్లీ స్థానాలు, 25 పార్లమెంట్ స్థానాలు కూటమి అభ్యర్థులను గెలిపించాలని కోరారు. రాష్ట్ర సచివాలయ ఉద్యోగుల సంఘం మాజీ అధ్యక్షుడు గురువయ్య మాట్లాడుతూ నల్లారి కిరణ్ కుమార్ రెడ్డి ముఖ్యమంత్రిగా ఉండగా ఎస్సీ, ఎస్టీ సబ్‌ప్లాన్‌లను చట్టభద్రత కల్పించి ఎస్సీ, ఎస్టీ ప్రాంతాల్లో మౌళిక సదుపాయాలు కల్పించారన్నారు. జగన్ ప్రభుత్వం ఆ నిధులను దారి మళ్లించి దళితులను వంచించిందన్నారు. అంబేద్కర్ విదేశీ విద్యను నిధులు పెంచుతామని పెంచి దళిత విద్యార్థులను మోసగించిందన్నారు. వారికి అందాల్సిన 27 సంక్షేమ పథకాలను దూరం చేశారన్నారు. వైసీపీ ప్రభుత్వాన్ని దళితులంతా ఏకమై బంగాళా ఖాతంలో కలపాలన్నారు. వైద్య ఆరోగ్యశాఖ ఉద్యోగుల సంఘం నాయకులు చౌదరి మాట్లాడుతూ ప్రశ్నించే ఉద్యోగులపై అక్రమ కేసులు పెట్టి జైలు పాలు చేస్తున్న జగన్ మోహన్‌రెడ్డిని ఓటు అనే ఆయుధంతో ఇంటికి సాగనంపాలని కోరారు. ఈ సమావేశంలో హుసేన్, రంగనాథం, బాలకృష్ణ, రామస్వామి తదితర నాయకులు పాల్గొన్నారు.



కరపత్రాలను విడుదల చేస్తున్న ఫరూక్, శబరి, మాజీ మంత్రి రామచంద్రయ్య

## అగ్ని ప్రమాదంలో సర్వం కోల్పోయిన

# కుటుంబాలను ఆదుకున్న రెడ్‌క్రాస్ సంస్థ



వంట సామాగ్రి, మెడికల్ కిట్లను అందజేస్తున్న రెడ్‌క్రాస్ సభ్యులు

నంద్యాల రూరల్, మేజర్‌న్యూస్ : నంద్యాల పట్టణంలోని 1వ వార్డు హరిజనపేటలో శనివారం సాయంత్రం జరిగిన అగ్ని ప్రమాదంలో రెండు గుడిసెలు పూర్తిగా దగ్ధమయ్యాయి. ఈ విషయాన్ని 1వ వార్డు కౌన్సిలర్ పిచ్చికె నాగార్జున రెడ్‌క్రాస్ సొసైటి ప్రతినిధులకు తెలియజేయగా రెడ్‌క్రాస్ సొసైటి చైర్మెన్ దస్తగిరి పర్ల, వైస్ చైర్మెన్ మారుతీకుమార్ ఆధ్వర్యంలో బాధిత కుటుంబాలకు వంట సామాగ్రి, హైజిన్ కిట్స్, తాత్కాలిక నివాసం ఏర్పాటు చేసుకునేందుకు టార్పాలిన్లు, కాత్యాయినీ సేవా సమితి సహకారంతో బియ్యం, బాళ్లు, నిత్యావసర వస్తువులు, బట్టలు, దుప్పట్లు, గ్యాస్‌స్టవ్‌ను అందజేశారు.

ఈ సందర్భంగా దస్తగిరి పర్ల, మారుతీకుమార్‌లు మాట్లాడుతూ హరిజనపేటకు చెందిన నిరుపేద ప్రజలు ప్రతి రోజు కూలీ పనులకు వెళ్లి జీవనం సాగిస్తున్నారని అకస్మాత్తుగా అగ్ని ప్రమాదం సంభవించడంతో నడిరోడ్డు పై కట్టుబట్టలతో నిలబడటం బాధాకరమని అన్నారు. అగ్ని ప్రమాదం జరిగిన విషయాన్ని కౌన్సిలర్ ద్వారా తెలుసుకోవడం జరిగిందని వెంటనే రెడ్‌క్రాస్ రాష్ట్ర కమిటి వారి సహకారంతో బాధితులకు ఈ సాయాన్ని చేయడం జరిగిందన్నారు. దాతలు ముందుకు వచ్చి కుటుంబాలకు సాయం చేయాలని కోరుతున్నామని అన్నారు. ఈ సందర్భంగా బాధితులు రెడ్‌క్రాస్ ప్రతినిధులకు, కౌన్సిలర్‌కు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో రెడ్‌క్రాస్ జిల్లా కోశాధికారి నాగేశ్వర్‌రావు, మండల అధ్యక్షులు నాగేశ్వర్‌రెడ్డి, సీనియర్ నాయకులు రమేష్‌రావు, తదితరులు పాల్గొన్నారు.

# నంద్యాల సబ్ డివిజన్‌లో 30పోలీస్ యాక్ట్

**నంద్యాల క్రైం, మేజర్‌న్యూస్** :నంద్యాల సబ్ డివిజన్ పరిధిలోని అన్ని పోలీస్ స్టేషన్లలో 30పోలీస్ యాక్ట్ అమలులో ఉన్నట్లు నంద్యాల డిఎస్పీ రవీంద్రనాథ్‌రెడ్డి తెలిపారు. నంద్యాల టౌన్‌లోని అన్ని పోలీస్ స్టేషన్లతో పాటు మహానంది, బండి ఆత్మకూరు, గోస్పాడు, పాణ్యం, గడివేముల పోలీస్ స్టేషన్ల పరిధిలో ఈ యాక్ట్ అమలులో ఉంటుందన్నారు. ఎవరైనా సభలు, సమావేశాలు, ర్యాలీలు, ధర్నాలు, రాస్తారోకోలు నిర్వహించుకోవాలంటే ముందస్తు పోలీస్ అనుమతి తప్పనిసరిగా తీసుకోవాలన్నారు. శాంతిభద్రతలకు భంగం వాటిల్లడంతో పాటు ప్రజా జీవనానికి అసౌకర్యం కలిగించే వారిపై చట్టపరిధిలో చర్యలు తప్పవని డిఎస్పీ హెచ్చరించారు.



మాట్లాడుతున్న డిఎస్పీ రవీంద్రనాథ్‌రెడ్డి

## స్ట్రాంగ్ రూంలు, కౌంటింగ్ కేంద్రాలలో పటిష్ట ఏర్పాట్లు చేయండి



స్ట్రాంగ్ రూంలను పరిశీలిస్తున్న ఎన్నికల అధికారి, కలెక్టర్ శ్రీనివాసులు

**నంద్యాల కల్చరల్, మేజర్‌న్యూస్ :** ఎన్నికల కమిషన్ నిబంధన మేరకు కౌంటింగ్ కేంద్రాలలో ఏర్పాట్లు పకడ్బందీగా చేపట్టాలని జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి డాక్టర్ శ్రీనివాసులు పేర్కొన్నారు. ఆదివారం నంద్యాల పట్టణ శివారు ప్రాంతంలోని ఆర్‌జిఎం ఇంజనీరింగ్ కళాశాల, శాంతిరాం మెడికల్ కళాశాల, శాంతిరాం ఫార్మశీ కళాశాలలో సాధారణ ఎన్నికల కోసం ఏర్పాటు చేస్తున్న స్ట్రాంగ్ రూంలు, రిసెప్షన్ కేంద్రాల ఏర్పాట్లపై జిల్లా ఎస్పీ కె.రఘువీర్‌రెడ్డి, జాయింట్ కలెక్టర్ రాహుల్‌కుమార్‌లతో కలిసి పరిశీలించారు. ఈసందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ భారత ఎన్నికల సంఘం నిబంధనల మేరకు కౌంటింగ్ కేంద్రాలు, స్ట్రాంగ్ రూంల్లో చేపట్టాల్సిన భద్రతా ఏర్పాట్లపై సంబంధిత అధికారులకు పలు సూచనలు చేశారు. పార్లమెంట్ నియోజకవర్గ పరిధిలోని ఆరు నియోజకవర్గాల వారీగా స్ట్రాంగ్ రూం, కౌంటింగ్ రూం ఏర్పాట్లపై చర్చించారు. స్ట్రాంగ్ రూంలకు కిటికీలు లేకుండా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. పోలింగ్ అనంతరం బ్యాలెట్ బాక్స్‌లను తీసుకుని వచ్చే వాహనాలకు అవసరమైన పార్కింగ్ ప్రదేశాలను, అలాగే ఓట్ల లెక్కింపు కేంద్రాలకు వచ్చే ప్రజాప్రతినిధుల వాహనాలకు కూడా పార్కింగ్ ప్రదేశాలు ఏర్పాటు చేసేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. ఓట్ల లెక్కింపు కేంద్రాల్లో టేబుళ్ల ఏర్పాటు, కూర్చుకొనేందుకు చుట్టూ బారికేడింగ్ తదితర ఏర్పాట్లను సిద్ధం చేయాలన్నారు. జిల్లా ఎస్పీ ర ఘువీర్‌రెడ్డి మాట్లాడుతూ స్ట్రాంగ్ రూంల దగ్గర కట్టుదిట్టమైన పోలీస్ బందోబస్తుతో నిరంతర నిఘా ఏర్పాటు చేసేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. అదనపు ఎస్పీ కె.ప్రవీణ్‌కుమార్, నంద్యాల టౌన్ డిఎస్పీ రవీంద్రనాథ్‌రెడ్డి, పాణ్యం ఇన్‌స్పెక్టర్ నల్లప్ప, ఆర్అండ్‌బి అధికారులు పాల్గొన్నారు.

## వీరభద్ర గౌడ్ గెలుపుకోసం ఈవీఎం ప్యాడ్‌తో ఎన్నికల ప్రచారం



ఈవీఎంతో ప్రచారం నిర్వహిస్తున్న టీడీపీ నాయకులు

**ఆస్పరి, మేజర్ న్యూస్ :** ఆలూరు నియోజకవర్గంలో ఏన్డీఏ కూటమి తెలుగుదేశం అభ్యర్థి వీరభద్రగౌడ్ గెలుపుకోసం టీడీపీ నాయకులు ఈవీఎం, ప్యాడ్‌తో ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. ఆదివారం మొలగవల్లి, జొహారాపురం, చిరుమాన్‌దొడ్డి, ఆస్పరి గ్రామాల్లో మాజీ సర్పంచ్ సోమలింగప్ప యాదవ్, ఆలూరు మాజీ మార్కెట్‌యార్డు డైరెక్టర్ సంజన్న, ఆలూరు తెలుగు యువత కార్యదర్శి ఉపేంద్ర, మండల అధ్యక్షులు యాగంటి రాఘవేంద్ర యాదవ్, తాలుక నాయకులు అట్టేకల్ రాజశేఖర్, షేక్షావలి, ఆలూరు తెలుగుదేశం అభ్యర్థి వీరభద్రగౌడ్, తాలుక యువ కిశోరం యువ నాయకుడు గిరి మల్లేష్ గౌడ్ ఆదేశాల మేరకు ఈవీఎం ప్యాడ్‌తో సైకిల్ గుర్తుకు ఓటేయాలని విస్తృత ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, టీడీపీ మెనూఫెస్టో సూపర్ సిక్స్ పథకాలను ఓటర్లకు వివరించారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.



ఓటర్లకు టీడీపీ మెనూఫెస్టో వివరిస్తున్న టీడీపీ నాయకులు

సూర్య

సోమవారం | 06 మే 2024

# జగనన్న ప్రభుత్వంలోనే ఆర్యవైశ్యులకు పెద్దపీట

**– వైసీపీ ఎమ్మెల్యే, ఎంపీ అభ్యర్థులు శిల్పా రవి, పోచా బ్రహ్మానందరెడ్డి**

**ఆర్య వైశ్యులకు అండగా నిలుస్తాం–మాజీ మంత్రి శిల్పా మోహన్‌రెడ్డి**




మాట్లాడుతున్న ఎమ్మెల్యే శిల్పా రవిచంద్రకిశోర్‌రెడ్డి

**నంద్యాల అర్బన్, మేజర్‌న్యూస్ :**
రాష్ట్రంలో మునుపెన్నడు లేని విధంగా జగన్మోహన్‌రెడ్డి అన్ని సామాజిక వర్గాలకు సమాన ప్రాధాన్యత కల్పిస్తూ నామినేటెడ్ పదువులు, రాజకీయ, సామాజిక రంగాల్లో అవకాశం కల్పించిన ఏకైక ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి మాత్రమే అని నంద్యాల అసెంబ్లీ వైసీపీ ఎమ్మెల్యే అభ్యర్థి శిల్పా రవిచంద్రకిషోర్‌రెడ్డి అన్నారు. ఆదివారం నంద్యాల పట్టణం చామకాలువ సమీపంలోని సౌజన్య ఫంక్షన్ హాల్‌లో 1500 మంది ఆర్యవైశ్యులతో ఆత్మీయ సమావేశంను నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిధులుగా మాజీ మంత్రి శిల్పా మోహన్‌రెడ్డి, ఎమ్మెల్యే శిల్పా రవిచంద్రకిషోర్‌రెడ్డి, ఎంపీ పోచా బ్రహ్మానందరెడ్డిలు హాజరయ్యారు. నంద్యాల పార్లమెంట్‌లో చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను వివరించారు. భవిష్యత్తులో చేపట్టే కార్యక్రమాలు, పూర్తి చేయనున్న కార్యక్రమాలను తెలియజేశారు. మరోసారి ఎన్నికల్లో వైసీపీ అభ్యర్థులను గెలిపించాలని కోరారు. శిల్పా రవిచంద్రకిషోర్‌రెడ్డి మాట్లాడుతూ జగనన్న ప్రభుత్వంలోనే ఆర్యవైశ్యులకు పెద్దపీట వేస్తూ రాజకీయంగా ఎదిగేందుకు మరిన్ని పదువులు వచ్చేలా కృషి చేస్తానని అన్నారు. ఆర్యవైశ్యులకు అన్ని విధాలుగా అండగా ఉంటానని భరోసా ఇచ్చారు. ఆర్యవైశ్యులకు ఏ సమస్య వచ్చినా ముందుంటానని మాట ఇచ్చారు. వైసీపీ అభ్యర్థులను విజయానికి సహకరించాలని కోరారు. 2004 ముందు ఆర్యవైశ్యుల స్థలాలను కబ్జాలు చేసి బెదిరింపులకు గురి చేశారన్నారు. శిల్పా మోహన్‌రెడ్డి ఎమ్మెల్యేగా గెలిచిన తరువాత ఆర్యవైశ్యులకు అండగా నిలిచి వారి స్థలాలను కబ్జా కోర ల్లో నుంచి విడిపించారన్నారు. నంద్యాలను రౌడీలు, కబ్జాదారులు లేకుండా ప్రశాంతమైన పట్టణంగా తీర్చిదిద్దుతామని అన్నారు. గత ఎన్నికల్లో మీ బిడ్డ శిల్పా రవిచంద్రకిషోర్‌రె డ్డిని ఎమ్మెల్యేగా, పోచా బ్రహ్మానందరెడ్డిని ఎంపీగా గెలిపించారని, మరొక్కసారి మీ అందరి ఆశీర్వాదించి నంద్యాలకు అభివృద్ధికి సహకరించాలని కోరారు. మాజీ మంత్రి శిల్పా మోహన్‌రెడ్డి మాట్లాడుతూ నంద్యాలలో వైసీపీ విజయం ఖాయమన్నారు. జగన్‌ను ఒంటరిగా ఎదుర్కొనలేక కూటమిగా బరిలోకి దిగారన్నారు. ఆర్యవైశ్యులు శిల్పా కుటుంబం వెంటే నడుస్తారన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య నాయకులు నెరవాటి సత్యనారాయణ, మున్సిపల్ వైస్ చైర్మెన్ గంగిశెట్టి శ్రీధర్, భవనాసి వాసు, ఆర్యవైశ్య కార్పోరేషన్ డైరెక్టర్ నెరవాటి శిరీష, నెరవాటి రవి, అడ్డగాళ్ల సుదర్శన్, అడ్డగాళ్ల మల్లికార్జున, కూరాకుల సుదర్శన్, తిరువీది సురేష్, బైసాని రమేష్, సముద్రాల కుమార్, సత్యనారాయణ స్వామి దేవస్థానం మండలి చైర్మెన్ యాడికి శ్రీదేవి, ఆర్యవైశ్య మహిళా మండలి చైర్ పర్సన్ ఇందుమతి, నూనెపల్లె ఆర్యవైశ్య సంఘం మహిళా మండలి అధ్యక్షురాలు రాజేశ్వరీ, కౌన్సిలర్లు సరస్వతమ్మ, నారాయణమ్మ, పరుచూరి శ్రీరాములు, చిత్తులూరి రామచంద్రయ్య, తదితరులు పాల్గొన్నారు.



శిల్పా రవి, శిల్పా మోహన్‌రెడ్డి, ఎంపి పోచాను సన్మానిస్తున్న దృశ్యం



హాజరైన ఆర్యవైశ్యులు

# బలిజల సంక్షేమానికి సహకరిస్తాం



మాట్లాడుతున్న ఎన్ఎండి ఫరూక్

**– కాపు కళ్యాణ మండపం పూర్తి చేయడానికి కృషి చేస్తాం**
**– రాజకీయ పదవులు, నామినేట్ పదవులలో జనాభా ప్రాతిపదికగా బలిజలకు ప్రాధాన్యత**
**– సంవత్సరానికి రూ.3 వేల కోట్ల చొప్పున ఐదేళ్లలో రూ.15 కోట్లతో కార్పు కార్పోరేషన్, సంక్షేమ కార్యక్రమాలు**
**– మాజీ మంత్రి ఎన్ఎండి ఫరూక్, డా.బైరెడ్డి శబరి**

**నంద్యాల అర్బన్, మేజర్‌న్యూస్ :**
నంద్యాల ఎన్ఎస్ ఫంక్షన్ హాల్‌లో ఆదివారం నంద్యాల ప్రాంత బలిజ సంఘీయుల ఆత్మీయ సమ్మేళనం జరిగింది. కాపు కార్పోరేషన్ మాజీ డైరెక్టర్, రాష్ట్ర తెలుగుదేశం పార్టీ కార్యదర్శి వెదుర్ల రామచంద్రరావు అధ్యక్షతన జరిగిన సమ్మేళన కార్యక్రమంలో మాజీ మంత్రి, టీడీపీ నంద్యాల ఎమ్మెల్యే అభ్యర్థి ఎన్ఎండి ఫరూక్, మాజీ మంత్రి, కాపు, మాజీ మంత్రి పి.రామచంద్రయ్య, నంద్యాల పార్లమెంట్ టీడీపీ అభ్యర్థి డా.బైరెడ్డి శబరి, నంద్యాల జిల్లా టీడీపీ అధ్యక్షులు మల్లెల రాజశేఖర్‌గౌడు, రాష్ట్ర ఐఎంఏ మాజీ అధ్యక్షులు డా.రవికృష్ణ, టీడీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఏవిఆర్ ప్రసాద్‌లు హాజరయ్యారు. ఎన్ఎండి ఫరూక్ మాట్లాడుతూ నంద్యాలలో టీడీపీకి బలిజలకు ఆత్మీయ అనుబంధం ఉందన్నారు. బలిజ కళ్యాణ మండపం పూర్తి చేయడానికి టీడీపీ ప్రభుత్వం ఏర్పడిన తరువాత కృషి చేస్తామని అన్నారు. బలిజలు, కాపు సంక్షేమం కోసం తెలుగుదేశం పార్టీ మేనిఫెస్టోలో ప్రతి ఏటా రూ.3 వేల కోట్ల చొప్పున ఐదు సంవత్సరాలకు మొత్తం రూ.15 వేల కోట్లు ఖర్చు చేస్తామనే హామీ ఇచ్చినట్లు గుర్తు చేశారు. జనాభా ప్రాతిపదికన రాజకీయ పదవుల్లో, నామినేట్ పదవుల్లో బలిజలకు సముచిత స్థానం కల్పిస్తామని అన్నారు. మాజీ మంత్రి రామచంద్రయ్య మాట్లాడుతూ వైసీపీకి రాజీనామా చేసి బయటికి వచ్చానన్నారు. వైసీపీ గ్రేటర్ రాయలసీమలో బలిజలకు ఉన్న రెండు అసెంబ్లీ సీట్లు దర్శి, చిత్తూరు సీట్లను రెడ్లకు ఇచ్చారన్నారు. అదే సమయంలో టీడీపీ కూటమి నెల్లూరు, రాజంపేట, తిరుపతిలలో బలిజలకు స్థానం కల్పించి ప్రాధాన్యత ఇచ్చిందన్నారు. టీడీపీ, జనసేన, బీజేపీ కూటమి మాత్రమే బలిజలకు న్యాయం చేసిందన్నారు. బలిజలు అంతా కూటమి మద్దతు ఇవ్వాలని పిలుపునిచ్చారు. డా.బైరెడ్డి శబరి మాట్లాడుతూ బలిజ సామాజిక వర్గానికి తగిన రాజకీయ ప్రాధాన్యత ఇవ్వాల్సిన అవసరం ఉందన్నారు. నంద్యాల పార్లమెంట్‌లో ఉన్న బలిజ సంఘీయులు అందరూ తెలుగుదేశం పార్టీకి ఓటు వేసి ఆశీర్వదించాలని విజ్ఞప్తి చేశారు. టీడీపీ ప్రతి రైతుకు ఏటా రూ.20 వేలు ఆర్థిక సాయం అందజేస్తామని ప్రజా మేనిఫెస్టోలో పొందుపరచడం జరిగిందన్నారు. వెదుర్ల రామచంద్రరావు మాట్లాడుతూ నంద్యాల బలిజ సంఘీయుల కళ్యాణ మండపం నిర్మాణానికి చంద్రబాబు నాయుడు కాపు కార్పోరేషన్ నుంచి రూ.3 కోట్లు మంజూరు చేశార న్నారు. కళ్యాణ మండపానికి బలిజ దాతలతో మరో రూ.3 కోట్లు ఖర్చు చేశామన్నారు. మిగిలిన పనులు పూర్తి చేయడానికి తెలుగుదేశం ప్రభుత్వం ఏర్పడిన తరువాత కాపు కార్పోరేషన్ నుంచి నిధులు కేటాయించేలా ఎన్ఎండి ఫరూక్, డా.బైరెడ్డి శబరిలు సహకరించాలని కోరారు. గతంలో తనకు కాపు కార్పోరేషన్ డైరెక్టర్, డా.రవికృష్ణకు నాటక అకాడమీ డైరెక్టర్ పదవులు తెలుగుదేశం ప్రభుత్వం ఇచ్చిందన్నారు. ల్యాండ్ టైటలింగ్ చట్టం రద్దు చేస్తామని టీడీపీ మేనిఫెస్టోలో ప్రకటించడం హర్షనీయమని అన్నారు. టీడీపీ నంద్యాల జిల్లా అధ్యక్షులు మల్లెల రాజశేఖ ర్ గౌడు మాట్లాడుతూ బలిజలకు గతంలో టీడీపీ నంద్యాలలో మున్సిపల్ చైర్మెన్ అవకాశం రెండు సార్లు కల్పించారన్నారు. ఒకసారి పాణ్యం రామయ్య గెలించారని, మిద్దె శాంతిరాముడు ఓడిపోవడం జరిగిందని గుర్తు చేశారు. అధిష్టానం దృష్టికి బలిజలకు రాజకీయంగా ప్రాధాన్యత కల్పించాలని తీసుకెళ్లడం జరిగిందన్నారు. డా.రవికృష్ణ మాట్లాడుతూ స్థానిక వైసీపీ నాయకులు 2019లో బలిజల సమావేశంలో అనేక హామీలు ఇచ్చారని, వాటిలో ఒక్కటి సైతం నెరవేర్చలేదనానరు. వైసీపీ నాయకత్వానికి బలిజలకు ప్రాధాన్యత ఇవ్వడం ఏ మాత్రం ఇష్టం లేదన్నారు. జగన్ ప్రభుత్వంలో కాపు కార్పోరేషన్ ఏర్పాటు చేసినప్పటికి గ్రేటర్ రాయలసీమలో ఆరు జిల్లాల్లో ఉన్న బలిజల నుంచి ఒక్క డైరెక్టర్ పదవి ఇవ్వలేదన్నారు. టీడీపీ ప్రభుత్వంలో గతంలో ప్రతి జిల్లా నుంచి ఒక బలిజకు డైరెక్టర్ పదవి ఇచ్చారన్నారు. దివ్యాంగులకు టీడీపీ రూ.3 వేల నుంచి రూ.6 వేలకు పింఛన్ పెంచుతామని హామీ ఇచ్చిన నారా చంద్రబాబు నాయుడు, పవన్ కళ్యాణ్‌లకు ధన్యవాదాలు తెలిపారు. టీడీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఏవిఆర్ ప్రసాద్‌లు మాట్లాడుతూ టీడీపీ అధికారంలోకి వచ్చిన తరువాత నిరుద్యోగులకు రూ.3 వేల నిరుద్యోగ భృతి, 18 సంవత్సరాలు దాటిన ప్రతి మహిళకు నెలకు రూ.1500లు, ప్రతి ఏటా ప్రతి ఇంటికి 3 గ్యాస్ సిలిండర్లు, ఉచితంగా మహిళలకు బస్సులో ప్రయాణం వంటి అనేక సంక్షేమ పథకాలతో అభివృద్ధి కార్యక్రమాలకు చంద్రబాబు హామీ ఇచ్చార న్నారు. దాదాపు 3 వేల మంది బలిజలు హాజరైన ఈ ఆత్మీయ సమ్మేళనంలో టీడీపీ నంద్యాల పరిశీలకులు రవికుమార్, పారిశ్రామికవేత్త వర్దన్‌శెట్టి రాజారాం, ఎన్‌సి కొండయ్య, డా.ఇంటి ఆదినారాయణ, దద్దం సుబ్బరాయుడు, దండె దస్తగిరి, మాజీ ఎంపీపీ జ్వాల తిరుమలేష్, చింతల సుబ్బరాయుడు, డా.సాయికృష్ణ, ఏవి రంగయ్య, పుసులూరు పుల్లయ్య, పల్లె వెంకటసుబ్బయ్య, చింతల నాగకుమార్, బాలా అకాడమీ రవి, మెగా నాగరాజు, కామిని మల్లికార్జున, నిమ్మకాయల సుధాకర్, తోట భూపాల్, అధిక సంఖ్యలో బలిజ సంఘాల నాయకులు, తదితరులు పాల్గొన్నారు.



హాజరైన బలిజ సంఘీయులు

## రైతుల సమస్యలను

# గాలికొదిలేసిన వైకాపా ప్రభుత్వం

**బనగానపల్లెరూరల్,న్యూస్:**
రైతుల సమస్యలను వైకాపా ప్రభుత్వం గాలికొదిలేసిందని బనగానపల్లె టీడీపీ నాయకులు కాటసాని చంద్రశేఖర్ రెడ్డి అన్నారు. ప్రజాగళం కార్యక్రమంలో భాగంగా కైప గ్రామంలో వారు పర్యటించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రైతుల సమస్యలను అసమర్థ వైకాపా ప్రభుత్వం పట్టీంచుకోవడం లేదని గాలికి వదిలేసిందని ఇలాంటి అసమర్థ ప్రభుత్వంపై ప్రజలు ఎంతో వ్యతిరేకంతో ఉన్నారని రానున్న ఎన్నికల్లో సైకిల్ గుర్తుకు ఓటు వేసి ముఖ్యమంత్రిగా చంద్రబాబునాయుడు , ఎమ్మెల్యేగా బీసీ జనార్థన్ రెడ్డిని గెలిపించుకోవాలని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో రామ్మోహన్ రెడ్డి, రఘునాథ రెడ్డి తదిరులు పాల్గొన్నారు.



పూలమాలలు వేసి కాటసానికి స్వాగతం పలుకుతున్న దృశ్యం

# సూపర్‌సిక్స్ పథకాలన్నీ అంతా బూటకమే



ఫ్యాన్ గుర్తుపై ఓటు వేయాలని కోరుతున్న కంగాటి రామ్మోహన్‌రెడ్డి

**పత్తికొండ నియోజకవర్గం**
**వైకాపా యువనేత కంగాటి రామ్మోహన్‌రెడ్డి**

**వెల్దుర్తిరూరల్, మేజర్‌న్యూస్ః**

తెలుగుదేశం పార్టీ ప్రకటించిన సూపర్ సిక్స్ పథకాలన్నీ అంతా బూటకమేనని, పక్క రాష్ట్రాలోని పథకాలను, సిఎం జగన్ ప్రవేశపెట్టిన పథకాలనే తెలుగుదేశం పార్టీ మేనిఫెస్టో అంటూ అబద్ధపు వాగ్దానాలు ప్రకటించిందని, సిఎం జగన్‌మోహన్‌రెడ్డి ప్రకటించిన నవరత్నాలతోనే ప్రజలకు మేలు జరుగుతుందని, ఇచ్చిన మాట తప్పడం జగన్‌కు రాదని, అమలుకు సాధ్యమయ్యే పథకాలనే జగనన్న ప్రవేశపెట్టడం జరిగిందని పత్తికొండ నియోజకవర్గం వైకాపా యువనేత కంగాటి రామ్మోహన్‌రెడ్డి అన్నారు. ఈ సందర్భంగా మండల పరిధిలోని మదార్‌పురం, గోవర్ధనగిరి గ్రామాలలో పత్తికొండ నియోజకవర్గం వైకాపా యువనేత కంగాటి రామ్మోహన్‌రెడ్డి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. అనంతరం గ్రామంలోని ఇంటింటికి తిరుగుతూ ప్రజలకు జగనన్న చేసిన సంక్షేమం గురించి, చేపట్టిన అభివృద్ధి గురించి ప్రజలకు వివరించారు. అలాగే ఈవిఎం బ్యాలెట్ నమూన ద్వారా బ్యాలెట్ నందు నెంబర్-1 వరుసలో ఉన్న ఎమ్మెల్యే కంగాటి శ్రీదేవమ్మ ఫ్యాన్ గుర్తును చూపిస్తూ గుర్తుపై ఓటు వేయాలని ప్రజలను కోరారు. ఎమ్మెల్యే కంగాటి శ్రీదేవమ్మకు ఒక ఓటు, కర్నూలు ఎంపి అభ్యర్థి బివై.రామయ్యకు ఒక ఓటు మొత్తం రెండు ఓట్లు వేయాలని ప్రజలను కోరారు. అనంతరం ప్రజలతో ఆయన మాట్లాడుతూ 2014 ఎన్నికలలో బూటకపు హామిలిచ్చి గద్దెనెక్కిన తరువాత కొన్ని పథకాలను అమలు చేయడం సాధ్యంకాదని బూకాయించి రాష్ట్ర ప్రజలను నట్టేట ముంచిన ఘనుడు నారా చంద్రబాబునాయుడు అన్నారు.

అలాగే కూటమిలో భాగంగా ప్రకటించిన సూపర్ సిక్స్ పథకాలు సైతం అమలుకు సాధ్యం కాదని తెలిసే అందుకు బీజేపి విముఖంగా ఉందని, టిడిపి, జనసేన ప్రకటించిన మేనిఫెస్టోకు మాకు ఎటువంటి సంబందం లేదని తేల్చిచెప్పడం జరిగిందన్నారు. కావున ఇచ్చిన మాటను తప్పకుండా ప్రజల సంక్షేమాన్ని, శ్రేయస్సును కోరే మన జగనన్నను మరోసారి ముఖ్యమంత్రిగా చేసుకునేందుకు ప్రజలు సిద్దంగా ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో వైసిపి నాయకులు రంగన్న, కేశవ్, రంగడు, భూపాల్‌రెడ్డి, వెంకటరామిరెడ్డి, మండల వైకాపా నాయకులు కొత్తూరు వెంకటేశ్వరరెడ్డి, పుల్లగుమ్మి నాగార్జునరెడ్డి, నర్సాపురం కృష్ణారెడ్డి, రాధాకృష్ణారెడ్డి, వైకాపా నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# నాయకుడిగా కాదు... మీ సేవకుడిగా గెలిపించండి : శిల్పా

**- గ్రామ గ్రామాన శిల్పాకు జైకొడుతున్న ప్రజలు**
**- సంక్షేమ ఫలాలు కావాలంటే వైసిపిని గెలిపించండి**
**-శ్రీశైలం నియోజకవర్గం వైసిపి అభ్యర్థి శిల్పా చక్రపాణి రెడ్డి**

**ఆత్మకూరు, మేజర్‌న్యూస్:**

శ్రీశైలం నియోజకవర్గ ప్రజలకు నాయకుడిగా కాదు నిరంతరం మీ వెన్నంటే ఉంటూ మీ కష్టసుఖాల్లో అండగా నిలిచి సేవాలందించిన మీ సేవకుడిగా గెలిపించి మరోసారి నియోజకవర్గ ప్రజలకు సేవచేసే భాగ్యం కల్పించాలని శ్రీశైలం నియోజకవర్గం వైసిపి ఎమ్మెల్యే అభ్యర్థి శిల్పా చ క్రపాణి రెడ్డి అన్నారు. ఆదివారం మండలంలోని కొట్టాల చెరువు, కొత్తరామాపురం గ్రామాల్లో ఎన్నికల ప్రచారాన్ని శిల్పా నిర్వహించారు. ఎన్నికల ప్రచారానికి వెళ్ళిన శిల్పాకు గ్రామ నాయకులు, ప్రజలు హారతులతో స్వాగతిస్తు పూలమాలలతో సత్కరించి ఘనంగా స్వాగతం పలికారు. మహిళలు హారతులు, నృత్యాలతో శిల్పాను సంభరోత్సవంతో నింపేశారు. ప్రచారానికి వెళ్ళిన శిల్పాకు గ్రామ గ్రామాన ప్రజలు జైకొడుతూ బ్రహ్మరథం పడుతున్నారు. ఈ సందర్భంగా శిల్పా మాట్లాడుతూ నమ్మకంతో గత ఎన్నికల్లో ఓటేసి అఖండ మెజార్టీతో గెలిపించారని, మీ నమ్మకాన్ని వమ్ము చేయకుండా శక్తి వంచనలేకుండా నియోజకవర్గ ప్రజలకు సేవలందించానని అన్నారు. రాజకీయ నాయకుడిగా కాకుండా మీ సేవకుడిగా నిరంతరం పరితపించి మీ కోసమే అహర్నిశలు కృషి చేశామని అన్నారు. ఏ ప్రభుత్వం చేయని విధంగా సంక్షేమాభివృద్ధి అందించిన ఏకైక ప్రభుత్వం వైసిపినే అని అన్నారు. ఇచ్చిన హామీలను తూచా పత్పకుండా అమలు చేసి మహిళలల, రైతులకు అండగా నిలిచి మీ బిడ్డల తలరాతను మార్చిన జగన్‌ను మరోసారి గెలిపించాలన్నారు. కన్నవారే పట్టించుకోని ఈ రోజుల్లో తెల్లవారకముందే పించన్ సొమ్మును అందించి అవ్వతాతల మొఖాల్లో బోసినవ్వులు నింపిన జగన్ గెలిపించాలన్నారు. గాంధీజి కలలు కన్న గ్రామ స్వరాజ్యాన్ని తెచ్చి అన్ని వర్గాల ప్రజల సంక్షేమానికి పెద్దపీత వేశారన్నారు. బాబు చెప్ప బూటకపు మాటలు నమ్మవద్దని గ్యారెంటీ లేని పథకాలతో మభ్యపెట్టే బాబుకు తగిన బుద్ధిచెప్పాలని అన్నారు. మీ, మీ బిడ్డల భవిషత్‌ను మార్చే సంక్షేమ ఫలాలు కావాలంటే మరోసారి వైసిపికి ఓటువేయాలని , వైసిపి ప్రభుత్వం అధికారంలోకి వస్తేనే రాష్ట్ర భవిషత్ పదిలంగా ఉంటుందని అన్నారు. మీ నాయకుడిని కాదని, మీ సేవకుడినని మరోసారి ఆశీర్వాదిస్తే మరింత అభివృద్ధి చేసి మీ రుణం తీర్చుకుంటానని, మంచి చేసే, ప్రజల మేలు కోరి నాయకుడిని గెలిపించుకోవాలన్నారు. ఈనెల 13న జరిగే ఎన్నికల్లో మీ భవిషత్‌ను మార్చే ఓటును వైసిపి గుర్తు ఫ్యాన్‌కు వేసి వేయించి గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు, వైసిపి నాయకులు, కార్యకర్తలు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.



వైసిపి ఎమ్మెల్యే అభ్యర్థి
శిల్పాకు ఘనస్వాగతం పలుకుతున్న నాయకులు, ప్రజలు



ఎన్నికల ప్రచారం నిర్వహిస్తున్న శిల్పా చక్రపాణి రెడ్డి

# కేంద్ర బలగాలతో రామళ్ళకోట గ్రామంలో కవాతు

**వెల్దుర్తిరూరల్, మేజర్‌న్యూస్ః**

మే 13వ తేదిన జరగబోయే సార్వత్రిక ఎన్నికలను దృష్టిలో ఉంచుకొని ఆదివారం వెల్దుర్తి మండల పరిధిలోని రామళ్ళకోట గ్రామంలో కేంద్ర పోలీసు బలగాలతో గ్రామంలో వెల్దుర్తి ఎస్సై చంద్రశేఖర్‌రెడ్డి కవాతు నిర్వహించారు. మండలంలో ఎన్నికలు ప్రశాంతంగా జరిగేందుకు ప్రజలు, రాజకీయ పార్టీల నాయకులు సహకరించాలని ఆయన కోరారు. ఎవ్వరైనా ప్రజలను మభ్యపెట్టేందుకు ప్రయత్నించినా, అల్లర్లు సృష్టించినా, గొడవలు చేయాలని ప్రయత్నించినా అటువంటి వారిని ఉపేక్షించేదిలేదని, వారిపై క్రిమినల్ కేసులు నమోదు చేయడం జరుగుతుందని హెచ్చరించారు.



కేంద్ర బలగాలతో కవాతు నిర్వహిస్తున్న ఎస్సై చంద్రశేఖర్‌రెడ్డి

## నాన్నను గెలిపించండి... మీరుణం తీర్చుకుంటాం-శిల్పా కార్తీక్ రెడ్డి

**- కార్తీక్ రెడ్డి ఆధ్వర్యంలో వైసిపిలో చేరిన 130 కుటుంబాలు**



శిల్పా కార్తీక్ రెడ్డి సమక్షంలో వైసిపిలో చేరుతున్న దృశ్యం



పార్టీ కండువాలతో పార్టీలోకి ఆహ్వానిస్తున్న శిల్పా కార్తీక్ రెడ్డి

**ఆత్మకూరు, మేజర్‌న్యూస్:**

శ్రీశైలం నియోజకవర్గ ప్రజల వెన్నంటే ఉండి ప్రభుత్వ పథకాలతో పాటు సొంత నిధులకు సేవలందించి నియోజకవర్గ ప్రజల్లో సేవకుడిగా ముద్రవేసుకున్న మా నాన్న, వైసిపి ఎమ్మెల్యే అభ్యర్థి శిల్పా చక్రపాణి రెడ్డి గెలిపిస్తే మీరుణం తీర్చుకుంటామని వైసిపి యువ నాయకులు శిల్పా కార్తీక్ రెడ్డి అన్నారు. ఆదివారం 1వవార్డు వైసిపి నాయకులు కలిముల్లా ఆధ్వర్యంలో టిడిపికి చెందిన 30 కుటుంబాలు, 23వ వార్డులో పట్టణ అధ్యక్షులు సయ్యద్ మీర్ ఆధ్వర్యంలో టిడిపికి చెందిన 100 కుటుంబాలు పార్టీలో చేరగా యువ నాయకులు శిల్పా కార్తీక్ రెడ్డి పార్టీ కండువాలతో సాదరంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా కార్తీక్ రెడ్డి మాట్లాడుతూ డబ్బులు సంపాదించుకునేందుకో, వ్యాపారాలు చేసేందుకో మా నాన్న శిల్పా రాజకీయల్లో రాలేదని, శ్రీభ్రమరాంబ మల్లికార్జున స్వామి అమ్మవార్ల ఆశీస్సులతో నియోజకవర్గ ప్రజలు సేవచేసేందుకు వచ్చారని అన్నారు. సేవకు మారుపేరుగా నిలిచి నిరంతరం ప్రజా సమస్యలపై పోరాడుతూ ఎక్కడ ఆపద వచ్చినా అరక్షణంలో వచ్చి అండగా నిలిచిన శిల్పాలాంటి ప్రజా సేవకుడిని గెలిపించాలన్నారు. మీ అందరి ఆశీస్సులు అందించి మరోసారి శిల్పాను అఖండ మెజార్టీతో గెలిపించాలని, నమ్మకంతో ఓటేస్తే మీ నమ్మకాన్ని వమ్ము చేయకుండా ఐదేళ్ళ పాటు మీ సేవకుడిగా ఉంటూ మీ రుణం తీర్చుకుంటారని అన్నారు. గత ఐదేళ్ళలో నాన్న చేసిన సేవ, సంక్షేమం, అభివృద్ధి ఏమిటో నియోజకవర్గ ప్రజలకు తెలుసునని అన్నారు. ఈనెల 13న జరిగే ఎన్నికల్లో మరోసారి మీ అమూల్యమైన ఓటును వైసిపి ఎమ్మెల్యే అభ్యర్థి శిల్పా చక్రపాణి రెడ్డి, ఎంపి అభ్యర్థి పోచా బ్రహ్మానంద రెడ్డి ఫ్యాన్‌గుర్తుపై వేసి వేయించి గెలిపించాలని కోరారు. మీ భవిషత్‌ను మార్చుకొనే ఆయుధం మీచేతుల్లోనే ఉందని, మంచి చేసే నాయకుడిని ఎన్నుకోని మీ, మీ పిల్లల భవిషత్‌కు బంగారు బాటలు వేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో వైసిపి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## రిటర్నింగ్ అధికారికి వినతీపత్రం అందించిన ఉపాధ్యాయ సంఘాలు

**బనగానపల్లెరూరల్,న్యూస్ః**

బనగానపల్లె మండలంలో పని చేస్తూ బనగానపల్లె ట్రైనింగ్ సెంటర్‌లో ఫాం 12కు దరఖాస్తు చేసుకున్న వారు పాణ్యం అసెంబ్లీ నియోజకవర్గానికి ఎన్నికల విధులకు హాజరయ్యే ఉద్యోగ ఉపాధ్యాయులు 6 మరియు 7వ తేదీలలో బనగానపల్లె మండలంలోని మండల పరిషత్ ఆఫీసు నందు ఓటు హక్కు వినియోగించుకోగలరని అలాగే నందికొట్కూరు, ఆత్మకూరు, నంద్యాల, శ్రీశైలం, ఆళ్లగడ్డ, డోన్ నియోజకవర్గాలకు కేటాయించబడిన ఎన్నికల సిబ్బంది శిక్షణకు హాజరై వారి ఫెసిలిటేషన్ సెంటర్‌లో ఓటు హక్కు వినియోగించుకోగలరని ట్రైనింగ్ కేంద్రాల్లో ఫెసిలిటేషన్ సెంటర్‌లో ఉద్యోగ ఉపాధ్యాయులకు తగిన మౌళిక వసతులు కల్పించాలని బనగానపల్లె రిటర్నింగ్ అధికారికి వినతీపత్రాన్ని అందజేశారు.




రిటర్నింగ్ అధికారికి వినతీపత్రం అందజేస్తున్న దృశ్యం

సూర్య
సోమవారం | 06 మే 2024

## కొలిమిగుండ్లలో ముమ్మరంగా ఇంటింటి ప్రచారం


ప్రచారం నిర్వహిస్తున్న దృశ్యం

**కొలిమిగుండ్లమేజర్,న్యూస్:**
స్థానిక కొలిమిగుండ్ల గ్రామంలో తెలుగుదేశం పార్టీ నాయకులు అందె రాము ఆధ్వర్యంలో నాయకులు, కార్యకర్తలతో కలిసి 42వ బూతులో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా బనగానపల్లె తెలుగుదేశం పార్టీ అభ్యర్థి బీసీ జనార్ధన్ రెడ్డిని ఎమ్మెల్యేగా గెలిపించాలని అదే విధంగా నంద్యాల పార్లమెంట్ అభ్యర్థి బైరెడ్డి శబరిని ఎంపీగా గెలిపించాలని డమ్మీ బ్యాలెట్ నమూనా అవగాహన కోసం ఇంటింటి ప్రచారం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా కొప్పుల శివ, టైలర్ రాముడు, నాగేశ్వరరావు, రమణ, నాగ కుల్లాయి, కదిరి చంద్రశేఖర్ రెడ్డి, నాగన్న, టీడీపీ, జనసేన, బిజేపి నాయకులు కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## సమస్యాత్మక గ్రామాల్లో పోలీసు కవాతు నిర్వహించిన ట్రైనీ డి.ఎస్.పి బి. రఘువీర్, సి.ఐ గోపీనాథ్‌రెడ్డి


పోలీసు కవాతు నిర్వహిస్తున్న దృశ్యం

**కొలిమిగుండ్లమేజర్,న్యూస్:**
కొలిమిగుండ్ల మండలంని సమస్యాత్మక గ్రామాలు అయిన నాయునిపల్లె, పెట్నికోట, గొర్విమానుపల్లె , అంకిరెడ్డిపల్లె, చింతలాయపల్లె మరియు కొలిమిగుండ్ల గ్రామాలలో బి.ఎస్.ఎఫ్ జవాన్లతో పోలీసు కవాతు నిర్వహించారు. ఉదయం నాయునిపల్లె, పెట్నికోట, గొర్విమానుపల్లె గ్రామాలలో సాయంత్రం కొలిమిగుండ్ల, అంకిరెడ్డిపల్లె, చింతలాయపల్లె గ్రామాలలో పోలీసు కవాతు నిర్వహించడం జరిగింది.

## సూపర్‌సిక్స్‌తో ప్రజలందరికీ మేలు

**అవుకుమేజర్,న్యూస్:**
తెలుగుదేశం పార్టీ ప్రకటించిన సూపర్ సిక్స్ పథకాలతో ప్రజలందరికీ మేలు జరుగుతుందని బీసీ మనోరమ మాధవీ రెడ్డిలు అన్నారు. ఆదివారంనాడు బనగానపల్లె టీడీపీ ప్రభుత్వం బీసీ జనార్ధన్ రెడ్డికి మద్దతుగా అవుకు మండలంలోని కునుకుంట్ల గ్రామంలో నిర్వహించిన ప్రజాగళం కార్యక్రమంలో బీసీ క్షీరారెడ్డి, కునుకుంట్ల గ్రామ పెద్దలు గూడాల బ్రదర్స్, గూడాల ప్రతాప్ రెడ్డి, గూడాల మురళీధర్ రెడ్డిలతో కలిసి కునుకుంట్ల గ్రామంలోఓ విస్తృతంగా ప్రచారం నిర్వహించారు. ముందుగా గ్రామ టీడీపీ, జనసేన నాయకులు ఘనస్వాగతం పలికారు. వారు మాట్లాడుతూ మహిళా శక్తి పథకం ద్వార ప్రతి కుటంబంలో 18 సంవత్సరాలు నిండిన ఆడపడుచులకి ఆడబిడ్డ నెలకు 1500 రూపాయలు నేరుగా వారి బ్యాంకు ఖాతాల్లో తెలుగుదేశం ప్రభుత్వం జమ చేస్తుందని పేర్కొన్నారు. దీనితోపాటే తల్లికి వందనం పథకం కింద ఇంట్లో ఎంత మంది పిల్లలు చదువుతుంటే వారందరికీ ఒక్కొక్కరికి ఏడాదికి 15000వేలు అంతేకాకుండా అన్నదాత పథకం ద్వార రాష్ట్రంలోని ప్రతి రైతుకు ఏడాదికి 20వేలు ఆర్థిక సహాయం అందించాలని తెలుగుదేశం నిర్ణయించిందని తెలిపారు. టీడీపీ ప్రభుత్వం వచ్చాక నెలకి 4000వేలు ఫించన్ ఇస్తుంది పెంచిన 1000 రూపాయలు ఏప్రిల్, మే, జూన్ కలిపి మొదటి నెల జులై ఒకటివ తేదీన 7000వేలు ఫించన్ అందజేస్తుంది. దీపం పథకం కింద ప్రతి కుటుంబానికి మూడు గ్యాస్ సిలిండర్లను ఉచితంగా ఇస్తారని తెలిపారు. ఉచిత బస్సు ప్రయాణం పథకం ద్వార స్థానిక బస్సుల్లో మహిళలందరికీ టికెట్టులేని ప్రయాణ సౌకర్యం తెలుగుదేశం ప్రభుత్వం వస్తే కల్పిస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మనోరమ, మాధవి, టీడీపీ కార్యకర్తలు పాల్గొన్నారు.


సూపర్ సిక్స్ పథకాల కరపత్రాలను చూపిస్తున్న దృశ్యం

# నంద్యాలను అభివృద్ధి చేసే బాధ్యత నాది


ఎన్నికల ప్రచారం నిర్వహిస్తున్న ఫరూక్, భూమా

- తెలుగుదేశం పార్టీ విజయం ఖాయం
- ఎన్నికల ప్రచారంలో ఎన్ఎండి ఫరూక్

**నంద్యాల అర్బన్, మేజర్‌న్యూస్ :**
నంద్యాలను అభివృద్ధి చేసే బాధ్యత తనదని మాజీ మంత్రి ఫరూక్ అన్నారు. సార్వత్రిక ఎన్నికల్లో భాగంగా నంద్యాల టీడీపీ అభ్యర్థి ఎన్ఎండి ఫరూక్, మాజీ ఎమ్మెల్యే భూమా బ్రహ్మానందరెడ్డిలు కలసి నంద్యాల 11వ వార్డు ఇన్‌చార్జ్ కట్టెల అఫ్జల్, మాజీ కౌన్సిలర్ అనీఫ్ ఆధ్వర్యంలో గడప గడపకు వెళ్లి ఇంటింటి ప్రచారాన్ని నిర్వహించారు. ప్రచారంలో టీడీపీ రాష్ట్ర యువ నాయకులు ఎన్ఎండి ఖలీల్, డా.బాబన్‌లు పాల్గొన్నారు. ఫరూక్ మాట్లాడుతూ నా రాజకీయ జీవితం చాంద్‌బాడా నుంచే మొదలైందని గుర్తు చేసుకున్నారు. ఇక్కడ ప్రజలు గత మూడు దశాబ్దాల నుంచి తనకు బ్రహ్మరథం పడుతున్నారన్నారు. చాంద్‌బాడాలో పార్క్, టౌన్‌హాల్, ట్రాఫిక్ పోలీస్ స్టేషన్, మంచి నీటి సదుపాయం కోసం పెద్ద ఎస్ఎస్ ట్యాంక్ నిర్మించిన విషయాన్ని ప్రజలకు గుర్తు చేశారు. అదేకాక సిసి రోడ్లు, డ్రైనేజీలు చాలా వరకు నిర్మించామన్నారు. ప్రస్తుతం ఉన్న వైసీపీ ప్రభుత్వం ఎటువంటి అభివృద్ధి కార్యక్రమాలు చేయలేదని ఆరోపించారు. ఈ కార్యక్రమంలో తిరువీధి ప్రసాద్, తిరువీధి మణికంఠ, మన్సూర్, గుర్రప్ప, మదార్, మహబూబ్‌బాషా, హుస్సేన్‌బాషా, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

**నంద్యాలలో వైసీపీకి భారీ షాక్**
నంద్యాల నందమూరు నగర్‌కు చెందిన సైరుద్దిన్, జాహిద్, గోపీ, మరో 50 మంది యువకులు వైసీపీని వీడి నందమూరి నగర్ జనసేన ఇన్‌చార్జ్ శివశంకర్ ఆధ్వర్యంలో జనసేన పార్టీలో చేరారు. వారిని టీడీపీ, జనసేన సమన్వయకర్త పిడతల సుధాకర్, పబ్బతి రవి, నగేష్‌లు పార్టీ కండువా కప్పి ఆహ్వానించారు. పార్టీలో చేరిన యువత మాట్లాడుతూ జనసేన సిద్ధాంతాలు నచ్చి పార్టీలో చేరామని, కూటమి అభ్యర్ధుల గెలుపుకు కృషి చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో సుహైల్, సాయి, మహమ్మద్, తదితరులు పాల్గొన్నారు.

**శిల్పాలను సాగనంపుతాం – తాతిరెడ్డి తులసిరెడ్డి**
రానున్న ఎన్నికల్లో శిల్పా సోదరులతోపాటు నంద్యాల ఎమ్మెల్యేను సాగనంపుతామని టీడీపీ రాష్ట్ర కార్యదర్శి తాతిరెడ్డి తులసిరెడ్డి అన్నారు. ఆదివారం వైయస్ఆర్ నగర్ 38వ వార్డు నందు తెలుగుదేశం పార్టీ పార్లమెంటరీ కార్యదర్శి ఎన్ఎండీ ఫిరోజ్, టీడీపీ రాష్ట్ర కార్యదర్శి, న్యాయవాది తాతిరెడ్డి తులసిరెడ్డిల సమక్షంలో సుగాలి సామాజిక వర్గానికి చెందిన సుమారు 50 కుటుంబాలు వైసీపీని వీడి టీడీపీలో పార్టీలో చేరారు. వైయస్ఆర్ నగర్ శివాలయం కాలువ కట్ట ప్రాంతానికి చెందిన సుమారు 100మంది కార్యకర్తలు వైసీపీని వీడి టీడీపీలో చేరారు. ఈ కార్యక్రమంలో దేరెడ్డి శివనాగి రెడ్డి, వడ్డె మనోజ్, రాంపుల్లయ్య, వడ్డె నాగేంద్ర, జగదీష్, సూరి, రవి, పుల్లన్న, రాజు నాయక్, బుగ్గరాముడు, మహిళలు తదితరులు పాల్గొన్నారు. ఫిరోజ్ మాట్లాడుతూ నంద్యాలలో టీడీపీ విజయం ఖాయమైందన్నారు. మెజార్టీ పైనే దృష్టి పెట్టామన్నారు. అనంతరం నందమూరి నగర్ 37వ వార్డు నందు టీడీపీ రాష్ట్ర కార్యదర్శి, న్యాయవాది తాతిరెడ్డి తులసిరెడ్డి సమక్షంలో సుమారు 50మంది వైసీపీని వీడి తెలుగుదేశం పార్టీలో చేరారు.


తెలుగుదేశం పార్టీలో చేరిన దృశ్యం

# ప్రచారంలో దూసుకుపోతున్న వైసీపీ నాయకులు


ప్రచారం చేస్తున్న వైసీపీ నాయకులు

**గడివేముల, మేజర్‌న్యూస్ :**
గడివేముల మండల కేంద్రంలో జడ్పీటీసీ ఆర్బి చంద్రశేఖర్ రెడ్డి ఆధ్వర్యంలో వైసీపీ ప్రచారం కార్యకర్తలు, అభిమానులతో నిర్వహించారు. వచ్చే ఎన్నికలలో వైసీపీని ఆదరించాలని వైసీపీ అభ్యర్థి ఎమ్మెల్యే కాటసాని రాంభూపాల్‌రెడ్డిగెని గెలిపించాలని కోరారు. ఆదివారం గ్రామంలో ఇంటింటికి తిరిగి వైసీపీ మేనిఫెస్టో కరపత్రాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా జడ్పీటీసీ ఆర్బి చంద్రశేఖర్ మాట్లాడుతూ వైసీపీతోనే రాష్ట్రంలో అన్ని వర్గాల ప్రజలకు సామాజిక న్యాయం జరుగుతుందని అన్నారు. అమలుకు సాధ్యమయ్యే హామీలను జగనన్న ఇస్తుంటే ఓర్వలేని టిడీపీ నాయకులకు భయం పట్టుకుందని అన్నారు. వైసీపీ ప్రభుత్వంతోనే సంక్షేమ అభివృద్ధి సాధ్యమని అన్నారు. ఈ నెల 13వ తేది జరగబోయే ఎన్నికలలో వైసీపీ అభ్యర్థులుగా ఎమ్మెల్యే కాటసాని రాంభూపాల్‌రెడ్డి, ఎంపీ పోచా బ్రహ్మానందరెడ్డి పోటీ చేయుచున్నారని వారిద్దరికి మీ అమూల్యమైన రెండు ఓట్లను ఫ్యాన్ గుర్తుపై వేసి గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో వైసీపీ నాయకులు బాలచెన్ని, దేశం నాగేశ్వరరెడ్డి, ఎంపీటీసీ మహేశ్వరరెడ్డి, రమణారెడ్డి, మధుసూదన్ గుప్తా, నంద్యాల వెంకటేశ్వర్లు, దేశం సంజీవరెడ్డి, ముస్లిం మైనారిటీ నాయకులు హోటల్ మహబూబ్ బాషా, షేక్ నబిరసూల్, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

# కోట కందుకూరులో కాంగ్రెస్ ప్రచారం

**ఆళ్లగడ్డ, మేజర్ న్యూస్ :**
ఆళ్లగడ్డ మండలంలోని కోటకందుకూరు ఎస్సీకాలనీ లో ఆదివారం కాంగ్రెస్ ఇంటింటికి ప్రచారం నిర్వహించింది. ఆళ్లగడ్డ నియోజకవర్గం కాంగ్రెస్ అభ్యర్థి బరగోడ్ల హుస్సేన్ బాష మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అధికారం చేపట్టిన వెంటనే 9 గ్యారెంటీలను తూచా తప్పకుండా పాటిస్తామన్నారు. ఆళ్లగడ్డ అభివృద్ధి కావాలంటే కాంగ్రెస్ పార్టీకి ఓటు వేసి గెలిపించాలన్నారు. మే 13న జరిగే ఎన్నికల్లో ఆళ్లగడ్డ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా నన్ను, నంద్యాల పార్లమెంట్ కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థిగా బరిలో ఉన్న లక్ష్మీ నరసింహ యాదవ్ కు హస్తం గుర్తుకు ఓటు వేసి గెలిపించాలనీ ఓటర్లను అభ్యర్థించారు. ఈ ప్రచార కార్యక్రమం లో కాంగ్రెస్ , జిల్లా ప్రధాన కార్యదర్శి వెస్లీ, సిరివెళ్ల మండల అధ్యక్షులు పసుపులేటి లక్ష్మీ నరసింహుడు, ఎస్సీ సెల్ ఆళ్లగడ్డ మండల అధ్యక్షులు ఓనమాల శేఖర్ , సలీం భాష, ఖాజా హుస్సేన్, మాలిక్, సత్తారు, అబ్దుల్ తదితరులు పాల్గొన్నారు.


ప్రచారం నిర్వహిస్తున్న దృశ్యం

# ఎకానమి

## APPSC, TSPSC గ్రూప్-1, 2 JL, DL

(గత వారంతరువాయి...)

**మహారత్న కంపెనీలు - అర్హత :**

భారతప్రభుత్వం 2010లో ఉన్నత మహారత్న వర్గాన్ని ఏర్పాటు చేసినది.

అర్హతలు :

1. నవరత్న హోదా ఉండాలి.
2. సెక్యూరిటీస్ అండ్ ఎక్స్ఛేంజ్ బోర్డ్ ఆఫ్ ఇండియా నిబంధనల ప్రకారం ఇండియన్ స్టాక్ ఎక్స్ఛేంజ్‌లో జాబితాలో నమోదు కాబడాలి.
3. పన్ను తర్వాత సగటు వార్షిక నికరలాభం గత మూడేళ్లలో 5,000 కోట్లు దాటాలి.
4. సగటు వార్షిక టర్నోవర్ మూడు సంవత్సరాలకు 25,000 కోట్లు ఉండాలి.
5. సగటు వార్షిక నికర విలువ మూడు సంవత్సరాలకు 15,000 కోట్లు ఉండడం మొదలైనవి మహారత్న కంపెనీ కావడానికి అర్హతలు. అదేవిధంగా మహారత్న హోదా గల కంపెనీలు 5,000 కోట్ల విలువ వరకు పెట్టుబడి పెట్టే స్వేచ్ఛను కలిగి ఉండాలి.

**8. భారతదేశంలో 2024 నాటికి ఎన్ని నవరత్న కంపెనీలు ఉన్నాయి?**

ఎ. 13 బి. 14 సి. 15 డి. 16

జవాబు : డి

వివరణ : నవరత్న హోదాను 1997లో 9 కంపెనీలకు కల్పించారు. నవరత్న కంపెనీలు కేంద్రప్రభుత్వం నుండి ఎటువంటి ఆమోదం లేకుండా రూ.1000 కోట్లవరకు పెట్టుబడి పెట్టవచ్చు. 2024 జనవరి నాటికి 16 పరిశ్రమలకు నవరత్న హోదా కలదు. వీటి జాబితా క్రింది విధంగా ఉంది.

| వ.సంఖ్య | కంపెనీపేరు | స్థాపించిన సంవత్సరం |
|---|---|---|
| 1. | భారత్ ఎలక్ట్రానిక్స్ లిమిటెడ్ | 1954 |
| 2. | హిందుస్థాన్ ఏరోనాటిక్స్ లిమిటెడ్ | 1940 |
| 3. | మహానగర్ టెలిఫోన్ నిగమ్ లిమిటెడ్ | 1986 |
| 4. | ఇంజనీర్స్ ఇండియా లిమిటెడ్ | 1965 |
| 5. | కంటైనర్ కార్పోరేషన్ ఆఫ్ ఇండియా లిమిటెడ్ | 1988 |
| 6. | నేషనల్ బిల్డింగ్స్ కన్‌స్ట్రక్షన్ కార్పోరేషన్ లిమిటెడ్ | 1960 |
| 7. | నేషనల్ అల్యూమినియం కంపెనీ లిమిటెడ్ | 1981 |
| 8. | నైవేలి లిగ్నైట్ కార్పోరేషన్ లిమిటెడ్ | 1956 |
| 9. | ఓఎన్‌జిసి విదేశీ లిమిటెడ్ | 1965 |
| 10. | నేషనల్ మినరల్ డెవలప్‌మెంట్ కార్పోరేషన్ లిమిటెడ్ | 1958 |
| 11. | రాష్ట్రీయ ఇస్పాత్ నిగమ్ లిమిటెడ్ | 1971 |
| 12. | షిప్పింగ్ కార్పోరేషన్ ఆఫ్ ఇండియా లిమిటెడ్ | 1961 |
| 13. | రైల్ వికాస్ నిగమ్ లిమిటెడ్ | 2003 |
| 14. | రాష్ట్రీయ కెమికల్స్ & ఫెర్టిలైజర్స్ లిమిటెడ్ | 1978 |
| 15. | ఐఆర్‌సిటిసి ఇంటర్నేషనల్ లిమిటెడ్ | 1976 |
| 16. | ఆర్‌ఐటిఇఎస్ లిమిటెడ్ | 1974 |

**మినీరత్న :**

2023 నాటికి 74 మినీరత్న కంపెనీలు ఉన్నాయి. వీటిని 62 మినీరత్న కేటగిరి-1 మరియు 12 మినీరత్న కేటగిరి-2 కంపెనీలుగా విభజించారు. వరుసగా మూడు సంవత్సరాల పాటు నిరంతర లాభాలు పొందుతూ సగటున సంవత్సరానికి ఆర్జించిన లాభం తప్పనిసరిగా 30 కోట్ల రూపాయలు ఉండే సంస్థలకు మినీరత్న-1 హోదా ఇస్తారు.

ఆర్థిక స్వయంప్రతిపత్తి పరంగా మినీరత్న-1 ఎంటర్‌ప్రైజెస్ కొన్ని షరతులకు లోబడి ప్రభుత్వ అనుమతి పొందకుండానే ఒక ప్రాజెక్టులో రూ. 100 కోట్ల వరకు పెట్టుబడి పెట్టవచ్చు. మినీరత్న-2 ఎంటర్‌ప్రైజెస్ గరిష్ట పరిమితి రూ.50కోట్లు. ఈ పరిమితులను వరుసగా రూ.500 కోట్లు మరియు రూ. 250 కోట్లకు పెంచారు.

**9. క్రింది జతలలో ఏది తప్పుగా జతచేయబడింది?**

ఎ. భారత్ సంచార్ నిగమ్ లిమిటెడ్ - మినీరత్న
బి. ఎయిర్‌పోర్ట్ అథారిటీ ఆఫ్ ఇండియా - నవరత్న
సి. హిందుస్థాన్ ఏరోనాటిక్స్ లిమిటెడ్ - నవరత్న
డి. ఇండియన్ ఆయిల్ కార్పోరేషన్ లిమిటెడ్ - మహారత్న

జవాబు : బి

వివరణ : భారత ప్రభుత్వం ఫిబ్రవరి 2009లో ఎయిర్‌పోర్ట్ అథారిటీ ఆఫ్ ఇండియా (ఏఏఐ) కంపెనీకి మినీరత్న కేటగిరి -1 హోదాను ఇచ్చినది.

# పారిశ్రామిక రంగం

**భారతదేశంలో ఖాయిలా పడ్డ పరిశ్రమలు - నివారణా చర్యలు :**

సిక్ ఇండస్ట్రీస్ కంపెనీ చట్టం -1985 ప్రకారం, ఒక కంపెనీ యొక్క నష్టాలు మరియు అప్పుల మొత్తం దాని ఆస్తుల కంటే ఎక్కువగా ఉంటే దానిని ఖాయిలా పడ్డ పరిశ్రమ అంటారు. సిక్ యూనిట్లు, (బ్రేక్-ఈవెన్ పాయింట్ (మొత్తం రాబడి = మొత్తం ఖర్చు) కంటే తక్కువగా పనిచేస్తాయి. వాటి దీర్ఘకాలిక మనుగడ కోసం, నిధుల కోసం బాహ్య వనరులపై ఆధారపడవలసి ఉంటుంది.

నేషనల్ టెక్స్‌టైల్ కార్పోరేషన్ లిమిటెడ్ (ఎన్‌టిసి) ఏప్రిల్ 1968లో ప్రభుత్వం స్వాధీనం చేసుకున్న ప్రైవేటురంగంలో అనారోగ్య వస్త్ర పరిశ్రమల వ్యవహారాల నిర్వహణ కోసం స్థాపించబడినది.

కంపెనీచట్టం - 1956 ప్రకారం 31 జులై 1970లో కాటన్ కార్పోరేషన్ ఆఫ్ ఇండియా లిమిటెడ్ (సిసిఐ) ను స్థాపించారు. రైతుల నుండి పత్తిని కొనుగోలు చేసి వివిధ నూలు మిల్లులకు సప్లయి చేస్తోంది.

ది ఇండస్ట్రియల్ రీకన్‌స్ట్రక్షన్ కార్పోరేషన్ ఆఫ్ ఇండియా లిమిటెడ్ (ఐఆర్‌సిఐ), అనారోగ్యంతో ఉన్న పారిశ్రామిక సంస్థల పునరావాసం కోసం 1971లో స్థాపించబడినది. ఖాయిలా పడిన పరిశ్రమలకు విత్త సహాయాన్ని అందించడం దీని ముఖ్య విధి. 1985లో ఇండస్ట్రియల్ రీకన్‌స్ట్రక్షన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఐఆర్‌బిఐ) గా పునర్నిర్మించబడింది.

ఎన్.డి. తివారి కమిటీ సూచనల మేరకు 1985లో సిక్ ఇండస్ట్రీస్ కంపెనీ చట్టాన్ని ఏర్పాటు చేసారు. ఖాయిలా పడ్డ పరిశ్రమల నష్ట నివారణ చర్యలు, మరియు నియమ నిబంధనలను ఈ చట్టంలో రూపొందించారు.

సిక్ ఇండస్ట్రియల్ కంపెనీల చట్టం 1985 ప్రకారం ఏప్రిల్ 1987లో బోర్డ్ ఫర్ ఇండస్ట్రియల్ & ఫైనాన్షియల్ రీకన్‌స్ట్రక్షన్ సంస్థను ఏర్పాటు చేసారు. జబ్బుపడిన పారిశ్రామిక సంస్థల ఆర్థిక మరియు కార్యాచరణ పునర్నిర్మాణాన్ని అందించడం మరియు వాటిని పునరుద్ధరించడం మరియు పునరావాసం కల్పించడం దీని ప్రధాన విధి. ఖాయిలా పడ్డ సంస్థ మూసివేత, విలీనం మరియు కొనసాగింపు నిర్ణయాలను ఈ బోర్డ్ తీసుకుంటుంది.

ఖాయిలా పడ్డ సంస్థకు, భారమైన ఉద్యోగులను తగ్గించడం, ఖర్చులను ఆదా చేయడం మరియు ఉత్పాదకతను మెరుగుపరచడం కోసం స్వచ్ఛంద పదవీ విరమణ పథకం (వాలంటరీ రిటైర్‌మెంట్ స్కీమ్) 1998లో ప్రవేశపెట్టారు.

ఖాయిలా పడిన పరిశ్రమలను పునరుద్ధరించడానికి వీలుకాని పరిస్థితుల్లో 1999లో ఎక్జిట్ పాలసీని ఏర్పాటు చేసారు.

జాతీయ పునరుద్ధరణ నిధిని (నేషనల్ రెన్యువల్ ఫండ్ - ఎన్ఆర్ఎఫ్) ఫిబ్రవరి 1992లో 20 కోట్లతో ఏర్పాటు చేసారు. ఖాయిలా పడిన పరిశ్రమలను ఆదుకోవడానికి ఈ నిధిని ఏర్పరిచారు. ఫిబ్రవరి 2000లో ఎన్ఆర్ఎఫ్ రద్దు చేయబడినది.

భారతదేశంలో అనారోగ్యంతో ఉన్న పారిశ్రామిక సంస్థలకు పునరావాసం కల్పించడానికి ఇండస్ట్రియల్ ఇన్వెస్ట్‌మెంట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఐఐబిఐ) ను 1997లో ఏర్పాటు చేసారు. ఖాయిలా పడిన పరిశ్రమల విత్త సహాయాన్ని అందించడం కోసం 1971లో ఏర్పాటు చేసిన ఐఆర్‌సిఐ కి 1985లో చట్టబద్ధత కల్పించి ఐఆర్‌బిఐగా మార్చారు. తర్వాత దీనిని 1997లో ఐఐబిఐగా పేరు మార్చారు.

ఖాయిలా పడ్డ సంస్థల పునర్నిర్మాణం, పునరుజ్జీవనంపై సలహాలివ్వడం కోసం 2004లో బోర్డ్ ఆఫ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ పబ్లిక్ సెక్టార్ ఎంటర్‌ప్రైజెస్ (బిఆర్‌పిఎస్ఇ)ను ఏర్పాటు చేసారు. ఇది పెట్టుబడుల ఉపసంహరణ లేదా సంస్థలను మూసివేయడంలో సూచనలు చేస్తుంది.

**పారిశ్రామిక విత్త సంస్థలు :**

పారిశ్రామిక సంస్థలు వాటి ఉత్పాదక కార్యకలాపాలకు వెచ్చించే విత్తం మొత్తాన్ని పారిశ్రామిక విత్తం అంటారు. వివిధ మూలాల నుండి సేకరించిన విత్తాన్ని పరిశ్రమలలో స్థిర మూలధనం, చర మూలధనంగా ఉపయోగిస్తాయి. పరిశ్రమలు తమకు కావలసిన మూలధనాన్ని క్రింద పేర్కొన్న వివిధ మార్గాల ద్వారా సమకూర్చుకుంటాయి.

1. పారిశ్రామిక కంపెనీలు డిబెంచర్లను, బాండ్ల ను జారీ చేయడం ద్వారా దీర్ఘకాలిక విత్తాన్ని పొందు తాయి.
2. పారిశ్రామిక విత్తానికి మరొక ఆధారం ప్రజల నుండి డిపాజిట్లు స్వీకరించడం
3. పారిశ్రామిక విత్త సంస్థల నుండి స్వల్పకాలిక, దీర్ఘకాలిక ఋణాలు తీసుకుంటాయి.
4. మార్కెట్‌లోకి వాటాలను జారీ చేయడం ద్వారా విత్తాన్ని సమకూర్చుకుంటాయి.
5. కంపెనీ, తనకు వచ్చిన లాభాలను పున:పెట్టుబడుల కోసం ఉపయోగించడం.
6. పరిమాణాత్మకంగా ఎక్కువ ప్రాధాన్యమైన మూలం సంస్థలోనే పొదుపు చేసుకోవడం.

**1. భారతపారిశ్రామిక విత్త కార్పోరేషన్ లిమిటెడ్ (ఇండస్ట్రియల్ ఫైనాన్స్ కార్పోరేషన్ ఆఫ్ ఇండియా-ఐఎఫ్‌సిఐ) :** జులై 1, 1948న భారత ప్రభుత్వంచే స్థాపించబడిన మొట్టమొదటి ఆర్థిక సంస్థ. ఐఎఫ్‌సిఐ అనేది ప్రభుత్వ రంగంలోని నాన్-బ్యాంకింగ్ ఫైనాన్షియల్ కంపెనీ. 1 జులై 1993లో పబ్లిక్ కంపెనీగా మార్చబడింది. ప్రస్తుతం దీనిని ఇండస్ట్రియల్ ఫైనాన్స్ కార్పోరేషన్ ఆఫ్ ఇండియా లిమిటెడ్‌గా పిలుస్తున్నారు.

ఐఎఫ్‌సిఐ కొత్త ప్రాజెక్టులను ఏర్పాటు చేయడానికి, పాత ప్రాజెక్టుల విస్తరణకు, ఆధునికీకరణకు అవసరమైన మధ్యకాలిక, దీర్ఘకాలిక పరపతిని సమకూర్చుతుంది. ప్రస్తుతం ఐఎఫ్‌సిఐలో ఐడిబిఐ, సహకార బ్యాంకులు, ఎల్ఐసి,వాణిజ్య బ్యాంకులకు వాటాలున్నాయి.

**విధులు :**

1. పారిశ్రామిక సంస్థలకు 25 సంవత్సరాల కాలపరిమితి ఉన్న ఋణాలు దేశీయ కరెన్సీలో మంజూరు చేస్తుంది. కొన్ని ప్రత్యేక పరిశ్రమలకు విదేశీ కరెన్సీలో కూడా ఋణాలు ఇస్తుంది.
2. ప్రత్యక్షంగా విత్త సహాయం అందించడం ఈ సంస్థ ప్రధాన విధి.
3. పారిశ్రామిక సంస్థలకు మూలధన మార్కెట్‌లో ఋణాలకు హామీ ఇవ్వడం ద్వారా వాటి నిధుల సేకరణకు తోడ్పడుతుంది.
4. పారిశ్రామిక సంస్థలు స్వదేశంలో కాని, విదేశాల నుండి కాని యంత్ర సామాగ్రి కొనుగోలుకు సంబంధించిన వాయిదా చెల్లింపులకు హామీ ఇస్తుంది.
5. నూతనంగా ఏర్పాటు చేసే చిన్న, మధ్యతరహా పరిశ్రమలను గుర్తించడం, నిర్వహించడం మొదలైన అంశాల్లో మార్గదర్శకత్వం వహిస్తుంది.
6. పారిశ్రామిక సంస్థల షేర్లు, డిబెంచర్లను కొనుగోలు చేస్తుంది.
7. వెనుకబడిన ప్రాంతాల్లో ఏర్పాటు చేసే పారిశ్రామిక సంస్థలకు ప్రత్యేక రాయితీ ఇస్తుంది.
8. ఔత్సాహిక ఉద్యమదారులకు ప్రోత్సాహకాలు, సాంకేతిక శిక్షణ ఇస్తుంది.
9. విదేశీ సంస్థల నుండి విదేశీ కరెన్సీలో తీసుకున్న ఋణాలకు హామీ ఇస్తుంది.

**2. భారత పారిశ్రామిక అభివృద్ధి బ్యాంకు (ఇండస్ట్రియల్ డెవలప్‌మెంట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా -ఐడిబిఐ) :** ఐడిబిఐ 1964 జులై1న రిజర్వు బ్యాంకుకు అనుబంధ బ్యాంకుగా వెలిసింది. 1976 ఫిబ్రవరి 16న కేంద్ర ప్రభుత్వ యాజమాన్యం కిందకు బదిలీ చేయడం ద్వారా ప్రభుత్వరంగ సంస్థగా రూపొం దింది. 2004 అక్టోబరు1న ఐడిబిఐ లిమిటెడ్‌గా మార్పు చెందింది. 2004 అక్టోబర్ నుండి షెడ్యూల్డ్ బ్యాంకుగా పనిచేస్తోంది.

ఇతర పారిశ్రామిక విత్త సంస్థలను సమన్వయం చేస్తూ, పారిశ్రామిక సంస్థలకు శిఖరాగ్ర బ్యాంక్‌గా చెలామణి అవుతున్నది.

**విధులు :**

1. ఇది పరిశ్రమలకు ప్రత్యక్ష, పరోక్ష దీర్ఘకాలిక విత్త సహాయాన్ని అందిస్తుంది.
2. వెనుకబడిన ప్రాంతాల్లో స్థాపించే పారిశ్రామిక సంస్థలకు వడ్డీ రాయితీ, సబ్సిడీలతో కూడిన ఋణాలను మంజూరు చేస్తుంది.
3. పారిశ్రామిక సంస్థలకు మూలధన ఉత్పత్తి సంస్థల నుండి యంత్రాలను వాయిదాల పద్ధతిలో కొనడానికి సహాయపడుతుంది.
4. అభివృద్ధి బ్యాంకుల సిబ్బందికి శిక్షణ ఇవ్వడం, ఔత్సాహిక ఉద్యమదారులకు ప్రాజెక్టు ఎంపికలో సాంకేతిక సహాయం చేయడం.
5. నూతన పారిశ్రామిక సంస్థల ఏర్పాటుకు తోడ్పడుతుంది.
6. గ్రీన్‌ఫీల్డ్ ప్రాజెక్టులు, వాటి ఆధునీకీకరణ, విస్తరణకు కావలసిన దీర్ఘకాలిక విత్త సహాయాన్ని అందిస్తుంది.
7. కార్పోరేట్ క్లయింట్‌ల అవసరాలను తీర్చడానికి ఎక్విప్‌మెంట్ ఫైనాన్స్, ఆస్తుల పరపతి, కార్పోరేట్ రుణాలు వంటి వివిధ సదుపాయాలను సమకూర్చుతుంది.

**3. భారత పారిశ్రామిక, పరపతి పెట్టుబడి కార్పోరేషన్ లిమిటెడ్ (ఇండస్ట్రియల్ క్రెడిట్ & ఇన్వెస్ట్‌మెంట్ కార్పోరేషన్ ఆఫ్ ఇండియా - ఐసిఐసిఐ) :** ప్రయివేటు రంగంలోని చిన్న, మధ్యతరహా పరిశ్రమల అభివృద్ధి కోసం విత్త సహాయాన్ని అందించడానికి ఐసిఐసిఐని 1951, జనవరిలో స్థాపించారు. ప్రస్తుతం దేశంలో రెండో అతిపెద్ద బ్యాంక్‌గా ఉంది. ఇది భారత్‌లో తొలి యూనివర్సల్ బ్యాంక్.

2002 మే 3న ఐసిఐసిఐ బ్యాంకు లిమిటెడ్‌ను ఐసిఐసిఐలో విలీనం చేయడం ద్వారా దేశంలో మొదటి యూనివర్సల్ బ్యాంకుగా ఆవిర్భవించింది. భారతదేశంలోని బ్యాంకులు, బీమా సంస్థలు, అమెరికా సంస్థలు, వ్యక్తులు, ఇంగ్లాండుకు చెందిన వినిమయ బ్యాంకులు, భారత్‌లోని సాధారణ ప్రజానీకం ఈ సంస్థలో వాటాదారులుగా ఉన్నారు.



ఎం.అన్నారెడ్డి
సీనియర్ ఫ్యాకల్టీ
హనుమకొండ.

సూర్య



# చంద్రబాబు కుయుక్తులకు కాలం చెల్లింది

## – ఎమ్మెల్యే శిల్పా రవిచంద్రకిషోర్‌రెడ్డి

**నంద్యాల, మేజర్‌న్యూస్ బ్యూరో :** మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కుయుక్తులకు ఇక కాలం చెల్లిందని నంద్యాల వైసీపీ ఎమ్మెల్యే అభ్యర్థి శిల్పా రవిచంద్ర కిషోర్ రెడ్డి పేర్కొన్నారు. ఎవరెన్ని కుట్రలు చేసినా ప్రజలు జగనన్న వైపే ఉన్నారన్నారు. ఆదివారం నంద్యాలలోని 18వ వార్డులో మాజీ మున్సిపల్ చైర్ పర్సన్, కౌన్సిలర్, దేశం సులోచన, ఇంచార్జి దేశం సుధాకర్ రెడ్డిల ఆధ్వర్యంలో శిల్పా రవిచంద్ర కిషోర్ రెడ్డి, ఎంపీ పోచా బ్రహ్మానంద రెడ్డిలు ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ప్రజలు వారిని గజమాలతో సత్కరించి అడుగడుగునా అపూర్వ స్వాగతం పలికారు. ఎన్నికల నేపథ్యంలో గత 5 సంవత్సరాలలో వైయస్ జగన్‌మోహన్ రెడ్డి ముఖ్యమంత్రిగా రాష్ట్ర ప్రజలకు చేసిన మంచి కార్యక్రమాలను అలాగే నంద్యాలలో తాను చేసిన అభివృద్ధి చేసిన కార్యక్రమాల గురించి ప్రజలకు వివరిస్తూ ఎన్నికల కరపత్రాలను అందజేశారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ టీడీపీ మోసపు హామీలను మానిఫోస్టోలో చూపినా ప్రజలు నమ్మరన్నారు. నంద్యాలలో కేవలం మూడేళ్లలో సాధారణ ఎమ్మెల్యేగా అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టామన్నారు. 21 సంవత్సరాలు అధికారంలో ఉన్నా టీడీపీ ఎమ్మెల్యే అభ్యర్థి ఫరూక్ నంద్యాలలో చేసిన అభివృద్ధి ఏమైనా ఉందా అని సూటిగా ప్రశ్నించారు. నంద్యాల జిల్లాలో నంద్యాలను నెంబర్ వన్ స్థానంలో నిలబెడతానన్నారు. జగన్ మేనిఫెస్టోను తూచ తప్పకుండా నెరవేరుస్తానన్నారు. టీడీపీ నాయకులు ఆఖరి అవకాశం ఇవ్వాలని కోరడం, ముసలి కన్నీరు కారుస్తున్నారని ఎద్దేవా చేశారు. పెన్షన్‌ను రాబోయే రోజుల్లో లబ్దిదారుల ఇంటి వద్దకే అందజేయడం జరుగు తుందన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర బెస్త సంఘం డైరెక్టర్ చంద్రశేఖర్, బీపీ మధుసూదన్ రెడ్డి, వార్డు వైసీపీ నాయకులు గోవింద్ రెడ్డి, నారాయణ రెడ్డి, వెంకటేశ్వర రెడ్డి, గోపాల్ రెడ్డి, ప్రసాద్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

### నంద్యాల ముఖచిత్రాన్ని మార్చిన ఘనత ఎమ్మెల్యే శిల్పాదే

### – శిల్పా మహిళా బ్యాంకు ఛైరెపర్సన్ నాగిని రవి సింగారెడ్డి



మాట్లాడుతున్న శిల్పా రవిచంద్రకిషోర్‌రెడ్డి

నవనందుల కోట నంద్యాలను అభివృద్ధి పథంలో నడిపిస్తూ నంద్యాల ముఖ చిత్రాన్ని మార్చిన ఘనత ఎమ్మెల్యే శిల్పా రవిచంద్ర కిషోర్ రెడ్డిదేనని నాగిని రవి సింగారెడ్డి పేర్కొన్నారు. ఆదివారం నంద్యాల 29వ వార్డులో మున్సిపల్ చైర్ పర్సన్ మాబున్నీసా, వార్డు ఇంచార్జి ఖలీల్ బాష, మహబూబ్ బాషల ఆధ్వర్యంలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ముఖ్యమంత్రి జగన్ మోహన్‌రెడ్డి ప్రభుత్వంలో ప్రజలకు అందించిన సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలను వివరిస్తూ ఎన్నికల కరపత్రాలను అందజేశారు. నంద్యాల నియోజకవర్గంలో ఎమ్మెల్యే శిల్పా రవిచంద్ర కిషోర్ రెడ్డి చేపట్టిన అభివృద్ధి సేవా కార్యక్రమాలను ప్రజలకు వివరించారు. ఆమె మాట్లాడుతూ ముఖ్యమంత్రి జగన్ నాయకత్వంలో ఎమ్మెల్యే శిల్పా రవిచంద్ర కిషోర్ రెడ్డి విజన్ ఉన్న నాయకుడుగా నంద్యాల అభివృద్ధిలో ముఖ చిత్రాన్ని మార్చారన్నారు. నవ నందుల కోటలో నంద్యాల నలు దిశలలో చేపట్టిన అభివృద్ధి రానున్న భవిష్యత్తు తరాలకు సాక్షులుగా నిలుస్తాయన్నారు. మూడేళ్ల వ్యవధిలో నంద్యాల జిల్లాగా రూపాంతరం చెందడం జరిగిందన్నారు. దశాబ్దాల కల అయిన మెడికల్ కళాశాల ఏర్పాటు చేయడం, చిన్న చెరువు కట్టపై సుందరమైన, ఆహ్లాదకరమైన పార్కును నిర్మించడం జరిగిందన్నారు. పట్టణంలో 8 పార్కులు, 5 అర్బన్ హెల్త్ సెంటర్లు, ఏపీ మోడల్ స్కూల్ నిర్మాణం, ఐటీఐ కళాశాల ఏర్పాటు, ఉర్దూ కళాశాల భవన నిర్మాణాలకు స్థలం కేటాయింపుకు నిధులు మంజూరు, ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాల నూతన భవన నిర్మాణం చేయడం జరిగిందన్నారు. నంద్యాల ప్రజల శాశ్వత నీటి సమస్య పరిష్కారానికి రూ.154 కోట్లతో అమృత్ పథకం, అనేక అభివృద్ధి పనులను పూర్తి చేసిన ఘనత శిల్పా రవిదేనని అన్నారు. ఈ కార్యక్రమంలో బాదుల్లా, చాంద్‌బాష, హుసేన్ బాష, జాకీర్, మల్లి, హరి, రంగారావు, కరీముల్లా, శ్రీనివాసులు, అయ్యన్న, వైసీపీ నాయకులు, ప్రజలు పాల్గొన్నారు.

### ప్రజా సంక్షేమం ఆకాంక్షించే నాయకులకు పట్టం కట్టండి : శిల్పారెడ్డి, ధరణిరెడ్డి

రాజకీయాల్లో పని చేసే వారిలో ప్రజాసంక్షేమాన్ని ఆకాంక్షించే నాయకులకు పట్టం కట్టాలని ఎమ్మెల్యే సోదరి శిల్పారెడ్డి, ధరణిరెడ్డిలు కోరారు. ఆదివారం యాళ్ళూరు గ్రామంలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. వైసీపీ అందించిన సంక్షేమ పథకాలు అభివృద్ధితోపాటు నంద్యాల నియోజకవర్గంలో చేపట్టిన అభివృద్ధిని భవిష్యత్తు కార్యక్రమాలను ప్రజలకు వివరించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ ప్రజలను మోసం చేసేందుకు టీడీపీ నాయకులు ప్రజల వద్దకు వస్తున్నారన్నారు . కల్లబొల్లి మాటలను నమ్మవద్దన్నారు . నంద్యాల ప్రజలకు అందుబాటులో ఉంటూ సొంత నిధులతో సేవ చేస్తున్న ఎమ్మెల్యే శిల్పా రవిని గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో బిపి రామచంద్రారెడ్డి, బెక్కం రామచంద్రారెడ్డి, గోకారి, మగ్బుల్ హుసేన్, సుధాకర్‌రెడ్డి, జ్యోతి, భారతి, సుబ్బారెడ్డి, ఈశ్వర్‌రెడ్డి, మోహన్‌రెడ్డి, శివరామిరెడ్డి, వెంకట రామిరెడ్డి, మూలేశ్వరరెడ్డి, కళ్యాణి, కె. వెంకట రామిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

### వెంకటేశ్వరపురంను మున్సిపాలిటిలో చేర్చిన ఘనత శిల్పా రవిదే : శిల్పా రమాదేవి

నంద్యాల మండలం వెంకటేశ్వరపురం గ్రామాన్ని నంద్యాల మున్సిపాలిటిలో చేర్చిన ఘనత ఎమ్మెల్యేదేనని శిల్పా రమాదేవి అన్నారు. ఆదివారం ఆమె వెంకటేశ్వరపురంలో ఎన్నికల ప్రచారంలో పాల్గొన్నారు. ఆమె మాట్లాడుతూ ఐదేళ్ళలో నంద్యాల ఎమ్మెల్యే నియోజకవర్గంలో అభివృద్ధిని పరుగులు పెట్టించారన్నారు. కేవలం మూడు సంవత్సరాల కాలంలోనే ఈ ఘనత సాధించారన్నారు. మరోసారి అవకాశం కల్పిస్తే మరింత అభివృద్ధి చేసి చూపెడతారన్నారు. ఈ కార్యక్రమంలో వెంకటేశ్వరరెడ్డి, సుధాకర్‌రెడ్డి, మనోహర్, తిక్కారెడ్డి, మురళీధర్‌రెడ్డి, సురేంద్రారెడ్డి, సుబ్బారావు, గ్రామ వైసీపీ నాయకులు, కార్యకర్తలుక పాల్గొన్నారు.

---

పరిశ్రమలు తీసుకొచ్చి

# యువతకు ఉద్యోగవకాశాలు కల్పిస్తా: టీజీ భరత్

**కర్నూలు, మేజర్‌న్యూస్‌ప్రతినిధి:** కర్నూలుకు పరిశ్రమలు తీసుకవచ్చి యువతకు ఉద్యోగవకాశాలు కల్పిస్తానని కర్నూలు నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ అభ్యర్థి టీజీ భరత్ అన్నారు. ఆదివారం నగరంలో ఉన్న స్విమ్మింగ్‌పూర్, బిక్యాంపు గ్రౌండ్‌లో వాకర్స్, క్రీడాకారులను ఆయన కలిసి మాట్లాడారు. ఎన్నికల్లో సైకిల్ గుర్తుకు ఓటు వేసి తనను గెలిపించాలని కోరారు. 40ఏళ్లుగా నిస్వార్థంగా కర్నూలు ప్రజలకు సేవ చేస్తున్నట్లు గుర్తు చేశారు. కుల, మతాలకు అతీతంగా ప్రజలకు మంచి చేశామన్నారు. క్రీడాకారులకు ఎల్లప్పుడూ అండగా ఉండి ప్రోత్సహం అందిస్తామన్నారు. అధికారంలో ఉంటే కర్నూలును ఎక్కువ అభివృద్ధి చేసేందుకు అవకాశం ఉంటుందన్నారు. పారిశ్రామికవేత్తగా తనకున్న అనుభవంలో తప్పకుండా కంపెనీలు తీసుకవస్తానన్నారు. ఈ ప్రభుత్వంలో అన్ని వర్గాల ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొన్నారన్నారు. యువతకు ఉద్యోగాల నోటిఫికేషన్లు లేకుండా పోయిందన్నారు. తాను గెలిచి తమ ప్రభుత్వం వచ్చాక ఐదేళ్లలో వీటన్నింటిని పూర్తి చేస్తాని హామీ ఇచ్చారు. ప్రజలు తనకు ఎమ్మెల్యేగా ఒక్క అవకాశం ఇవ్వాలని ఆయన కోరారు. ఈ సందర్భంగా క్రికెట్, బాస్కెట్‌బాల్, వాలీబాల్ ఆడి క్రీడాకారులను ఆయన ఉత్సాహపరిచారు.



వాలీబాల్ ఆడుతున్న దృశ్యం

---

ఎంపీపీ పదవి ఆశపెట్టి దళిత కుటుంబాన్ని

# మోసం చేసింది వాస్తవం కాదా బుగ్గన : కోట్ల

**బేతంచెర్ల, మేజర్‌న్యూస్ :** 2014 స్థానిక సంస్థల ఎన్నికలలో దళితులైన రూబెన్ భార్య సుబ్బమ్మకు ఎంపీపీ టికెట్ ఇస్తానని ఆశ చూపి రూ.20 లక్షల రూపాయలు తీసుకొని,చివరి నిమిషంలో మీకు అనుకూలంగా ఉన్న గజ్జి కిట్టమ్మకు ఎంపీపీ పదవి ఇవ్వడం మోసం కాదా బుగ్గన అంటూ కోట్ల సెటైర్లు వేశారు. విద్యావంతురాలైన సుబ్బమ్మను కాదని మీకు అనుకూలమైన, మీ మాటకు ఎదురు చెప్పని కిట్టమ్మకు ఎంపీపీ పదవి ఇవ్వడం ఎంతవరకు సమంజసం అంటూ ఎద్దేవా చేశారు. కోట్ల కుటుంబంలో పెద్దాయనగా పిలువబడే కోట్ల విజయభాస్కర్ రెడ్డి ఉమ్మడి రాష్ట్రానికి రెండు సార్లు ముఖ్యమంత్రిగా ఆయన కుమారునిగా ఎంపీగా గెలిచి కేంద్ర రైల్వే శాఖ సహాయమంత్రిగా ,కోట్ల సుజాతమ్మ డోన్ ఎమ్మెల్యేగా గెలిచి ఏనాడు ఎవరి దగ్గర పైసా తీసుకోకుండా ప్రజా సేవలో ప్రజలకు సేవ చేశామని అన్నారు. 2014, 2019 ఎన్నికల్లో ఎమ్మెల్యే గా గెలిచి ఆర్థికమంత్రిగా అభివృద్ధి ముసుగులో అనతి కాలంలో కోట్లకు పడగ లెత్తావని విమర్శించారు. నీవు రాజకీయాలకు రాకముందు, వచ్చిన తర్వాత నీ ఆస్తులపై మా ఆస్తులపై చర్చకు సిద్ధమా అంటూ సవాల్ విసిరారు.ఎంపీపీ పదవి కోసం రూ. 20 లక్షలు తీసుకొని దళిత కుటుంబాన్ని నమ్మించి మోసం చేయడం నీ సహజ నైజం అంటూ ఎద్దేవాతో విమర్శలు గుప్పించాడు.ఇటీవల ఎన్నికల ఆఫిడవిట్ లో ఎన్నికల ఫారాన్ని అసంపూర్తిగా నింపి ఖాళీగా ఉంచడమే కాకుండా, ఆర్వో ని బెదిరించి నామినేషన్ పత్రాన్ని సరి చేసుకున్నది వాస్తవం



కాదా అన్నారు. అలాగే పాణ్యం సిమెంట్ ఫ్యాక్టరీ ని అడ్డుపెట్టుకొని రూ. కోట్ల రూపాయలను దోచుకోలేదా,ఫ్యాక్టరీలో నిరుద్యోగులకు ఉపాధి అవకాశాలు కల్పిస్తామని చెప్పి సిమెంట్ నగర్ వాసులను మోసం చేయలేదా అన్నారు. టిడిపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే మీ ప్రభుత్వ అవినీతి పై విచారణ జరిపి చర్యలు తప్పవని హెచ్చరించారు. ఎలాంటి అవినీతి మచ్చలేని తమ కుటుంబ సభ్యులపై విమర్శలు చేయడం తగదని,చేతనైతే నిరూపించు అంటూ మరోమారు సవాలు విసిరారు.ఈ సమావేశంలో మండల కన్వీనర్ ఉన్నాం ఎల్ల నాగయ్య, బుగ్గన ప్రభాకర్ రెడ్డి, ఆనంద్ రెడ్డి, బుగ్గన ప్రసన్న లక్ష్మీ, గౌరు రామి రెడ్డి, భీమేశ్వర రెడ్డి, తిరుమలేష్ చౌదరి, షేక్షా చౌదరి, రవీంద్ర నాయక్, రూబెన్, మేకల నాగరాజు,జన సేన నాయకులు చల్లా మద్దిలేటితదితరులు పాల్గొన్నారు.

---

పోలింగ్ కేంద్రాల్లో

# వెబ్‌కాస్టింగ్ ద్వారా పోలింగ్ పర్యవేక్షణ

## – జిల్లా ఎన్నికల అధికారి/ జిల్లా కలెక్టర్ జి.సృజన

**కర్నూలు, మేజర్‌న్యూస్‌ప్రతినిధి:** జిల్లాలోని మొత్తం 8నియోజకవర్గాల్లోని అన్ని(2204) పోలింగ్‌కేంద్రాల్లో వెబ్‌కాస్టింగ్ ద్వారా పోలింగ్‌ను పర్యవేక్షించడం జరుగుతుందని జిల్లా ఎన్నికల అధికారి/ జిల్లా కలెక్టర్ జి.సృజన పేర్కొన్నారు. ఆదివారం ఆమె విలేఖరులతో మాట్లాడారు. ప్రతిపోలింగ్ కేంద్రంలో ఓటింగ్ ప్రక్రియను పరిశీలించడానికి ఒక కెమెరా, పోలింగ్ కేంద్రం వెలుపలి దృశ్యాలను వీక్షించడానికి ఇంకో కెమెరాలను మొత్తం రెండు కెమెరాలను ఏర్పాటు చేస్తున్నామన్నారు. మొత్తం 2204పోలింగ్‌కేంద్రాల్లో 4408 కెమెరాలను ఏర్పాటు చేసి వెబ్‌కాస్టింగ్ ద్వారా పోలింగ్‌ను పర్యవేక్షించడం జరుగుతుందన్నారు. గతంలో సమస్యాత్మక పోలింగ్‌కేంద్రాల్లో మాత్రమే కెమెరాలు ఏర్పాటు చేయడం జరిగేదని, అయితే ఈసారి జిల్లాలో ఎక్కడా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరుగకుండా ప్రశాంత వాతావరణంలో, పారదర్శకంగా పోలింగ్ ప్రక్రియ జరిగేందుకు వీలుగా అన్ని పోలింగ్ కేంద్రాల్లో వెబ్‌కాస్టింగ్ ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. పోలింగ్ కేంద్రాల్లో వెబ్‌కాస్టింగ్ నిర్వహిస్తున్నప్పుడు ఏదైనా సాంకేతిక సమస్యలు వస్తే వాటిని పరిష్కరించేందుకు టెక్నికల్ టీమ్లో కలెక్టరేట్‌లో కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. మే 11, 12వతేదీల్లో డ్రై రన్ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. పోలింగ్ రోజున అబ్జర్వులు, జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా ఎస్పీ, సీఈవో కార్యాలయం, కేంద్ర ఎన్నికల కమీషన్ అధికారులు వెబ్‌కాస్టింగ్ ద్వారా పో8లింగ్ ప్రక్రియను పర్యవేక్షిస్తారని కలెక్టర్ తెలిపారు.



మాట్లాడుతున్న జిల్లా కలెక్టర్

# నగరంలో నూతన కాటన్ వస్త్రాలయం ప్రారంభం

## – ప్రారంభించిన సినీనటుడు సుమన్

**కర్నూలు స్పోర్ట్స్, మేజర్‌న్యూస్:** నగరంలో మరో నూతన కాటన్ వస్త్రాలయం ప్రారంభమైంది. ఆదివారం ప్రముఖ సినీనటుడు సుమన్ ఈ వస్త్రాలయాన్ని ప్రారంభించారు. ఎద్దుల కాటన్ ప్రైవేట్ లిమిటెడ్ పేరుతో ఓనర్ ఎద్దుల మహేశ్వరరెడ్డి ఈ వస్త్రాలయాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా సినీనటుడు సుమన్ మాట్లాడుతూ నగర ప్రజలు ఇన్నర్ వేర్స్‌కు ఒక చోటుకు, ఔట్ వేర్స్‌కు మరో చోటుకు వెళ్లకుండా అన్ని దొరికే ఎద్దుల కాటన్ ప్రైవేట్ లిమిటెడ్ ఆదరించాలన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే ఎస్వీ మోహన్‌రెడ్డి, కేడీసీసీ బ్యాంక్ చైర్మన్ ఎస్వీ విజయమనోహరి, కుడా చైర్మన్ కోట్ల హర్షవర్ధన్‌రెడ్డి, కోడుమూరు అసెంబ్లీ వైసీపీ ఎమ్మెల్యే అభ్యర్థి ఆదిమూలపు సతీష్ పాల్గొన్నారు.



మీడియాతో మాట్లాడుతున్న సినీనటుడు సుమన్